


visit us @ http://epaper.suryaa.com

# సూర్య


నేటి దినపత్రిక
www.suryaa.com
ఆదివారం | 5 మే 2024 | హైదరాబాద్
సంపుటి 17 | సంచిక 190
| పేజీలు 10+8 | వెల: రూ. 8.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi





అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, చైత్ర మాసం బహుళ ద్వాదశి సా.3.36, ఉత్తరాభాద్ర సా.6.15, వర్జ్యం ఉ.6.20 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు, దుర్ముహూర్తం సా.4.38 నుంచి 5.30 వరకు

## ఇది బిజెపి ముందస్తు కుట్రే



6 లో

- సందేశ్‌ఖాలీ ఘటనలపై టీఎంసీ అధినేత్రి
- పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఆరోపణలు

పశ్చిమ బెంగాల్‌లో వెలుగుచూసిన సందేశ్‌ఖాలీ వ్యవహారం లో కొత్త కోణాన్ని అధికార టీఎంసీ తెరపైకి తీసుకొచ్చింది.

## ఏపీలో ప్రధాని మోడీ
# సుడిగాలి పర్యటన

- రెండు రోజుల పాటు పర్యటించనున్న మోడీ
- పలు నియోజకవర్గాల్లో బహిరంగ సభలు ఏర్పాటు
- ఉమ్మడి సభలలో పాల్గొననున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్
- ఈ సారి ఏపి ప్రజలకు భారీ హామీలు ఖాయమంటున్న రాజకీయ వర్గాలు
- 6, 8 తేదీలలో బీజేపీ అగ్రనేతలు సైతం వచ్చే అవకాశం



6 లో

సార్వత్రిక ఎన్నికల సమరం తార స్థాయికి చేరింది. పోలింగ్ సమయం దగ్గర పడుతున్న కొద్ది రాజకీయం మరింత రసవత్తరంగా మారుతుంది. గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీలు ప్రచారంలో దూసుకెళ్తున్నాయి. ఇప్పటికే తమ హామీల తో ఓటరు మహాశయులను తమ వైపుకు తిప్పుకోవాలని భారీ హామీల వర్షాన్ని గుప్పిస్తున్నారు.

## దుస్తుల్లో 25 కిలోల
# బంగారం స్మగ్లింగ్

- కస్టమ్స్ అధికారులకు చిక్కిన అఫ్గాన్ దౌత్యవేత్త..!
- ముంబయిలో చోటుచేసుకున్న ఘటన



6 లో

భారత్‌లోని అఫ్గానిస్థాన్ కాన్సుల్ జనరల్ జకియా వార్దక్ స్మగ్లింగ్ కేసులో ఇరుక్కున్నారు. ఇటీవల దుబాయ్ నుంచి వచ్చిన ఆమె రూ.18.6 కోట్ల విలువైన 25 కిలోల బంగారాన్ని భారత్‌కు అక్రమంగా తరలించేందుకు ప్రయత్నించారు. నిఘా వర్గాల సమాచారంతో ఆమెను అడ్డుకున్న డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు.. ముమ్మర తనిఖీలు చేయగా ఈ స్మగ్లింగ్ వ్యవహారం బయటపడింది. ముంబయిలో ఏప్రిల్ 25న చోటుచేసుకున్న ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.



6 లో

## అమిత్ షాపై కేసు నమోదు

- చిన్నారులతో ప్రచారం చేయించారనే ఫిర్యాదు
- నిబంధనలు ఉల్లంఘించారనే ఫిర్యాదుతో ఈసీ ఆదేశాలు
- హైదరాబాద్ మొఘల్ పురా పోలీస్ స్టేషన్‌లో కేసు

## జగన్ మానసిక స్థితి భయమేస్తోంది, అద్దం పంపుతున్నా

- జగన్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారన్న షర్మిల
- చంద్రబాబుతో చేతులు కలిపానని ఏ ఆధారాలతో చెబుతున్నారని నిలదీత
- చంద్రబాబు చెబితే కాంగ్రెస్‌లో చేరానా? అంటూ ఆగ్రహం
- మరి చంద్రబాబు చెబితేనే జగన్ కోసం పాదయాత్ర చేశానా? అంటూ వ్యాఖ్యలు
- జగన్‌కు చంద్రబాబు పిచ్చి పట్టుకున్నట్టుందని ఎద్దేవా




2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఓటమి భయంతో జగన్
# కాకమ్మ కబుర్లు

- తన తండ్రి మరణానికి కారణం రిలయన్స్ అని దాడులు చేయించి...అధికారంలోకి వచ్చాక ఆ సంస్థ వ్యక్తికే ఎంపీ పదవిచ్చాడు
- జగన్ తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టుతో ప్రజల భూములకు రక్షణ కరువు
- రైతుల పట్టాదారు పాసు పుస్తకాలపై నీ బొమ్మెందుకు జగన్?
- దర్శి ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు



2 లో

మూడు పార్టీలు కలిశాకా వేరే పార్టీకి అవకాశం లేదని, అటు కేంద్రం ఇటు రాష్ట్రంతో డబుల్ ఇంజన్ సర్కార్ ఏపీలో రాబోతుందని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. మాగుంట ఒంగోలు బ్రాండ్. అలాంటి వ్యక్తిని కాదని సైకో ఎర్రచందనం స్మగ్లర్ ని తెచ్చారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తండ్రి ఎమ్మెల్యే, ఇప్పుడు రవికుమార్ సమర్థవంతమైన నాయకులుగా ఉన్నారు. క్యాంపెయిన్ లో కాన్పు చేసి తల్లి బిడ్డను కాపాడింది.

## బీజేపీ రిజర్వేషన్లకు వ్యతిరేకమా..?



7 లో

- బీసీలకు చట్ట సభల్లో 50% రిజర్వేషన్లు పెడతామని ప్రకటించాలి
- దేశ వ్యాప్తంగా జరుగుతున్న చర్చకు ప్రధాని మోడీ స్పష్టం చేయాలి

బీజేపీకి రిజర్వేషన్ల వ్యతిరేకి అనే ముద్ర పోవాలంటే బీసీలకు చట్టసభలలో 50% రిజర్వేషన్లు పెడతామని వెంటనే ప్రకటించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు.

## అబద్ధాలతో బాబు
# తప్పుడు ప్రచారాలు

- ఇప్పటివరకు చేసినవి దిక్కుమాలిన రాజకీయాలు
- బాబు చేసేవన్నీ మాయలు.. కుట్రలు.. కుతంత్రాలే
- 175కి 175.. 25 ఎంపీ సీట్లకు 25 ఎంపీ సీట్లు మనవి కావాలి
- మీకు మంచి చేసినందుకు నన్ను గెలిపించాల్సిన బాధ్యత మీదే
- హిందూపురం రోడ్‌షోలో సీఎం వైఎస్ జగన్

చంద్రబాబు చేసేవన్నీ మాయలు.. కుట్రలు అని, ఈ 59 నెలల పాలనలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి మీ బిడ్డ మీ ఆశీస్సుల కోసం మీ ముందుకు వచ్చాడని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.



2 లో

## అంతా ఇంతే!




ఇలా మాట్లాడితే ఈసారి ఈడీని పంపించాలేమో!

## ఎమ్మెల్సీ త్యాగశీలి కాంగ్రెస్‌లో చేరికతో ఉమ్మడి మెదక్ జిల్లాలో
# కాంగ్రెస్‌కు మరింత బలం



7 లో

- ఆర్ సత్యనారాయణ, జగ్గారెడ్డి ఏకమైతే జిల్లాలో కాంగ్రెస్‌కు మరింత బలం
- జర్నలిస్టుగా ఉద్యమకారునిగా గుర్తింపు
- ఆరేళ్ల ఎమ్మెల్సీ పదవి 9 నెలలకే రాజీనామా
- ఉద్యమ నేపథ్యం, కెసిఆర్‌కు అత్యంత దగ్గరి ఉద్యమ నేత
- 15 ఏళ్లుగా కనీసం అపాయింట్‌మెంట్ ఇవ్వని కెసిఆర్
- గతంలో ఎన్నో అవకాశాలు వచ్చినా టిఆర్ఎస్‌ను వదలని ఆర్. సత్యనారాయణ
- ఆర్ సత్యనారాయణ టిఆర్ఎస్ వదిలి కాంగ్రెస్‌లో చేరడంతో హర్షం వ్యక్తం చేస్తున్న ఉద్యమకారులు

మాజీ ముఖ్యమంత్రి భారత రాష్ట్ర సమితి అధినేత కేసిఆర్‌కు అత్యంత సన్నిహితుడు ఆర్ సత్యనారాయణ టిఆర్ఎస్ ను వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో ఉమ్మడి మెదక్ జిల్లాలో ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్సీ ఆర్ సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్ రెడ్డి (జగ్గారెడ్డి)లు ఏకమైతే ఉమ్మడి మెదక్ జిల్లాలో బిఆర్ఎస్‌కు ఎదురుగాలే.

## వైసీపీది డబుల్
# డి ప్రభుత్వం

- దాడులు, దోపిడీ తప్ప ప్రజలకు చేసిందేమీ లేదు
- పేకాట క్లబ్బులు, దందాలపై ఉన్న శ్రద్ధ... ప్రజలకు తాగునీరు అందించడంలో లేదు
- మనుషులకు స్వేచ్ఛ, భద్రత లేకుండా వైసీపీ చేసింది
- గుడివాడ వారాహి విజయ భేరి బహిరంగ సభలో జనసేన అధ్యక్షులు పవన్

రాజకీయ నాయకుల బూతులు, దాడులపై ట్యాక్స్ విధిస్తే దేశంలో నిధుల కొరత ఉండదని నాని ఫాల్కేవాలా చెప్పినట్లు మన రాష్ట్రంలో వైసీపీ నాయకుల బూతులు, దాడులపై ట్యాక్స్ విధిస్తే ఉచిత విద్యను అమలు చేయవచ్చు'ని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.



2 లో



# ఇలాంటి చట్టం రావడం భూ కబ్జాలు చేసేవారికి ఇష్టం ఉండదు

విజయవాడ నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై విపక్షాలు దుమ్మెత్తి పోస్తుండడం పట్ల ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి చట్టం రావడం భూ కబ్జాలు చేసేవారికి ఇష్టం ఉండదని అన్నారు. ఇది భూములను రక్షించే చట్టం అయితే, ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ అంటున్నారని విమర్శించారు. 14 ఏళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబు వంటి వ్యక్తి ఇలా మాట్లాడొచ్చా? అని సజ్జల ఆగ్రహం వ్యక్తం చేశారు. నువ్వు ఎలాగూ ఇలాంటి చట్టాలు తీసుకురాలేవు, ఎవరైనా తీసుకొస్తే నువ్వు హర్షించవు. నీ విషపూరితమైన ఆలోచనలతో, నీకున్న పచ్చ మీడియా బలంతో, ఇలాంటి ప్రచారాలు చేయగలిగిన శక్తుల అండతో దీన్ని ల్యాండ్ గ్రాబింగ్ అని దుష్ప్రచారం సాగిస్తున్నావు అంటూ చంద్రబాబుపై ధ్వజమెత్తారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఇంకా రూపకల్పన దశలోనే ఉందని, ఇది ఇంకా అమల్లోకి రాలేదని సజ్జల స్పష్టం చేశారు. ఇప్పుడున్న చట్టంతో ల్యాండ్ గ్రాబింగ్ కు అవకాశం ఉండేదని, దాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగించుకున్నది చంద్రబాబు, ఆయన ముఠా సభ్యులేనని సజ్జల ఆరోపించారు. సీఆర్డీఏ పరిధిలోని అసైన్డ్ భూములను డీమ్డ్ మ్యుటేషన్ పేరుతో కాజేశారని, మళ్లీ అలాంటి అరాచకాలు రావాలని టీడీపీ కోరుకుంటోందని అన్నారు. ఇలాంటి వాళ్లు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ గురించి విమర్శిస్తుండడం ఆశ్చర్యం కలిగిస్తోందని అన్నారు. ఈ విధానంలో సింగిల్ డాక్యుమెంట్ లేకపోవడం కూడా తప్పంటున్నారని, మనిషి అన్నాక రోగాలు లేకపోవడం తప్పు అన్నట్టుగా వీళ్ల వాదనలు ఉన్నాయని అన్నారు. ఆయన (చంద్రబాబు) లాగా అందరికీ రోగాలు ఉండాలంటే ఎలా? అంటూ సజ్జల విమర్శనాస్త్రాలు సంధించారు.

# ఓటమి భయంతో జగన్ కాకమ్మ కబుర్లు



**● తన తండ్రి మరణానికి కారణం రిలయన్స్ అని దాడులు చేయించి...అధికారంలోకి వచ్చాక ఆ సంస్థ వ్యక్తికే ఎంపీ పదవిచ్చాడు ● జగన్ తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టుతో ప్రజల భూములకు రక్షణ కరువు ● రైతుల పట్టాదారు పాసు పుస్తకాలపై నీ బొమ్మెందుకు జగన్? ● సంక్షేమానికి బడ్జెట్‌లో టిడిపి 19.15% పెడితే జగన్ పెట్టింది 15.8% మాత్రమే ● దేశంలో మోదీ గ్యారెంటీ రాష్ట్రంలో కూటమి షురిటీ సూపర్ హిట్ ● శవరాజకీయాలతో వృద్ధులను బలితీసుకుంటున్న జగన్ ● దర్శి ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు**

దర్శి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : మూడు పార్టీలు కలిశాకా వేరే పార్టీకి అవకాశం లేదని, అటు కేంద్రం ఇటు రాష్ట్రంతో డబుల్ ఇంజన్ సర్కార్ ఏపీలో రాబోతుందని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. మాగుంట ఓంగోలు బ్రాండ్. అలాంటి వ్యక్తిని కాదని సైకో ఎర్రచందనం స్మగ్లర్ ని తెచ్చారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తండ్రి ఎమ్మెల్యే, ఇప్పుడు రవికుమార్ సమర్ధవంతమైన నాయకులుగా ఉన్నారు. క్యాంపెయిన్ లో కాన్పు చేసి తల్లి బిడ్డను కాపాడింది. మిమ్మల్ని కాపాడే శక్తి లక్ష్మీకి ఉంది. సమర్ధవంతమైన డాక్టరే కాదు ప్రజా నాయకులు కూడా. జనసేనాని పవన్ కళ్యాణ్ ఒక పవర్ స్టార్. ప్రజా జీవితంలో నిజమైన హీరో. ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా సైకోని ఇంటికి పంపాలన్నదే ఆయన అభిమతం. దేశాన్ని 2047కి నెంబర్ వన్ చేయాలనేది మోదీ సంకల్పం. తెలుగు జాతిని ప్రపంచంలోనే నెంబర్ వన్ చేయాలన్నదే మా సంకల్పం. ఐదేళ్లు జగన్ పరదాలు కట్టుకొని తిరిగాడు. చెట్లు నరికేశాడా లేదా? ఎన్నికల ముందు ప్రజల దగ్గరకు వచ్చి తల మీద చెయ్యి పెట్టి, బుగ్గలు నిమిరి, ముద్దులు పెట్టాడు. అధికారంలోకి వచ్చాక బాధుడే బాధుడు చేశాడు. ఇప్పుడు ఏం చేశాడో చెప్పలేక, ఏం చేయాలో చెప్పలేక జగన్ కన్ఫూజ్ లో పడిపోయాడు.

**జలగ జగన్ జనాల రక్తాన్ని పీలిస్తే కూటమి రక్తాన్ని ఎక్కిస్తుంది**

సంక్షేమానికి బడ్జెట్ లో టిడిపి 19.15 శాతం పెడితే జగన్ 15.8 శాతం మాత్రమే. చేయని పనికి డబ్బు కొట్టుకుంటున్నారు తప్పా జగన్ చేసింది ఏమీ లేదు. చంద్రన్న బీమా, పెళ్లి కానుకలు, ఆదరణ కింద బీసీలకు ఆధునిక పని ముట్లు, రంజాన్ తోఫా, అన్న క్యాంటీన్, డ్రిప్ ఇరిగేషన్, ట్రాక్టర్ల మీద సబ్సిడీలు, విదేశీ విద్య, బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు, చేనేత, మత్స్య కార్మికులకు రాయితీలు ఇచ్చాడా?. ఎస్సీలకు 27 పథకాలు, బీసీలకు 30 పథకాలు, మైనారిటీలకు 10 పథకాలు రద్దు చేశారు. సంక్షేమం అంటే రూ.10 ఇచ్చి మీ దగ్గర నుంచి రూ.100 దోచుకుంటే జగన్ రూ.1,000 దోచుకున్నారు. జలగ జగన్ జనాల రక్తాన్ని పీలిస్తే కూటమి రక్తాన్ని ఎక్కిస్తుంది.

**రాలిపోతున్న నవరత్నాలు**

ట్రాక్టర్ ఇసుక రూ.1000 నుంచి రూ.5000 పెంచారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇసుక మాఫియాను తుంగలో తొక్కేస్తాను. ఉచిత ఇసుకను అందిస్తుంది. నాడు క్వార్టర్ రూ.60 ఉంటే నేడు రూ. 200 పెరిగింది. అంటే రూ. 140 ఎవరి జేబులోకి వెళుతున్నాయి? జలగ జగనన్నకి పోతున్నాయి. క్వార్టర్ తో కిక్కు ఎక్కదు. రెండు క్వార్టర్ తీసుకుంటే గుండెల్లో మంట కాలేయం దెబ్బతింటుంది. అంటే జే బ్రాండ్లతో ఆడబిడ్డల తాళిబొట్లు తెంచుకున్నారు. జేబ్రాండ్లు రద్దు చేసి మందు బాబుల ఆరోగ్యం కాపాడతాను. మద్యం మాఫీ చేస్తేనే ఓట్లు అడుగుతానన్నాడు మరి చేశాడా? ఈ విషయంలో జగన్ ని నిలదీయాలి. పట్టాదారు పాసు పుస్తకం చూస్తే దీని మీద జగనన్న భూ హక్కు చట్టం ఉంది. భూమి జనాలది బొమ్మ జగన్ దా? ఈ పుస్తకాన్ని చించి చెత్తబుట్టలో పారేయాలి. ఆ పుస్తకం భూమి యజమాన్యులది ఉండాలి. అది మీ భూమి మీ హక్కు. అంతేగాని మన భూమి మీద సైకో పెత్తనం ఏంటి? పట్టాదారు పాసువుస్తకం 10 (1) లేదు. అడంగల్ లేదు. అన్నింటిని రద్దు చేసే జగన్ పేరుతో మీ భూములన్ని ఆన్ లైన్ లో పెట్టుకుంటారంటా? అదే విధంగా క్రిటికల్ రివర్ అనే కంపెనీకి ఈ బాధ్యతను అప్పగించేందుకు సిద్ధపడ్డారు. ఆంధ్రప్రదేశ్ లాండ్ టైటిలింగ్ యాక్ట్ నుతెచ్చారు. జగన్ యముడు మీ భూమి లెక్కలన్ని రాసేసుకున్నాడు. మీ భూమి మీది కాదు. మీ భూమి సైకో గుప్పెట్లో ఉంది. ఆయన ఒక ప్రైవేటు కంపెనీ పెట్టుకున్నాడు. అందులో రికార్డుల్ని భద్రపరుచుకున్నారు. ఆ రికార్డుల్ని మార్చేస్తే మీ భూమి గోవిందా. ఒకప్పుడు మీ భూమిని అమ్ముకోవాలంటే స్వేచ్ఛగా అమ్ముకునేవారు. కాని ఇప్పుడు హక్కు లేదు. టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ పర్మిషన్ ఇస్తేనే మీ భూమి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు, ఇవ్వకపోతే రిజిస్ట్రేషన్ లేదు. ప్రైవేట్ ఆర్మీ రాబోతుంది. ఈ చట్టం అక్టోబర్ 2023 నుంచి అమల్లోకి వచ్చేసింది. అందరి మెడలకు ఉరితాళ్లు వేసి జలగ సైకో బటన్ ఇంటి దగ్గర పెట్టుకున్నాడు. ఆయన ఎప్పుడు నొక్కితే అప్పుడు ప్రజల ప్రాణం ఆగిపోతుంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆర్గనైజేషన్ లో రికార్డులు పెట్టకుండా జగన్ బినామా క్యాలిఫోర్నియాలో ఉంటే క్రిటికల్ రివర్ అనే సంస్థకు అప్పగిస్తున్నారు. మీ భూమికి భద్రత ఉందా? ఈ చట్టానికి ప్రజలు ఆమోదిస్తారా? ఈ నల్లచట్టాన్ని చించి చెత్తబుట్టలో పారేద్దామా లేదా?

**అవినాష్ చేతికి గొడ్డలిచ్చి రాష్ట్రం మీదకు పంపారు**

నాలుగో రత్నం మైనింగ్ మాఫియా గెలాక్సి గ్రానైట్ ని కొల్లగొట్టారా లేదా? ఐదో రత్నం హత్యా రాజకీయాలు, ఆరోరత్నం ప్రజల ఆస్తుల కబ్జా, ఏడో రత్నం ఎర్రచందన్న గంజాయి, ఎనిదోవ రత్నం దాడులు కేసులు, తొమ్మిదోవ రత్నం శవరాజకీయాలు – 2014లో తండ్రి లేని బిడ్డ అని జగన్ వచ్చాడు. రిలయన్స్ పై దాడులు చేయించారు. 2019 అధికారంలోకి వచ్చాక అదే రిలయన్స్ మనిషికి ఎంపీ పదవిని కట్టబెట్టారు. 2019లో హూ కిల్డ్ బాబాయ్ అని అడుతున్నాను. అలాంటి వ్యక్తిని పక్కన పెట్టుకున్నారు. అవినాష్ రెడ్డి పిల్లోడైతే పలకా బలపం ఇవ్వాలి గాని పార్లమెంట్ కు పంపకూడదు. పలకా బలపం ఇవ్వాల్సిన వ్యక్తికి గొడ్డలి ఇచ్చి కడప మీదకు పంపావు. 2019లో కోడి కత్తి డ్రామా లాడారు, ఇప్పుడు గులకరాయి డ్రామా లాడుతున్నారు. రాయి కనపడలేదు గాని దెబ్బతా మిగిలింది. శవరాజకీయాలు చేయడం జగన్ కు వెన్నతో పెట్టిన విద్య.

**ముసలి వాళ్లను చంపి ఓట్లు దండుకునే కుట్ర పన్నిన జగన్**

సూపర్ సిక్స్ తో పాటు బ్రహ్మాండమైన మేనిఫెస్టోని తెచ్చాం. కేంద్రంలో మోదీ గారు మోదీ గ్యారెంటీతో పాటు కూటమి మేనిఫెస్టో వచ్చింది. మన మేనిఫెస్టో గలగల, జగన్ మేనిఫెస్టో వెలవెల. పింఛన్ రూ.200 నుంచి రూ.2,000 చేసింది ఎవరు? ఇదే విషయం ఆ సైకోకి గూబపగిలేట్టు కొట్టి చెప్పాలి. జగన్ ఓ అబద్ధాల కోరు. ఇలాంటి వ్యక్తిని భూస్థాపితం చేయాలి. వాలంటీర్లు ప్రజలకు సేవ చేయడానికి పెట్టుకోవాలి గాని రాజకీయ ఏజెంట్లు గా పెట్టుకోకూడదని చెప్పాను. మనం కట్టే పన్నులతోనే వాళ్లకు రూ.5,000 జీతాలు ఇస్తున్నారు. ఎన్నికల డ్యూటీలో పెట్టవద్దని చెబితే పేదవాళ్లపై కక్షకట్టి ఏప్రిల్ నెలలో 33 మంది ప్రభుత్వ హత్యలు చేసిన వ్యక్తి జలగ సైకో. ఇప్పుడు నేరుగా ఇంటి వద్దనే ఇవ్వకుండా బ్యాంక్ లో వేశారు. బ్యాంకుల చుట్టు తిరగలేక ఇప్పటికే 7గురు చనిపోయారు. జగన్ పేద వాళ్ల రక్తం తాగే వ్యక్తి. పేదలను చంపి తద్వారా ఓట్లు రావాలనేది జగన్ నాటకం. నిజమైన పేదల పార్టీ కూటమి.

**కూటమి వస్తే అదనపు సంక్షేమం**

ప్రతి పేద ముసలి వాళ్లకు రూ.4వేల పింఛన్ ఇస్తాం. పెంచిన పింఛన్ ఏప్రిల్ నుంచే ఇస్తాం. ఇంటి దగ్గరనే పింఛన్ ఇస్తాం. సైకో కి చేతగాక పోతే రాజీనామా చేయాలి. సచివాలయాల్లో 1.50 లక్షల మంది ఉన్నారు. ఒక్కొక్కరు 40 పింఛన్ ఇస్తే రెండుజుల్లో సరిపోతుంది. అలా చేస్తే సైకోకి ఓట్లు పడవు. మనుషులను చంపేసి రాజకీయ లబ్ది పొందాలనుకునే దుర్మార్గుడిని సైకో కాకపోతే ఏమంటారు? కూటమి అధికారంలోకి వస్తే జగన్ పథకాలకంటే 20 శాతం ఎక్కువ ఇచ్చే పూచి మాది. మెరుగైన సంక్షేమ పథకాలు ఇస్తాం. క్లాస్ వార్ కాదు క్యాష్ వార్. రాష్ట్రంలో ఉండే డబ్బులంతా జగన్ దగ్గరకు వెళుతుంది. ఇసుక, మద్యం, భూ మాఫియా డబ్బులు ఎవరి దగ్గరకు వెళుతున్నాయి. మెక్కిన వాడి పొట్టలో నుంచి కక్కించే బాధ్యత నాది. క్యాష్ వార్ ఆగిపోతుందని జగన్ బాధపడుతున్నారు. అందుకే క్లాస్ వార్ అంటున్నారు. ఒకే వ్యక్తి లక్షల కోట్లు పెట్టుకొని ప్రజలను బానిసలుగా పెట్టుకొని పాలించాలని చూస్తున్నారు. పేదరికం లేని సమాజం నిర్మాణం చేస్తాను. ఏ పని చేసినా నిరుపేదను దృష్టిలో పెట్టుకుంటాను. మీ ఇంటికి పెద్ద కొడుకుగా ఉంటాను. పింఛన్ రూ.4వేలు, దివ్యాంగులకు రూ.6వేలు, కాళ్లు చేతులు లేని వాళ్లకు రూ.15వేలు, తలసేమియా, కిడ్నీ రోగులకు రూ.10వేలు ఇస్తాం. ఎసహజ మరణానికి రూ.5 లక్షలు, ప్రమాదవశాత్తు చనిపోతే రూ.10 లక్షలు ఇస్తాం. రూ.25 లక్షలతో ఆరోగ్య బీమా ఇస్తాం. నచ్చిన ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకోండి. బీసీ డిక్లరేషన్ తెస్తాం. బీసీలు నా కుటుంబ సభ్యులు, వాళ్లకు అండగా నిలబడతాను. రూ.1.50 లక్ష కోట్ల బడ్జెట్ పెడతాం. ఆదరణకు రూ.5వేల కోట్లు, ఉపాధికి రూ.10వేల కోట్లు ఖర్చు పెడతాం. దేవాలయాల్లో పని చేసే నాయి బ్రాహ్మణులకు నెలకు రూ.25వేలు, 200 యూనిట్ల కరెంట్ ఉచితంగా ఇస్తాం. డ్రైవర్లకు రూ.15వేలు ఇస్తాం. డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తాం.

**ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలన్నీ తీర్చేస్తాం**

సూపర్ సిక్సో ఆడబిడ్డ నిధి కింద రూ. నెలకు రూ.1500 ఇస్తాం. ఐదేళ్లకు రూ.90వేలు ఇస్తాం. ఇంట్లో ఎంత మంది ఉన్నా ఇస్తాం. తల్లికి వందనం కింద బిడ్డకు రూ.15,000 చొప్పున ఎంత మంది ఉన్నా ఇస్తాం. మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితం, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయానం కల్పిస్తాం. మక్కాకు రూ.లక్ష ఇస్తాం. ఉద్యోగస్థులకు పీఆర్సీ, ఇంటీరియమ్ రిలీఫ్, మొదటి తారీఖు జీతాలు ఇస్తాం. రిటైర్ ఉద్యోగస్థుల పెన్షన్ మొదటి తారీఖు ఇచ్చే బాధ్యత మాది. పోలీసులకు జీతాలు సక్రమంగా వస్తున్నాయా? పీఎఫ్, డీఏ, టీఏ వస్తున్నాయా? మళ్లీ మేం వచ్చిన వెంటనే రావాల్సిన బకాయిలు ఇస్తాను. మెరుగైన జీవితం కావాలంటే కూటమికి ఓటు వేయాలి. దర్శిలో ఇంటర్ నేషనల్ డ్రైవింగ్ స్కూళ్లను మళ్లీ తీసుకువస్తాను. దొనకొండలో పరిశ్రమలు పెడతాను. జాబు రావాలంటే బాబు రావాలి. గంజాయి ఉండాలంటే జగన్ ఉండాలి.

## తిరుమలలో భక్తుల రద్దీ
## శ్రీవారి దర్శనానికి 12 గంటల సమయం



తిరుమల : ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. విద్యార్థులకు వేసవి సెలవులు కావడంతో తిరుమలకు భారీగా తరలివస్తున్నారు. ప్రస్తుతం స్వామివారి సర్వదర్శనానికి భక్తులు 30 కంపార్ట్ మెంట్లలో వేచి ఉన్నారు. శ్రీవారి సర్వదర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 5 గంటల సమయం పడుతోంది. నిన్న ఒక్కరోజే తిరుమల వెంకన్నను 62,624 మంది భక్తులు దర్శించుకున్నారు. 32,638 మంది భక్తులు తలనీలాల మొక్కు సమర్పించుకున్నారు. హుండీ ద్వారా స్వామివారికి రూ.2.96 కోట్ల ఆదాయం వచ్చింది. తిరుమలలో గురువారం నుంచి కురుస్తున్న వర్షాలతో వాతావరణం చల్లబడింది. కొండపై ఎండ వేడిమితో ఇబ్బంది పడుతున్న భక్తులు వాతావరణం మారడంతో హాయిగా ఆస్వాదిస్తున్నారు. నిన్న కూడా తిరుమలలో వడగళ్ల వాన కురిసింది.

## డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు స్వగ్రామంలో సీఎం రమేశ్‌పై దాడి!



విజయవాడ నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి :అనకాపల్లి లోక్ సభ స్థానం బీజేపీ అభ్యర్థి సీఎం రమేశ్ పై వైసీపీ కార్యకర్తలు దాడి చేశారు. సీఎం రమేశ్ ఇవాళ ఏపీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు స్వగ్రామం మాడుగుల మండలం తాడువ చేరుకోగా, అక్కడ ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. ఈ ఉదయం కూటమి తరపున కొందరు తాడువ గ్రామంలో ఎన్నికల ప్రచారం చేసేందుకు ప్రయత్నించారు. వారిపై వైసీపీ కార్యకర్తలు దాడి చేసి, వారి పరికరాలను ధ్వంసం చేసినట్టుగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో, తాడువ గ్రామానికి వచ్చిన సీఎం రమేశ్ ను బూడి ముత్యాలనాయుడు నివాసం వైపు వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఆయనను తాడువ నుంచి తరలించేందుకు ప్రయత్నించారు. సీఎం రమేశ్ ను పోలీసులు తరలిస్తున్న వాహనాన్ని వైసీపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. పోలీసుల సమక్షంలోనే సీఎం రమేశ్ పై దాడికి దిగారు. సీఎం రమేశ్ చొక్కా చించేశారు. వైసీపీ శ్రేణుల దాడిలో సీఎం రమేశ్ కు చెందిన మూడు వాహనాలు ధ్వంసమైనట్టు తెలుస్తోంది. కాగా, సీఎం రమేశ్ ను పోలీసులు దేవరపల్లికి తరలించారు. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ఈసారి ఎన్నికల్లో అనకాపల్లి లోక్ సభ స్థానం నుంచి వైసీపీ అభ్యర్థిగా బరిలో దిగుతున్నారు.

## పెన్షన్ల దుమారం
### సీఎస్ జవహర్ రెడ్డిపై వర్ల రామయ్య ఫైర్



విజయవాడ నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో పెన్షనర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు సీఎస్ జవహర్ రెడ్డే కారణమని టీడీపీ సీనియర్ నేత ఆరోపించారు. ఎంతమంది చచ్చిపోయినా పర్వాలేదు జగన్ మోహన్ రెడ్డికి మంచి చేస్తే చాలు అన్న ఆలోచన మీది కాదా అని ఆయన ప్రశ్నించారు. ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిగా పెన్షనర్ల కోసం మంచి చేయలేరా?. ఇంటి దగ్గర పెన్షన్ ఇప్పించలేరా?. రెండు మూడు రోజులపాటు టీచర్లను ఉపయోగించలేరా?. గ్రామ సచివాలయ సిబ్బందిని ఉపయోగించలేరా?. అంగన్‌వాడీ టీచర్లను ఉపయోగించలేరా?. తలచుకుంటే చేయగలరు మీరు. కానీ కావాలనే చేయలేదు. దురుద్దేశంతో చేయలేదు. పెన్షనర్లు ఇబ్బంది పడాలి. జగన్ మోహన్ రెడ్డికి మేలు జరగాలనేదే మీ ఆలోచన. పెన్షనర్లు ఏమైపోయినా పరవాలేదని మీరు అనుకున్నారు అని వర్ల రామయ్య మండిపడ్డారు. ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు.పెన్షన్లు ఇవ్వకుండా చంద్రబాబు అడ్డుపడ్డారని చెప్పి జగన్ ఓట్లు అడగాలనేదే కదా మీ ఆలోచన అని జవహర్ రెడ్డిని వర్ల రామయ్య ప్రశ్నించారు. వృద్ధుల మృతికి జగన్ మోహన్ రెడ్డే కారణమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎస్‌గా ఉన్న జవహర్ రెడ్డిని రాజకీయ లబ్ది కోసం ఉపయోగించుకొని వృద్ధుల ఉసురు తీశారని సీఎం జగన్‌పై మండిపడ్డారు.

# వైసీపీది డబుల్ డి ప్రభుత్వం

**● దాడులు, దోపిడీ తప్ప ప్రజలకు చేసిందేమీ లేదు ● పేకాట క్లబ్బులు, దందాలపై ఉన్న శ్రద్ధ... ప్రజలకు తాగునీరు అందించడంలో లేదు ● మనుషులకు స్వేచ్ఛ, భద్రత లేకుండా వైసీపీ చేసింది ● ఎస్సీలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టిన ప్రభుత్వం ఇది ● బీసీలపై అక్రమంగా 9 వేల కేసులు పెట్టారు ● వైఎస్ఆర్ కంటే చాలా మంది మహానుభావులు ఈ నేల మీద పుట్టారు ● కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలకు ఆ మహానుభావుల పేర్లు పెడతాం ● గుడివాడ వారాహి విజయ భేరి బహిరంగ సభలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్**



గుడివాడ నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాజకీయ నాయకుల బూతులు, దాడులపై ట్యాక్స్ విధిస్తే దేశంలో నిధుల కొరత ఉండదని నాని ఫాల్కేవాలా చెప్పినట్లు మన రాష్ట్రంలో వైసీపీ నాయకుల బూతులు, దాడులపై ట్యాక్స్ విధిస్తే ఉచిత విద్యను అమలు చేయవచ్చ'ని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వం డబుల్ డి ప్రభుత్వమని, దాడులు, దోపిడీ, బూతులు తిట్టడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని అన్నారు. పేకాట క్లబ్బులు, దందాలు, ల్యాండ్ గ్రాబింగ్ చేయడానికి సమయం ఉన్న వైసీపీ నాయకులకు రోడ్లపై ఉన్న గుంతలు పూడ్చడానికి, ప్రజలకు రక్షిత తాగునీరు అందించడానికి మాత్రం సమయం లేదని విమర్శించారు. ఎంత మెజార్టీతో గెలుస్తామనే సందేహం తప్ప వచ్చేది కూటమి ప్రభుత్వమేనని, వైసీపీ అవినీతి కోటలు బద్దలు కొట్టడం ఖాయమన్నారు. శనివారం మధ్యాహ్నం గుడివాడ నెహ్రూ చౌక్ సెంటర్ లో నిర్వహించిన వారాహి విజయభేరి బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ గారు ప్రసంగించారు. మచిలీపట్నం లోక్ సభ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, గుడివాడ ఎమ్మెల్యే అభ్యర్థి వెనిగండ్ల రాములను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.
ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ దశాబ్ద కాలంగా రాజకీయాల్లో ఉన్నాను. కిందపడ్డాను. దెబ్బలు తిన్నాను. నలిగిపోయాను.. పోరాటాలు చేశాను.. అయినా నిలబడే ఉన్నాను. ఎన్ని ఎదురు దెబ్బలు తగిలినా ఎందుకు నిలబడి ఉన్నాను అంటే ఈ దేశం, ఈ నేల మీద ఉన్న మమకారమే. ప్రజల కష్టాలకు మన వంతు సాయం అందించాలన్న తపనతో రాజకీయాల్లో ఉన్నాను. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు నాయుడు లాంటి నాయకుడినే అన్యాయంగా జైల్లో పెడితే... రేపొద్దున్న ఈ కష్టం ఎవరికైనా రావొచ్చు. అందుకే వైసీపీ అరాచకాలను అడ్డుకట్ట వేయడానికి రాజమండ్ర వెళ్లి చంద్రబాబుని కలిసి మద్దతు తెలిపాను.

**రోడ్ల గోతులు... నోట్లో బూతులు**

విజయవాడ–గుడివాడ, విజయవాడ కంకిపాడు రోడ్డులు చూస్తే గుంతలమయం. రోడ్ల మధ్యలో గోతులు ఉన్నాయో..? గోతుల మధ్య రోడ్లు ఉన్నాయో.? అనే సందేహం కలుగుతోంది. దీనిపై స్థానిక ఎమ్మెల్యే కొడాలి నాని గారిని ఏదైనా అడుగుదాం అంటే బూతులు తిడతాడు. రోడ్లు ఏమో గోతులు. ఆయన నోట్లో ఏమో బూతులు. నాని గారంటే నాకు వ్యక్తిగత కోపం ఏమీ లేదు. ఈ మధ్యన వంగవీటి రాధా పెళ్లిలో కలిసినప్పుడు పలకరించాను. గుడివాడ నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయి. ఏ మూలకు వెళ్లిన ప్రజలకు తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నారు. ఆక్వా సాగుతో భూగర్భ జలాలు విష పూరితం అయిపోయాయి. పేకాట క్లబ్బులు, దందాలు చేయడానికి ఉన్న సమయం. ప్రజలకు రక్షిత మంచి నీరు అందించాలని ఆయనకు లేదు. అదే నా బాధ. ఏ వ్యక్తి అయినా ప్రజలకు ఇబ్బంది కలిగించినా, ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించినా అది నా సొంత రక్తమైనా ఎదురు తిరుగుతాను. నేను ప్రజాస్వామ్యానికి ఇచ్చే విలువ అది.

**ఏ వ్యక్తికైనా స్వేచ్ఛ, భద్రత ముఖ్యం**

వైసీపీ నాయకుల అవినీతి, అరాచకాలు, దాష్టీకాలను నిలదీస్తే బెదిరిస్తున్నారు. భయపెడుతున్నారు. ప్రజాస్వామ్యంలో ఒక స్థాయికి వెళ్లాకా ఎవరూ దేనికి భయపడరు. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా ఎదురు తిరుగుతారు. స్వేచ్ఛా, భద్రతే ఈ దేశానికి పట్టుకొమ్మలు. ఆ మధ్య అమెరికా వెళ్లినప్పుడు కొంతమంది తెలుగుదేశం మద్దతుదారులు జగన్ అధికారంలోకి వచ్చాడండి. మేము అక్కడికి రాలేము. మమ్మల్ని ఇబ్బందిపెడతాడని ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశంలో మనకు స్వేచ్ఛ, భద్రత లేకపోతే ఎలా..? భూమికి వేళ్ళూనుకున్న మనుషులు మనం. కృష్ణా నది ఈ నేలను ఎలా అంటిపెట్టుకొని ఉంటుందో మనమూ అంతే. ఎవరికో భయపడి ఎక్కడికి పారిపోతాం. ఎవరిని చూసి భయపడాలి..? జగన్ ను చూశా..? వైసీపీ నాయకులను చూశా..?. దమ్ము, ధైర్యం లేకపోతే బతుకెందుకు..? అన్నీ తెగించే రాజకీయాల్లోకి వచ్చాను. గుండెల్లో ధైర్యం నింపడానికే వచ్చాను. ఇప్పటం సభకు స్థలం ఇచ్చారని రైతుల ఇళ్లను ఈ ప్రభుత్వం కూల్చేసింది. ఎవరైనా మాట్లాడితే బెదిరిస్తారు. ఈ బెదిరింపులు ఇంకో తొమ్మిది రోజులు మాత్రమే సాగుతాయి.

**వంగి వంగి నమస్కారాలు పెట్టాలా..?**

మాటకు చాలా విలువ ఉంటుంది. ఒక్కసారి మాట ఇస్తే ప్రాణాలు పోవాలి తప్ప మాట వెనక్కి తీసుకోకూడదు. 2021 ఇప్పటం సభలో వైసీపీ వ్యతిరేక ఓటు చీలనివ్వను అని చెప్పాను. చాలా మంది పెద్దలు చాలా బాగా మాట్లాడావు... అయితే ఇదెలా సాధ్యం అని అడిగారు. మనసుంటే మార్గ ముంటుంది. కష్టాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీకి భుజం కాశాం. బీజేపీ అగ్రనాయకత్వంతో మాట్లాడి కూటమి కట్టాం. రాష్ట్రంలో అరాచకం పెచ్చుమీరిపోయింది. ప్రభుత్వ అవినీతిపై ప్రశ్నిస్తే కిరాయి మూకలు, బ్లేడ్ బ్యాచ్ లతో బెదిరిస్తున్నారు. ఎస్సీలపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు పెడుతున్నారు. బీసీలపై అక్రమంగా 9 వేల కేసులు బనాయించారు. ఇవన్ని బీజేపీ అగ్రనాయకత్వానికి చెప్పి కూటమిలోకి తీసుకొచ్చాను. రాష్ట్రంలో ఎవరూ బతకడానికి లేదు. అందరూ వాళ్లను చూసి భయపడాలి. జగన్ కుటుంబంలో వాళ్ల తాత నుంచి పక్కవాడిది లాక్కోవడం వారికి అలవాటు. వెంకట నర్సయ్య అనే వ్యక్తికి చెందిన గనులను లాక్కొని ఆ కుటుంబం ఎదిగింది. చిరంజీవి, మహేష్, ప్రభాస్ ఈయనకు నమస్కారాలు పెట్టాలంటా..? వాళ్ల పనులు వాళ్లు చేసుకుంటారు. ఈయనకు ఎందుకు నమస్కారాలు పెడతారు?. మీ నాన్న కంటే ముందు చాలా మంది మహానుభావులు వచ్చారు . జగన్ అధికారం కోసం ఎన్టీఆర్ గారంటే గౌరవం ఉన్నట్లు నటించాడు. అధికారంలోకి వచ్చాక తప్పని పరిస్థితులలో ఆయన పేరును జిల్లాకు పెట్టాడు. అవసరం తీరిపోయాక హెల్త్ యూనివర్సిటీకి ఉన్న ఎన్టీఆర్ పేరును తీసేసి వాళ్ల నాన్న వైఎస్ఆర్ పేరు పెట్టుకున్నాడు.
వైఎస్ఆర్ ని అగౌరపరచాలని కాదు. యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు ఉన్నప్పుడు ఆయన పేరు తీసేసి వైఎస్ఆర్ పేరు పెట్టాల్సిన అవసరం ఏముంది.? తెలుగువారి ఉనికిని ప్రపంచానికి చాటి చెప్పిన మహానుభావుడికి ఆ మాత్రం గౌరవం ఇవ్వలేవా.? మీ నాన్న గారిని తగ్గించడం లేదు. మీ నాన్న కంటే ముందు చాలా మంది మహానుభావులు ఈ నేల మీద పుట్టారు. ఈ నేల వచ్చిందే శ్రీ పొట్టి శ్రీరాముల గారి బలిదానంతో. ఎవరైతే ఈ ప్రాంతం కోసం త్యాగాలు చేశారో కూటమి ప్రభుత్వం వచ్చాకా వారి పేర్లు సంక్షేమ పథకాలకు పెడతాం. అంతే తప్ప ప్రతి పథకానికి జగన్ లా వారి నాన్న గారి పేరు, కుటుంబంలో వ్యక్తుల పేర్లు పెట్టం. ఇలా మాట్లాడితే జగన్ ఏమనుకుంటాడో అనే భయాలు నాకు లేవు. నా సినిమాలు ఆవుకుంటే ఆవుకోనీ.. నా తొలి ప్రాధాన్యం సినిమాలు కాదు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం. సినిమాలు ఈ రోజు ఉంటాయి పోతాయి. డబ్బులు వస్తాయి పోతాయి.

## రాష్ట్ర భవిష్యత్తు కోసమే పొత్తు



ఎచ్చెర్ల , సూర్య బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర భవిష్యత్తు కోసమే తెలుగుదేశం, బీజేపీ, జనసేన పొత్తు అని సినిమా హీరో నారా రోహిత్ అన్నారు. విజయనగరం ఎచ్చెర్ల నియోజకవర్గంలో శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా మీడియా సమావేశంలో మాట్లాడారు. అవినీతి, అరాచకాలకు నిలయంగా మారిన రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే మళ్లీ చంద్రబాబు రావాలని కోరారు. ఎన్నికలు మరో పది రోజులు మాత్రమే ఉన్నాయి.. కూటమి కూటమి అభ్యర్థులు విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి ఈశ్వరరావు గెలువు గెలువు కోసం అందరూ సమిష్టి కృషిషి చేయాలని భావించారు. రాష్ట్రంలో ఒక్క రైతుకైనా న్యాయం జరిగిందా. ఒక్క ప్రాజెక్ట్ అయిన పూర్తి చేశారా అని వైసిపి ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రశ్నించిన వారిని అంతం చేయడమే వైసీపీ అభివృద్ధి అని ఎద్దేవా చేశారు. భవిష్యత్ తరాలు బాగుండాలంటే బాబు మళ్ళీ రావాలని పిలువునిచ్చారు. అనంతరం విజయనగరం ఎంపీ అభ్యర్థి కలిశెట్టి అప్పల నాయుడు మాట్లాడుతూ ఒక సాధారణ కార్యకర్తకు చంద్రబాబు నాయుడు ఎంపీ టికెట్ ఇచ్చారు. తన మీద నమ్మకముంచి తనను ఎంపి అభ్యర్థిగా నిలబెట్టారు. చంద్రబాబు నమ్మకాన్ని తప్పక నిలబెడతాను. ఈ ఎన్నికల్లో అత్యంత మెజార్టీతో గెలుపొంది చంద్రబాబు నాయుడికి కానుకగా ఇస్తానన్నారు. అనంతరం ఎచ్చెర్ల బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి నడుకుదిటి ఈశ్వర్ రావు మాట్లాడుతూ ఎచ్చెర్ల నియోజకవర్గంలో ఇంతవరకు పోటీ చేసిన నాయకులు అందరూ కూడా నాన్ లోకల్. తొలిసారి లోకల్ అయిన నన్ను ఎన్డీయే కూటమి అభ్యర్థిగా ప్రకటించారు. నేడు నారా రోహిత్ ఎచ్చెర్లకి రావటం చంద్రబాబు వచ్చినట్లుగా భావిస్తున్నాం. వైసీపీ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగింది. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయి. రాష్ట్రంలో 250 పైగా దేవాలయాలపై దాడులు జరిగాయని అన్నారు.. ఎన్నికలు మరో పది రోజులు మాత్రమే ఉన్నాయి. ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థిగా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

### జగన్ మానసిక స్థితి భయమేస్తోంది
## అద్దం పంపుతున్నా



విజయవాడ నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ముఖ్యమంత్రి జగన్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారంటూ ఆయన సోదరి, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. కడపలో ఇవాళ ఆమె మాట్లాడుతూ, తనపై జగన్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబుతో నేను చేతులు కలిపానని ఏ ఆధారాలతో చెబుతున్నారు అంటూ నిలదీశారు. చంద్రబాబుతో ఈ వైఎస్సార్ బిడ్డ చేతులు కలిపిందని నిరూపించాలని సవాల్ విసిరారు. చంద్రబాబు చెబితే నేను కాంగ్రెస్ లో చేరానని అంటున్నారు. మరి ఆనాడు చంద్రబాబు చెబితేనే జగన్ కోసం పాదయాత్ర చేశానా? సునీత కూడా చంద్రబాబుతో చేతులు కలిపారని అంటున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా చంద్రబాబు మాట వింటారని చెబుతున్నారు. చంద్రబాబు ఎంతో పవర్ ఫుల్ అని చెబుతున్నారు... ఏం జరిగినా చంద్రబాబే కారణమని అంటున్నారు. జగన్ కు చంద్రబాబు పిచ్చి పట్టుకున్నట్టుంది. జగన్ మానసిక స్థితి గురించి నాకు భయం వేస్తోంది... అద్దంలో చూసుకుంటే జగన్ కు చంద్రబాబు ముఖమే కనబడుతోందా? అందుకే జగన్ కు ఓ అద్దం పంపుతున్నా. ఈ అద్దంలో జగన్ తనను తాను చూసుకోవాలి. అద్దంలో తానే కనిపిస్తున్నారో, చంద్రబాబు కనిపిస్తున్నారో చెప్పాలి అని షర్మిల అన్నారు.

# అబద్ధాలతో బాబు తప్పుడు ప్రచారాలు

శ్రీసత్యసాయి : చంద్రబాబు చేసేవన్నీ మాయలు.. కుట్రలు అని, ఈ 59 నెలల పాలనలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి మీ బిడ్డ మీ ఆశీస్సుల కోసం మీ ముందుకు వచ్చాడని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. హిందూపురం అంబేద్కర్ సెంటర్‌లో శనివారం మధ్యాహ్నం జరిగిన ప్రచార భేరిలో సీఎం జగన్ ప్రసంగించారు. మరో 9 రోజుల్లో ఎన్నికల కురుక్షేత్రం జరగబోతోంది. ఇవి కేవలం ఎమ్మెల్యే, ఎంపీలను ఎన్నుకునే ఎన్నికలు మాత్రమే కాదు. మీ ఐదేళ్ల భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు. పథకాల కొనసాగింపును నిర్ణయించబోయే ఎన్నికలు. జగన్ కు ఓటేస్తే పథకాలన్నీ కొనసాగింపు.. ఇంటింటి అభివృద్ధి. అదే పొరపాటున చంద్రబాబుకి ఓటేస్తే.. పథకాలన్నీ ముగింపు. మళ్లీ మోసపోవడం. పొరపాటున మళ్లీ చంద్రబాబుకి ఓటేస్తే.. కొండచిలువ నోట్లో తలకాయ పెట్టినట్లే. పొరపాటున చంద్రబాబుకి ఓటేస్తే చంద్రముఖి మళ్లీ నిద్రలేస్తుంది. లేచి లకలకలక అంటూ మీ దగ్గరికి వస్తుంది. అందరూ గుర్తుపెట్టుకోండి.
దేవుడి దయతో.. ప్రజల చల్లని దీవెనలతో 58 నెలల మీ బిడ్డ పాలనలో రాష్ట్రంలో ఎన్నడూ జరగని విధంగా, ప్రతీ రంగంలోనూ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాడు. గతంలో ఎప్పుడూ చూడని విధంగా, జరగని విధంగా రూ.2 లక్షల 70 కోట్ల వేల రూపాయలు అక్కచెల్లెమ్మల కుటుంబాలకు డీబీటీ ద్వారా బటన్‌లు నొక్కడం జమ చేశాడు. గతంలో ఇలా ఎప్పుడైనా జరిగిందా?. గతంలో ఎన్నడూ లేనంతగా, రాష్ట్ర చరిత్రలో నాలుగు లక్షల ఉద్యోగాలు ఉంటే.. 2 లక్షల 30 వేల ఉద్యోగాలిచ్చాడు.మేనిఫెస్టోలో ఎప్పుడూ లేని విధంగా రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా 99 శాతం హామీలు అమలు అయ్యింది మీ బిడ్డ ప్రభుత్వం లోనే. గతంలో.. ఎన్నికలప్పుడు మేనిఫెస్టో తీసుకొచ్చి.. తర్వాత చెత్త బుట్టలో వేస్తారు. మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావిస్తూ.. మేనిఫెస్టో హామీలు నెరవేర్చి, ఇప్పుడు ఇదే మేనిఫెస్టోతో ప్రజల ఆశీస్సులు కోరుతున్న ప్రభుతం మీ బిడ్డ ప్రభుత్వమే. మొట్టమొదటి సారిగా ప్రభుత్వ బడుల పిల్లల చేతుల్లో ట్యాబ్‌లు కనిపిస్తున్నాయి. గోరుముద్ద, అమ్మ ఒడి, పూర్తి ఫీజులతో ఇబ్బంది పడకూడదని జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన.. అక్కాచెల్లెమ్మలు తమ సొంత కాళ్ల మీద నిలబడేందుకు ఆసరా, వైఎస్సార్ చేయూత, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, ఇళ్ల పట్టాలు.. అవ్వాతాతలకు ఇంటికే పెన్షన్ కానుక.



## ఉండి ప్రచారంలో దూసుకెళ్తున్న కలవపూడి శివ



పశ్చిమగోదావరి: ఉండి నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వేటుకూరి శివరామరాజు కలవపూడి శివ ప్రచారంలో దూసుకెళుతున్నారు. శనివారం కల్వపూడి శివ ఇంటి వద్ద నిర్వహించిన హోమంలో కలవపూడి శివ అరుణ దంపతులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఉండి నియోజకవర్గ ప్రజలకు మంచి జరగడం కోసం హోమం జరిపించారు. మేకలదిబ్బ , ఆనందపురం గ్రామాలలో గులాబీ రంగు బ్యాలెట్ మీద 9 నెంబర్ సింహం గుర్తు పై ఓటు వేసి శివ గారిని గెలిపించమని , ఎన్నికల ప్రచారం నిర్వహించిన కలవపూడి శివ అన్నయ్య కృష్ణం రాజు ప్రచారం నిర్వహించారు. కాళ్ల మండలం పాతాళమెరక, పల్లెపాలెం, కలవపూడి, మోడీ, గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. సింహం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి నా గెలువుకు సహకరించాలని వాటర్లను కలవపూడి శివ అభ్యర్థించారు. మరోవైపు ఉండి నియోజకవర్గంలో ప్రధాన పార్టీలకు ధీటుగా అన్ని వర్గాల ప్రజలు స్వతంత్ర అభ్యర్థి కలవపూడి శివను గెలిపించాలని కోరుతూ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మీరు ప్రచారానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుంది.



# జగన్ అరాచక పాలనకు ముగింపు పలకండి

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి: కూటమి అభ్యర్థుల గెలువు ఏపీకి చాలా అవసరమని విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. శనివారం పూర్ణానందం పేట, పెజ్జోని పేటలో పర్యటించారు. ఇంటిం టికి వెళ్లి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. మేనిఫెస్టోలో పెట్టిన పథకాలను ప్రజలకు వివరించారు. కూటమి అభ్యర్థులు గెలువు ఏపీకి చాలా అవసరమని, ప్రజలందరిలో మార్పు రావాలన్నారు. గత ఎన్నికల్లో జగన్ ఆచరణ సాధ్యం కానీ హామీలను ఇచ్చి మోసం చేశారన్నారు. మరల అమలు కాని వాగ్దానాలు ఇచ్చి అధికారం చేపట్టాలని చూస్తున్నారని విమర్శించారు. వైసీపీని ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదని, అమరావతి రాజధాని నిర్మాణం జరగాలన్నా, ఏపీ అభివృద్ధి చెందాలన్నా ఎన్డీఏ కూటమిని గెలిపించాలన్నారు. వచ్చే వారం రోజులు కీలక మని ప్రజలంతా ఐక్యంగా కలిసి ఎన్డీఏ కూటమికి మద్దతుగా నిలవాలని కోరారు. జగన్ అరాచక పాలనను అంతం చేయడానికి ప్రజలంతా సిద్ధం అవ్వాలన్నారు. ప్రచారంలో సుజనా వెంట టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, బీజేపీ నాయకుడు పైలా సోమి నాయుడు, జనసేన ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్, 35 డివిజన్ టీడీపీ అధ్యక్షుడు బూదాల నందకుమార్, జనసేన డివిజన్ అధ్యక్షుడు నారాయణస్వామి, ప్రదీప్ రాజ్, బీజేపీ మండల అధ్యక్షుడు క్యానం హనుమంతరావు, బీజేపీ మహిళా ఇన్ చార్జ్ ఆనందకుమారి, నాగలక్ష్మి, రౌతు రమ్యప్రియ, లింగాల అనిల్ కుమార్ కూటమి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. పశ్చిమ నియోజకవర్గ ప్రజల స్థితిగతులను తెలుసుకుంటూ మౌలిక వసతుల ప్రాధాన్యమె ధ్యేయంగా పనిచేస్తానని సుజనా చౌదరి హామీ ఇచ్చారు.



## ఐదేళ్ల అరాచకానికి

# మరో పదిరోజుల్లో ఫుల్ స్టాప్

● దోపిడీదారులు, భూ కబ్జాకోరుల ముఠా నాయకుడు జగన్ రెడ్డి ● ఫ్యాన్‌ను చిత్తు చేసి చెత్త ప్రభుత్వాన్ని చెత్త బుట్టలో పడేద్దాం ● కుట్రదారుల నుండి ప్రజల్ని రక్షించేందుకే కూటమిగా వస్తున్నాం ● ప్రజల భూములపై హక్కుల్ని కూడా వారికి లేకుండా చేస్తున్నాడు ● ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో భూముల్నీ కబ్జా చేసే కుట్ర చేశాడు ● దోపిడీ కొనసాగదనే భయంతో పిచ్చి పిచ్చిగా వాగుతున్నాడు ● కాలు కదిపినా కప్పం కట్టమనే వ్యక్తి నూజివీడు ఎమ్మెల్యే ● చింతలపూడి లిఫ్ట్ పూర్తి చేస్తా.. నూజివీడు మామిడి తీపి ప్రపంచానికి చాటిచెబుతా ● నూజివీడు ప్రజాగళం సభలో నారా చంద్రబాబు నాయుడు

నూజివీడు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : మరో తొమ్మిది రోజుల్లో జరిగే పోలింగు నాడు జగన్ రెడ్డి అరాచకాన్ని, అహంకారాన్ని అణచి వేసేందుకు సిద్ధమా అని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. ఇక్కడి ఊపు చూస్తున్నా, ప్రజల జోష్ చూస్తున్నా కూటమి గెలువు కళ్ల ముందు కనిపిస్తోందన్నారు. ఐదు సంవత్సరాల అరాచకానికి ఫుల్ స్టాప్ పెట్టేందుకు ముందుకు రావాలి. ఐదేళ్లలో ఎక్కడైనా అభివృద్ధి జరిగిందా? ఉద్యోగాలు వచ్చాయా? రైతులకు గిట్టుబాటు ధరలు దక్కుతున్నాయా? నిత్యావసర వస్తువుల ధరలు ఎలా పెరిగాయో గమనించారా? అన్నారు. జగన్ రెడ్డి మాటలు కోటలు దాటుతాయి. కానీ, చేతలు మాత్రం గడప కూడా దాటవు. అహంకారి, మోసకారి, సైకో, విధ్వంసకారుడు, దోపిడీదారుల ముఠా నాయకుడు ఈ జగన్ రెడ్డి. రాష్ట్రంలోని ప్రజల సంపదంతా అతని దగ్గరే ఉండాలనే యింత ఈ జగన్ రెడ్డి. వేసే చిల్లరతో ప్రజలంతా సరిపెట్టుకోవాలనేలా వ్యవహరిస్తున్నాడు. 13వ తేదీన ఫ్యాన్ని చిత్తు చిత్తుగా చితక్కొట్టి చెత్తబుట్టలో పడేయాలి. రాతియుగం పోవాలి.. స్వర్ణయుగం రావాలంటే కూటమి అధికారంలోకి రావాలి. నా తెలుగుదేశం కుటుంబ సభ్యులు, జనసైనికులు, బీజేపీ నాయకులు ప్రజల కోసం నిలుస్తున్నారు. మనం కూటమిగా ఈ కుట్రదారుల అరాచకాల్ని కూల్చివేసేందుకు పని చేయాలి. ప్రజల భూములకు చెందిన పట్టాదారు పాస్ వుస్తకాలపై ఈ జగన్ రెడ్డి ఫోటో ఏంటి? మన భూములపై ఈ జగన్ రెడ్డి పేరేంటి? అదేమన్నా అతని తాత ఇచ్చాడా? ఇలాంటి చెత్త నిర్ణయాలను చెత్తలో పడేసే రోజులు మరో పది రోజుల్లో రాబోతున్నాయి. పేదలకు ఉండే సెంటు బూమిపై కూడా ఈ జగన్ రెడ్డి పేరుతో పెట్టుకుంటాడంట. ల్యాండ్ టైటిలింగ్ అని తెచ్చాడు. భవిష్యత్తులో ఎలాంటి భూ రికార్డులు మీ దగ్గర ఉండవు. అడంగల్ లేదు. పట్టా పాస్ వుస్తకాలు లేవు.

మొత్తం తన దగ్గర పెట్టుకుని జిరాక్సు ఇస్తాడంట. దాంతో ఏం చేసుకోవాలి. ప్రజల ఆస్తి పేపర్లు నీ దగ్గర పెట్టుకుని జిరాక్సు యజమానులకిస్తారా? అమెరికాలో ఉండే క్రిటికల్ రివర్ టెక్నాలజీ అనే కంపెనీ మీ రికార్డులన్నీ మెయింటెయిన్ చేస్తుందంటున్నాడు. ఆ కంపెనీ మీ రికార్డు మార్చేస్తే పరిస్థితి ఏంటి? నవంబర్ 1, 2023 నుండి చట్టం అమల్లోకి తెచ్చాడు. టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి అని ఒకరిని పెడతాడంట. మీ భూమిపై ఒక బినామీ రికార్డులు మార్చేస్తే ఇక వారిదేనంట ఆ భూమి. ఇలాంటి దుర్మార్గమైన చట్టాలను ఎప్పుడైనా చూశామా? ప్రజలకు చెందిన భూమిపై కన్నేసి, మొత్తాన్ని కబ్జా చేసేందుకు ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తెచ్చాడు. తండ్రులు, తాతల నుండి వచ్చిన భూముల పత్రాలపై అతనికేంటి హక్కు? అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజల ఆస్తులపై హక్కులు రాయించుకుంటావా? అందుకే ప్రజలంతా అంటున్నారు.. హలో ఏపీ బైబై వైసీపీ. ఇలాంటి నల్ల నల్ల చట్టాన్ని చిత్తు చేయాల్సిన అవసరం వచ్చింది. ఈ నూజివీడు సాక్షిగా చెబుతున్నా. అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీపై పెడతాను. రెండో సంతకం జగన్ రడ్డి తెచ్చిన ఈ నల్ల చట్టాన్ని రద్దు చేయడానిక పెడతాను. సైకో జగన్.. ప్రజల ఆస్తుల్ని తన చేతుల్లో పెట్టుకోవాలని చూస్తున్నాడు. మన మెడకు ఉరితాడు బిగించి, ఆ తాడు తన దగ్గర పెట్టుకోవలనుకుంటున్నాడు. జగన్ రెడ్డి అరాచకానికి ఉరివేసేందుకు ప్రజలు ఫిక్స్ అయిపోయారు. మే 13న జగన్ రెడ్డి వైసీపీకి, జగన్ రెడ్డి నియంతృత్వానికి ఉరివేస్తాం. ఆ రోజు నుండి ప్రజల జీవితాలకు నాది గ్యారెంటీ. అప్పటి నుండి మన అభివృద్ధి అన్ స్టాపబుల్. అమరావతిని దేశంలోనే అగ్రస్థాయి రాజధానిగా నిర్మించాలని తపించాను. కానీ, ఈ దుర్మార్గుడు వచ్చీ రాగానే అమరావతిని నాశనం చేసి మూడు ముక్కలాట ఆడాడు. ఉద్యోగాలకు, ఉపాధి అవకాశాలకు కేంద్రంగా మార్చాను. అమరావతి పూర్తి ఉంటే.. ఔటర్ రింగు రోడ్డు నూజివీడు పక్క నుండి వెళ్లేది. ఔటర్ రింగు రోడ్డు రద్దు చేశాడు. ప్రజల్ని ముప్పుతిప్పలు పెడుతున్నాడు. అధికారంలోకి రాగానే.. అమరావతికి పూర్వ వైభవం తీసుకొస్తాను. జగన్ రెడ్డికి విధ్వంసం మాత్రమే తెలుసు. నాకు తెలిసింది అభివృద్ధి మాత్రమే. దోపిడీ సామ్రాట్ ఈ జగన్ రెడ్డి. కృష్ణా నది పక్కనే ఉన్నా.. ఇసుక అందుబాటులో లేకుండా పోయింది. గతంలో రూ.1000కి అందే ట్రాక్టర్ ఇసుక ఈ రోజు రూ.5000 అయింది. 40 వేల మంది భవన నిర్మాణ కార్మికుల్ని రోడ్డున పడేశాడు.

గతంలో రూ.60 ఉన్న మద్యం క్వార్టర్ నేడు రూ.200 అయింది. పెంచిన రూ.140 ఎవరి జేబుల్లోకి పోతోంది. ల్యాండ్ శాండ్ వైన్ మైన్ ఎర్రచందనం ఇలా జగన్ రెడ్డి చేయని దోపిడీ లేదు. రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిన ఈ జగన్ రెడ్డి.. పేదలు పెత్తందారులు అంటున్నాడు. రాష్ట్రంలోని ప్రజల ఆస్తులు కొల్లగొట్టి తాడేపల్లి కొంపకు తరలించుకుంటున్నాడు. జగన్ రెడ్డికి ప్యాలెస్ లు కావాలి. పేదలకు మాత్రం.. అగ్గిపెట్టెల్లాంటి ఇల్లా? ఇదేమైనా జగన్ రెడ్డి జాగీరా? వేల కోట్ల ఆస్తులు, పదుల కొద్దీ ప్యాలెస్ లు కట్టుకున్న జగన్ రెడ్డి పేద వాడంట. మేము ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు.. ప్రతి ఒక్కరి జీవితాలు మారుస్తా. ఆదాయం సృష్టించి దాన్ని అందరికీ పంచుతాను. ఆడబిడ్డ నిధితో నెలకు రూ.1500 చొప్పున ప్రతి మహిళకూ అందిస్తాను. తల్లికి వందనంతో ప్రతి బిడ్డకూ రూ.15 వేలు అందిస్తాను. ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తాను. ప్రతి మహిళకు ఉచితంగా ఆర్టీసీ ప్రయాణం కల్పిస్తాను. డ్వాక్రా సున్నా వడ్డీ రుణాలు రూ.10 లక్షల వరకు ఇస్తాను. జగన్ రెడ్డి రూ.10 ఇచ్చి రూ.100 దోపిడీ చేస్తున్నాడు. డబ్బులివ్వడం కాదు, ఇచ్చిన డబ్బులను పెట్టుబడిగా పెట్టి మరింత ఆదాయం సంపాదించే మార్గాలు చూపిస్తాను. రూ.200 పెన్షన్ రూ.2000 చేసింది తెలుగుదేశమే. ఈ సైకో రూ.1000 నుండి రూ.3000 చేశాను అంటున్నాడు.

ఎప్పుడు పెంచావ్, ఎక్కడ పెంచావ్ సమాధానం చెప్పాలి. అధికారంలోకి రాగానే పెన్షన్ మొత్తాన్ని రూ.4000కు పెంచి ఏప్రిల్ నుండే అమలు చేస్తా. దివ్యాంగులకు రూ.6000 చొప్పున అందిస్తాను. చంద్రన్న బీమా రూ.10 లక్షల వరకు ఇస్తాను. రూ.25 లక్షల ఆరోగ్య బీమా అమలు చేస్తాను. మన మేనిఫెస్టో చూసి భయపడి ఏం చేస్తున్నాడో అర్థం కావడం లేదు. అందుకే నేనొస్తే పథకాలు తీసేస్తానంటూ డ్రామాలాడుతున్నాడు. జగన్ రెడ్డి కంటే ఎక్కువ పథకాలిచ్చాను. ఇకపై ఇస్తాను కూడా. పేదరికం లేని రాష్ట్రాన్ని సృష్టించి తీరుతాను. అధికారంలోకి వచ్చాక సంపద సృష్టించి, ప్రతి రూపాయి పేదలకు పంచి పెడతా. వారి ఆదాయం, ఆస్తులు పెంచుతాను. మా మేనిఫెస్టో చూసినప్పటి నుండి పిచ్చి పిచ్చిగా వాగుతున్నాడు. అతని భయం పేదల గురించి కాదు. ఇసుక దోపిడీ పోతుంది. మద్యం దోపిడీ పోతుంది. ఖనిజ సంపద దోపిడీ పోతుంది. భూములు కొట్టేయం కుదరదనే భయంతోనే ఏదేదో వాగుతున్నాడు. ఈ రోజు చెబుతున్నా.. జగన్ రెడ్డి దోచుకున్న మొత్తాన్ని కక్కించి తీరుతా. నూజివీడులో పనికిమాలిన వ్యక్తి ఎమ్మెల్యేగా ఉన్నాడు. మూడు సార్లు గెలిచినా.. నియోజకవర్గానికి చేసిందేమీ లేదు. నా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులపైకి వచ్చి దాడులకు తెగబడ్డాడు. జగన్ రెడ్డికి, ఈ ఎమ్మెల్యేకి వడ్డీతో సహా చెల్లించి తీరుతాను. ఇసుక మట్టి దోచుకుంటున్నాడు.

చిన్న పని చేసినా కమిషన్లు దండుకుంటున్నాడు. ముసునూరులో ఇసుక దోపిడీ అంతా ఇంతా కాదు. చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేస్తా. నాగార్జున సాగర్ ఎడమకాలువ నుండి నూజివీడుకు నీరు రావాలి. గతంలో.. ఈ ప్రాంతానికి నీరు తెచ్చేందుకు ఎన్నో ప్రయత్నాలు చేశాను. చింతలపూడి పూర్తి చేసి నీరిస్తే నూజివీడు మామిడికి తిరుగులేదు. ఈ నియోజకవర్గానికి నీరిచ్చే బాధ్యత నాది. నూజివీడు ట్రాఫిక్ సమస్యకు ఏకైక పరిష్కారం ఔటర్ రింగు రోడ్డు నిర్మాణం. నూజివీడులో తాగునీరు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తా. పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగాలివ్వడమే లక్ష్యంగా మల్లవల్లి ఇండస్ట్రియల్ పార్క్ తీసుకొచ్చాను. కమిషన్ల కక్కుర్తితో వచ్చిన పరిశ్రమల్ని కూడా తరిమేశాడు. బడుగుబలహీన వర్గాలకు కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి రుణాలిస్తా. టిడ్కో ఇళ్లు ఉచితంగా అందించి అండగా నిలుస్తాను. మొదటి సంతకంతో మెగా డీఎస్సీ తీసుకొస్తా. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలిస్తా, అంత వరకు నెలకు రూ..3000 నిరుద్యోగ భృతి అందిస్తాను. నిరుద్యోగ యువత చైతన్య యాత్రలు చేస్తున్నారు. ఎంఆర్పీఎస్ నాయకులు ఉద్యోగాల కోసం పోరాటం చేస్తున్నారు. ఏబీసీడీ వర్గీకరణ చేసి దళితులకు అండగా నిలుస్తా. ఇప్పటికే ప్రకటించిన బీసీ డిక్లరేషన్లోని ప్రతి హామీని అమలు చేసితీరుతాను. నూజివీడును కృష్ణా జిల్లాలో కలపాలని కోరుతున్నారు. వారి కల నెరవేర్చే బాధ్యత నేను తీసుకుంటాను.

ఎమ్మెల్యేగా పార్థసారథి, ఎంపీగా మహేశ్ యాదవ్ను గెలిపించుకోవాలి. నిన్నటి వరకు ఇంఛార్జిగా ఉన్న ముద్దరబోయిన వెంకటేశ్వరరావును రాజకీయంగా ఆదుకునే బాధ్యత నాది. రాష్ట్రం బాగుపడాలంటే.. ఎన్డీఏ కూటమిని గెలిపించుకోవాలి. ఉత్సాహం, అభిమానం చూస్తే ఇక్కడే ఉండిపోవాలనిపిస్తోంది. నా ఆడబిడ్డల ఉత్సాహం చూస్తుంటే కూటమి గెలువు ఎలా ఉండబోతుందో కళ్లకు కనిపిస్తోందన్నారు.

# పశ్చిమకు నేనే మేస్త్రిని

● సమస్యలను పరిష్కరిస్తా ● ముఠా కార్మికులకు సుజనా భరోసా



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని ముఠా కార్మికులకు వైసీపీ ప్రభుత్వం చేసిందేమీ లేదని బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి దుయ్యబట్టారు. తనను గెలిపిస్తే ముఠా కార్మికుల సమస్యలను పరిష్కరించి వారికి అండగా ఉంటానని సుజనా చౌదరి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కాళేశ్వరరావు మార్కెట్ వద్ద గల వస్త్రలతను సుజనా సందర్శించారు. ముఠా కార్మిక నాయకుడు చీవుళ్ళ సత్యనారాయణ ముఠా కార్మికులు సుజనాకు స్వాగతం పలికారు. కార్మికులతో మమేకమై వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ముఠా కార్మికులు కనీస సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఠా కార్మికుల సంక్షేమాన్ని జగన్ ప్రభుత్వం విస్మరించిందని, విశ్రాంతి భవనం, మరుగుదొడ్లు లేకపోవడం సిగ్గుచేటు అని దుయ్యబట్టారు. ముఠా కార్మికుల కోసం విశ్రాంతి భవనాన్ని మరుగుదొడ్లను నిర్మించే బాధ్యత తాను తీసుకుంటానని సుజనా హామీ ఇచ్చారు. నియోజకవర్గాన్ని, ముఠా కార్మికుల సంక్షేమాన్ని వెల్లంపల్లి తుంగలో తొక్కి అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా నిలిచారని సుజనా మండిపడ్డారు. అసంఘటిత రంగ కార్మికుల కోసం ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తోన్న పథకాల మీద అవగాహన కల్పించి అమలు చేసే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్మికుల పిల్లల ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రచారంలో భాగంగా ఐరన్ యార్డ్ కృష్ణవేణి మార్కెట్ ప్రాంతాలను సందర్శించి కార్మికుల కష్టాలను తెలుసుకున్నానన్నారు. ముఠా కార్మికులందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. విద్య వైద్యం మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తానని వివరించారు. పశ్చిమ నియోజకవర్గానికి ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను అనుసంధానం చేసి కార్మికుల అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తానని కార్మికులందరూ అండగా నిలబడి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సుజనాను గెలిపించుకుంటే, పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధిపథంలో దూసుకుపోతుందని, అందరం అండగా నిలబడాల్సిన సమయం వచ్చిందని భారీ మెజారిటీతో గెలిపించాలని టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ తాడి శకుంతల, బీజేపీ సీనియర్ నాయకులు పైలా సోమి నాయుడు, టీడీపీ కార్పొరేటర్ ఉమ్మడి చంటి, ఓబీసీ జనరల్ సెక్రటరీ కిలారి శ్రీనివాస్, బేవర శ్రీను పిళ్ల కృష్ణ ప్రసాద్, భారీ సంఖ్యలో ముఠా కార్మికులు హాజరయ్యారు.




## పోస్టల్ బ్యాలెట్ కల్పించాల్సిన బాధ్యత

# ఎన్నికల కమిషనర్‌దే

● నియోజకవర్గాల వారీగా ఎంతమంది సిబ్బందిని ఎన్నికల విధులకు కేటాయించారు ● ఎంతమందికి పోస్టల్ బ్యాలెట్ ఇవ్వబోతున్నారో సమాచారం లేదు ● కొత్తగా ఎన్నికల విధులకు కేటాయించబడ్డ వారికి కూడా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలి ● ఎన్నికల విధులకు కేటాయించడం వల్ల ఉద్యోగి తన ఓటు హక్కు కోల్పోరాదు ● అవసరమైతే పోస్టల్ బ్యాలెట్ గడువు పెంచాలి

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే అవకాశం కల్పించాల్సిన బాధ్యత ఎన్నికల కమిషనర్ పై ఉందని ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పలిశెట్టి దామోదర్ రావు తెలిపారు. శనివారం ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర కమిటీ పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై పత్రికా ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రంలో ఎన్నికల నిర్వాహణలో బాగస్వామ్యులవుతున్న ఉద్యోగులందరికి పోస్టల్ పోస్టల్ బ్యాలెట్ వేసుకునే సౌకర్యాన్ని రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమీషనర్ కల్పించాలని, అలాగే నియోజక వర్గం వారీగా ఆ జిల్లా పరిధిలో ఎంతమంది ఉద్యోగులను ఎన్నికల విధులకు కేటాయించారు? ఎంతమందికి ఫారం -12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ సంబంధిత ఆర్ ఓ లు ఇవ్వబోతున్నారో నేటికీ స్పష్టమైన సమాచారం అందుబాటులో లేదన్నారు . ఇప్పటికే ఏపీ జేసీసీ అమరావతి పక్షాన రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి గారిని తేదీ 26.4.2024న లేఖ ద్వారా కోరినట్లు, అందరూ జిల్లా ఎన్నికల అధికారుల ద్వారా ఎన్నికల విధులకు కేటాయించిన ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ ద్వారా వారి వారి ఓటు హక్కు వినియోగించుకునేలా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రధానంగా ఇటీవల (30వ తేదీ/మే ఒకటవ తేదీలలో) ఎన్నికల విధులకు నియమించబడ్డ కాంట్రాక్టు, అంగన్ వాడి ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ కొరకు వారికి ఫారం – 12 ఇవ్వలేదని తెలియవచ్చింది. కనుక వారందరూ కూడా వారి ఓటు హక్కు వినియోగించుకునే తక్షణ చర్యలు తీసుకోవాలని తద్వారా ఉద్యోగులలో ఉన్న అపోహలు తొలగించాలని ఏపిజేఏసి అమరావతి రాష్ట్రకమిటి స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, స్టేట్ సెక్రటరీ జెనరల్ పలిశెట్టి దామోరావు, అసోసియేట్ చైర్మన్ టి.వి.ఫణి పేర్రాజు, కోశాధికారి వి.వి.మురళి కృష్ణనాయుడు, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రమేష్ కుమార్ లు శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అంతే కాకుండా, అవసరమైన పక్షంలో, ఎన్నికల విధులకు హాజరయ్యే ప్రతి ఉద్యోగి (పి.ఓ/ఏ.పి.ఓ/ఓ.పి.ఓలు/బి.యల్.ఓ, సెక్టోరల్ అధికారులు, యస్.యస్ /వి.వి /వి. యస్ టీమ్స్, పోలీస్, ఆర్టీసీ సిబ్బంది, డ్రైవర్లు, ఆఫీసు సబార్డినేట్లు, యం.సి.సి టీమ్స్ తదితరులు) ఇటీవల కొత్తగా ఎన్నికల విధులకు కేటాయించిన అంగన్వాడీ కాంట్రాక్ట్ ఉద్యోగులతో సహా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు అవసరమైతే గడువు పెంచాలని కోరారు. కావున, ఎన్నికల విధులకు కేటాయించిన ఏ ఒక్క ఉద్యోగి కూడా నా ఓటును నేను వినియోగించుకోలేక పోయాను అనే బావన/బాధ కలుగకుండా రాష్ట్ర ఎన్నికల ప్రధాన కమీషనర్ తక్షణ చర్యలు చేపట్టాలని, ఎన్నికల విధులకు కేటాయించిన మొత్తం ఉద్యోగులు, పోస్టల్ బ్యాలెట్లు అందజేత, వినియోగం డేటాను కూడా వెల్లడించాలని ఏపీ జెఎసి అమరావతి రాష్ట్ర నాయకులు బొప్పరాజు , పలిశెట్టి దామోదరరావు విజ్ఞప్తి చేసారు.

## సింహగిరికి

# చందనోత్సవ వైభోగం

● శాస్త్రోక్తంగా చందనం అరగదీత ప్రారంభం
● ఏకాదశి పర్వదినాన షోడశోపచార పూజలు

సింహాచలం, సూర్య బ్యూరో ప్రతినిధి : సింహగిరికి చందనోత్సవ వైభోగం నెలకొంది. ఏడాది పొడవునా సుగంధ భరిత చందనంలో కొలువుండే సింహాద్రి నాథుడు ఒక్క వైశాఖ శుద్ధ తదినాడు మాత్రమే భక్తులకు తన నిజరూప దర్శనం గావిస్తారు. దీనినే భక్తులంతా చందన యాత్రగా, చందనోత్సవంగా పిలవడం జరుగుతుంది. దక్షిణ భారతదేశంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరహా లక్ష్మి నృసింహ స్వామి ఆలయంలో ఈనెల 10న అప్పన్న చందనోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించనున్నారు. ప్రతి యేటా సాంప్రదాయ బద్ధంగా నిర్వహించే ఈ ఉత్సవాన్ని ఈ ఏడాది ఆలయ ఈఓ సింగాల శ్రీనివాస మూర్తి ఆధ్వర్యంలో



ఘనంగా జరిపించను న్నారు. చందనోత్సవం రోజు తెల్లవారు జాము నుంచి రాత్ర వరకు భక్తులకు స్వామి తన నిజరూప దర్శనం గావిస్తారు. రాత్రికి సహస్ర ఘట్టాభిశేకము అనంతరం తొలివిడత చందన సమర్పణ గావిస్తారు. **శాస్త్రోక్తంగా చందనం అరగదీత ప్రారంభం:** ఈ నేపథ్యంలోనే శనివారం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని తెల్లవారుజామున చందనము అరగ తీసే కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ఆలయ స్థానాచార్యులు టిపి రాజగోపాల్, ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసా చార్యులు, పురోహితులు కరి సీతారామాచార్యులు అర్చకులు, వేద పండితులు, అధ్యాపకులు తొలుత విశ్వక్సేన, పుణ్యాహవాచనం పూజలు గావించారు. అనంతరం చందనం చెక్కని శిరస్సుపై ఉంచుకొని వేద మంత్రాలు మృదు మధుర మంగళ వాయిద్యాల నడుమ ఆలయ బేడా మండపం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించారు.

అనంతరం తొలి విడతగా చందనము అరగతీసే కార్యక్రమాన్ని ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు ప్రారంభించారు. ఈవో శ్రీనివాస్ మూర్తి,జిల్లా జడ్జి ఆలపాటి గిరిధర్, ఏఇవో లు ఎన్, ఆనంద్ కుమార్, పాలూరి నర్సింగ రావు, సింహాచలం దేవస్థానం ధర్మ కర్తల మండలి మాజీ సభ్యులు గంట్ల శ్రీనుబాబు, పర్యవేక్షకులు వెంకట రమణ చందనం అరగతీశారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆలయ పద్మ నిధి ప్రాకారం చుట్టూ అందంగా పుష్ప అలంకరణ చేశారు.

# వైసిపి నేతల భూకబ్జాలపై విచారణ జరిపిస్తాం

● మేం వచ్చాక రౌడీలు దేశమైనా వదలాలి, జైళ్లలోనైనా ఉండాలి
● చట్టాలను అతిక్రమించిన వారి భరతం పట్టేందుకే రెడ్ బుక్
● నాయకులను తయారుచేసే కర్మాగారం తెలుగుదేశం పార్టీ
● రాజంపేటను జిల్లా కేంద్రంగా మారుస్తాం... అభివృద్ధికి బాటలు వేస్తాం
● అన్నమయ్య డ్యామ్ పునర్నిర్మిస్తాం.. బాధితులకు న్యాయం చేస్తాం
● రాజంపేట యువగళంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్



రాజంపేట నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : చంద్రబాబు అంటే అసాంఘిక శక్తులకు హడల్, రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎర్రచందనం స్మగ్లర్లు, గంజాయి, బ్లేడ్ బ్యాచ్ లు, రౌడీలు, దొంగలు దేశం వదిలి అయినా వెళ్లాలి, లేదా జైళ్లలో అయినా ఉండాలి, బయట మాత్రం తిరగలేరని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. రాజంపేటలో నిర్వహించిన యువగళం సభకు ప్రముఖ యూ ట్యూబ్ ఛానల్ ఆదాన్ జర్నలిస్టు కిషోర్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ అధికారంలోకి వచ్చాక శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి, అయిదేళ్లలో 31వేలమంది మహిళలు అదృశ్యమయ్యారు. ముఖ్యమంత్రి ఏనాడూ పట్టించుకోలేదు. మహిళా హోంమంత్రి ఉన్నారో, లేదో తెలియదు, గుంటూరు జిల్లాలో రమ్యను ఓ శాడిస్టు చంపితే నేను అక్కడకు వెళ్లాను. జీవితంలో మొదటిసారి స్టేషన్ కు వెళ్లా. జగన్ వచ్చాక గంజాయి, నాసిరకం మద్యం పెరిగాయి. మొదటి వందరోజుల్లో గంజాయికి ఫుల్ స్టాప్ పెడతాం. గంజాయివల్ల ఒక తరం నాశనమైంది. 2019కి ముందు నాపై ఒక్క కేసులేదు. వైసిపి పాలనలో 23కేసులు పెట్టారు. చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి 53రోజులు జైల్లో పెట్టారు. సింహం బయటకు వచ్చాక జగన్ ను వేటాడుతోంది, వదిలిపెట్టదు. ఈ లోకేష్ తగ్గేది లేదు. బాంబులకే భయపడని కుటుంబం మాది. చిల్లరకేసులకు భయపడతామా? తండ్రిని అడ్డంపెట్టుకుని నేను సిమెంటు ఫ్యాక్టరీలు, పేపర్, టివిలు పెట్టలేదు. నీతి,నిజాయితీలే మాకు శ్రీరామ రక్ష. అధికారులు రాజ్యాంగ బాధ్యతలను నిష్పక్షపాతంగా అమలుచేయాలి. కొందరు చట్టాలను అధికారపార్టీకి చుట్టంగా మార్చారు. అటువంటి వారికి గుణపాఠం చెప్పేందుకే రెడ్ బుక్ పెట్టా. చట్టాన్ని ఉల్లంగించిన వారిపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేసి సర్వీసునుంచి డిస్మిస్ చేస్తాం. చేసిన తప్పుకు జైలుకు పంపి తీరుతాం. టిడిపి యూనివర్సిటీ లాంటిది. మీడియా ప్రతినిధిని మంత్రి చేశాం. బిసి కులానికి చెందిన కెఇ కృష్ణమూర్తిని ఉప ముఖ్యమంత్రి చేశాం. సామాన్యుడైన బాలయోగిని లోక్ సభలో లోక్ సభ స్పీకర్ ను చేశాం. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవకాశం కల్పించాం. లీడర్లను తయారు చేసే కర్మాగారం టిడిపి.

తెలంగాణాకు ఇద్దరు సిఎంలను ఇచ్చింది టిడిపినే. అన్నగారి నుంచి, బాబు వరకు ఇదే వరవడి కొనసాగిస్తున్నారు. వైసిపిలో కూడా 20శాతం టిడిపివారే ఉన్నారు. ప్రజల తరవున పోరాడిన యువతకు అవకాశాలు కల్పిస్తాం. జగన్ పాలనలో హత్యకు గురైన దళితులకు అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో న్యాయం చేస్తాం. జిఓ 77తో పిజి ఫీ రీఎంబర్స్ మెంట్, స్కూలు ఫీ రీఎంబర్స్ మెంట్ రద్దుచేసి ఇబ్బంది పెడుతున్నారు. పాత ఫీజు రీఎంబర్స్ మెంట్ తెస్తాం. బెస్ట్ ఎవైలబుల్ స్కూల్, విదేశీవిద్య తిరిగి ప్రారంభిస్తాం. జగన్ అండ్ కో ఇసుక దాహంతో అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయింది. అడ్డగోలుగా ఇసుక దోచేస్తున్నారు. జగన్ ధనదాహంతో 38మంది అమాయకులు బలయ్యారు. నెలలో ఆదుకుంటానన్న జగన్ ఇప్పటివరకు ఒక్కరికి కూడా సాయం అంధించలేదు. మేం అధికారంలోకి వచ్చాక మొదటి వందరోజుల్లో డ్యామ్ బాధితులకు న్యాయం చేస్తాం. అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం చేసి నీళ్లు నిలువుతాం. అరటిని, కర్జూరాకు గిట్టుబాటు ధర అందిస్తాం. రైతులను ఆదుకుంటాం. కోల్డ్ స్టోరేజి, రైపినింగ్ చాంబర్స్ ను ఏర్పాటుచేస్తాం. ఔత్సాహికులను ప్రోత్సహిస్తాం. టిడిపి అధికారంలో ఉన్నవుడు డిఎస్సీ ద్వారా32వేలపోస్టులు భర్తీ చేశాం. గత టిడిపి ప్రభుత్వాల హయాంలో 11 డిఎస్సీలతో 1.7లక్షల టీచర్ పోస్టులు భర్తీచేశాం. కాంగ్రెస్, వైసిపి పట్టించుకోలేదు. అవినీతి లేకుండా యూనిఫైడ్ వెబ్ సైట్ తెస్తాం. పారదర్శకంగా పోస్టులు భర్తీచేస్తాం. పోలవరం ఎపికి జీవనాడి. రివర్స్ టెండరింగ్ పేరుతో సర్వనాశనం చేశారు. పోలవరం ప్రాజెక్టు పూర్తిచేయాల్సి ఉంది. రాయలసీమలో హంద్రీనీవా పూర్తిచేయాలి. పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రతి గడపకు తాగునీరు అందిస్తాం. గత ప్రభుత్వ హయాంలో హంద్రీనీవా 90శాతం పూర్తిచేశాం. అధికారంలోకి వచ్చాక చివరి ఎకరం వరకు సాగునీరు అందిస్తాం. అధికారంలోకి వచ్చాక గతంలో ఇచ్చిన మాట ప్రకారం రాజంపేటను జిల్లా కేంద్రంగా మారుస్తాం.

2019లో కోడికత్తి సీనుతో బాబాయి శవం బయటకు వచ్చింది. ఇప్పుడు కోడికత్తి 2.0 స్పెషల్ గులకరాయి వచ్చింది. జగన్ పై రాయివేశారని తొలుత నేను బాధపడ్డా. ముఖ్యమంత్రిపై ఎవరూ రాళ్లు వేయకూడదు. ఇది స్పెషల్ గులకరాయి. జగన్ తోపాటు వెల్లంపల్లి రెండుకళ్లు, మరో ఇద్దరికి తగిలిందట. జగన్ బస్సు యాత్రలో గాయానికి బ్యాండేజ్ వేశారు. తర్వాత అక్కడ చిన్న మచ్చకూడా లేదు. అది స్పెషల్ గులకరాయి అని అర్థమైంది. ఇప్పుడు నేను భయపడుతున్నా. గులకరాయితో ఎవరి శవం లేస్తుందోనని. హత్యారాజకీయాలను నమ్మొద్దని యువతను కోరుతున్నా. బాబాయిని చంపింది ఎవరు, హుకిల్డ్ బాబాయ్, టివిలో తొలుత గుండెపోటు అన్నారు, తర్వాత గొడ్డలిపోటుగా మారిపోయింది. వివేకం సినిమాలో చార్జిషీటు సేమ్ టు సేమ్ ఉంది. బాబాయిని చంపి చంద్రబాబుపై నెట్టారు. జగన్ ను చూస్తే బిల్డప్ బాబాయి గుర్తొస్తాం. మూడు రాజధానులు, ఇటుకవేయలేదు. 30లక్షల ఇళ్లు అన్నాడు, 3వేలు కట్టలేదు. జగన్ ఐపిఎల్ టీమ్ పెడతారట. దానిపేరు కోడికత్తి వారియర్స్. బ్యాట్స్ మెన్ అవినాష్ రెడ్డి, బెట్టింగ్ స్టార్ అనిల్, అరగంట అంబటి, గంట అవంతి, బూతుల స్టార్ సన్నబియ్యం సన్నాసి, మొత్తం విప్పేసిన గోరంట్ల ఇందులో ఆటగాళ్లుగా పెడితే బాగుంటుంది. ఇలాంటి వాళ్లు చేతిలో మన భవిష్యత్తు పెడతామా, యువత ఆలోచించాలి. చంద్రబాబుపై నిందలు వేశారు. నిజం నిప్పులాంటిది. సునీత రూపంలో బయటకు వచ్చింది. ఇప్పుడైనా ఎవరు చంపారో అర్థమైందా? చంద్రబాబు ఏనాడూ హత్యారాజకీయాలు, మతఘర్షణలు ప్రోత్సహించలేదు. పిల్లలు బాగా చదువుకుని ప్రపంచంలో తెలుగువారు అగ్రగామిగా ఉండాలనేదే ఆయన ఆకాంక్ష. ఎన్టీఆర్ నుంచి అదే ఆశయంతో పనిచేశారు. టిడిపి పాలనలో పెట్టుబడులు,తెచ్చాం.

ఈసారి కూటమిని గెలిపిస్తే కుల,మత,ప్రాంతాలకు అతీతంగా అభివృద్ధి చేస్తాం. బిల్డప్ బాబాయి కొత్తచట్టం తెచ్చారు. మన తల్లిదండ్రులు, తాతలు సంపాదించిన భూముల పట్టాలపై జగన్ ఫోటోలు వేశారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం ఎంత ప్రమాదమో ప్రజలు ఆలోచించాలి. ఒరిజినల్స్ ఆయన దగ్గర పెట్టుకుని జిరాక్స్ ఇస్తారట. భూ వివాదం ఉంటే అధికారులు తేలుస్తారట. చాలామంది అధికారులు ఎవరు అధికారంలో ఉంటే వారి కొమ్ముకాస్తున్నారు. పేదప్రజల భూములకు సెటిల్ మెంట్ చేస్తున్నారు. 5కోట్ల ఆంధ్రులను ఒప్పించి ఒకే రాజధాని, ఒకేరాష్ట్రమని అమరావతిని ఒప్పించారు. 15లక్షలకోట్లు, 35లక్షల ఉద్యోగాలకు ఒప్పందాలు. కియా, హెచ్ సిఎల్ వంటి 40వేల పరిశ్రమలు, 6లక్షలమందికి ఉద్యోగాలు కల్పించాం. రాజంపేటలో మెడికల్ కాలేజి కూడా మంజూరు చేయిస్తాం. రాజంపేట అసెంబ్లీ అభివృద్ధికి కట్టుబడి ఉంటా. టిడిపి అజెండా అమలుచేస్తాను. ఈ ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించాలని కోరారు.

# సైకలాజికల్ కౌన్సిలింగ్‌తో సమాజ హితం

● ప్రముఖ వైద్యులు డాక్టర్ జి. సమరం ● స్పార్క్ కౌన్సిలింగ్ సెంటర్ ప్రారంభం



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రస్తుత సమాజంలో ఉన్న రుగ్మతలను సైకలాజికల్ కౌన్సిలింగ్ తో తగ్గించే అవకాశం ఉందని వాసవ్య నర్సింగ్ హోమ్ అధినేత ప్రముఖ వైద్యులు డాక్టర్ జి.సమరం తెలిపారు. బెంజ్ సర్కిల్ లోని స్పార్క్ సైకలాజికల్ కౌన్సిల్ సెంటర్ ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైకాలజీ రంగంలో రాణించాలంటే సమాజంతో అనుబంధం పెంచుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సైకాలజిస్టుకు ఉండాల్సిన ప్రధాన లక్షణం మానవత్వం అని, సంపాదన కోసం కాకుండా సంతృప్తి కోసం పని చేసినప్పుడు వృత్తిలో రాణిస్తారని తెలిపారు. అనంతరం ఆయన కౌన్సిల్ సెంటర్ ప్రధాన హాల్ను ప్రారంభించారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ సైకాలజీ ప్రొఫెసర్ టి.డి విమల కౌన్సిలింగ్ రూమును ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ విమల మాట్లాడుతూ నగరంలో కౌన్సిలింగ్ సెంటర్ ప్రారంభించి మంచి నిర్ణయం తీసుకున్నారని సెంటర్ అధినేతలు రమేష్, కిషోర్లను అభినందించారు. చక్కని సైకలాజికల్ సేవలు అందించాలని సూచించారు. అనంతరం థెరపీ రూమును సైకాలజిస్ట సంఘం ఏపీఏ ఇండియా జాతీయ అధ్యక్షులు బి.కృష్ణభరత్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సైకలాజికల్ కౌన్సిలింగ్ లో సావధానంగా వినడం అత్యంత ముఖ్యమైన ప్రక్రియ అని తెలిపారు. కౌన్సిలింగ్ కోసం వచ్చే వారి సమస్యలను పరిష్కరించేందుకు శాయశక్తుల కృషి చేయాలని సంస్థ నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలింగ్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ బి.రమేష్, బి. కిషోర్, సైకాలజిస్టులు శ్రావణి కృష్ణకుమారి, రమాదేవి , పద్మావతి , ఏఎన్యూ సైకాలజీ విభాగం అధ్యాపకులు అనుపమ, కృష్ణమోహన్, ఏపీఏ ఇండియా కోశాధికారి తేజ, హైకోర్టు అడ్వకేట్ డా. ఎ ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం
editpage@suryaa.com

దాదాపు రెండు సంవత్సరాల నుంచి కొనసాగుతున్న రష్యా, ఉక్రెన్ యుద్ధానికి ఇప్పట్లో తెర పడే సూచనలు కనపడటం లేదు. ఇక ఏ రాజీ మార్గాలు లేవు, చర్చలు లేవు. పౌరుషాలు, పట్టింపులతోనే యుద్ధం భీకరంగా కొనసాగుతోంది. ఎవరిని తక్కువ అంచనా వేయడానికి వీలు లేకుండా ఉంది. ఉక్రెన్ కు అమెరికా సహాయం అందుతుండటం, అది రెచ్చిపోవడం జరుగుతోంది. మును పెన్నడు లేని దాడి రష్యా చేసింది. అందమైన హ్యారీ పొట్టర్ భవనం రష్యా ధ్వంసం చేయడం, దాని తాలుకు అవశేషాలు మిగలడం పలువురిని బాధలకు గురి చేసింది. దానికి తోడు రష్యా విష వాయువు ప్రయోగించడం చుస్తే ఉక్రెన్ ను నామ రూపాలు లేకుండా చేయాలనే తలంపుతో ఉన్నట్లు ఉంది. అందు ఫలితమే క్లారో పిక్రిన్ విష వాయువు ప్రయోగించింది.

అది అత్యంత ప్రమాద కరమైన వాయువు. కేవలం దాని తాలుకు పొగ పీల్చినా అనారోగ్య బారిన పడతారు. రక

### రష్యా, ఉక్రెన్ యుద్ధం ఆగదు

రకాల రుగ్మతలు వ్యక్తులను పీడిస్తాయి. ఇటువంటివి వాడకూడదని ఒక ఒప్పంధం ఉంది. ఈ వాయువును మొదటి ప్రపంచ యుద్ధంలో మొదటి సారిగా జర్మనీ వినియోగించింది. అవుడే దీని ప్రభావం వలన తీవ్ర నష్టం వాటిల్లింది. క్లారో పీక్రిన్ వాడటం అనేది పౌరులను నష్ట పరచడానికే. వీటి ఉద్దేశం తెలిసే 193 దేశాలు దీన్ని ధ్వంసం చేశాయి. కొన్ని భద్రపరచి నట్లు తెలుస్తోంది. యుద్ధం లో వైరి దేశ సైనికులను విశేషంగా నష్ట పరచడానికి, గాయ పరచడానికి దీన్ని వాడతారు. అందు నిమిత్తం ఈ ఆధునిక యుగం లో వీటిని ఏ దేశం కూడ ఉపయోగించకుండా కెమికల్ వెపన్స్ కన్వెన్షన్ అనే ఒక అంగీకారానికి విశ్వ దేశాలు వచ్చాయి. అయితే రష్యా దీన్ని ఉల్లంగించింది.'క్లోరో పిక్రిన్ 'వాడి ఎందరికో కడుపు కోత మిగిల్చింది. వీటితో పాటు విష వూరిత గ్రేనేడ్లు ఉక్రెన్ పై విచక్షణా రహితంగా వాడటం దేశాలను నివ్వేర పరచింది. ఈ వాయువును ముందుగా పసి గట్టింది అమెరికానే, ఇక ఉక్రెన్ కు ఎటువంటి ఆయుధాలు ఇస్తుందోనని ఆందోళన ఉంది. ఉక్రెన్ మాత్రం ప్రతీకారం తోనే ఉంది. పౌరుల ఆక్రందనలు , బాధలు పట్టనట్లు ఉంది. క్లోరో పిక్రిన్ కంటే అత్యంత విష వూరిత వాయువునే ఉక్రెన్, అమెరికా ను కోరుతుందనే ఆలోచన ఉన్నట్లు ఉంది. అదే జరిగితే ఇక రెండు దేశాలు దాడులు, ప్రతి దాడులతో పే ట్రేగి పోవచ్చు. మొత్తానికి నష్ట పోయేది పౌరులే కదా. ఇప్పటికయినా ఉక్రెన్ కళ్ళు తెరవాలి. అగ్ర దేశం అండ ఉందని మిడిసి పడకుండా రాజీ మార్గాలు అన్వేషించాలి. జెలెన్ స్కి అందరి ని ఆశ్చర్య పరుస్తూ ఒక సముచిత నిర్ణయం తీసుకోవాలి. ఇక ఎంత చేసినా ఫలితం నష్టమే కదా అని అది వునరాలోచించుకోవాలి. హ్యారి పొట్టర్ భవనం మళ్ళీ నిర్మించాలి అంటే ఎంత కష్ట పడాలి అది గత వైభవాన్ని పోగొట్టుకుంది. ఇప్పటికయినా ఉక్రెన్ కళ్ళు తెరవాలి. ఆ దేశంలో పౌరులందరూ జెలెన్ స్కి పైఆగ్రహంతో ఉన్నారు. మనం ఎక్కడ ఉన్నాం అనే భ్రాంతి తో ఉన్నారు. అమెరికా, మరి కొన్ని దేశాలు ఉక్రెన్ కు సర్ది చెప్పాలి. విశ్వం ప్రగతి పదంలో పయనించాలి, ఇలా యుద్దులు, విష వాయువులతో ఆటలాడు కోరాదు. రష్యా కూడ విష వాయువులు ఉపయోగించి పౌరులను భయభ్రాంతులను చేయకుండా ఉండాలి. ఇక యుద్ధం ఆగాలి అంటే ఒకే ఒక ఫార్ములా ఉంది. ఇప్పటికే జరిగిన నష్టం జరిగిపోయింది. ఉక్రెన్ ను దాని మానాన దాన్ని రష్యా వదిలివేయాలి. అది నాటో లో చేరినంత మాత్రాన రష్యాకు వచ్చిన నష్టం ఏమిటో తెలుసుకోవాలి. అమెరికా సహాయం చేయకుండా ఉంటే ఈ పాటికి యుద్ధం ఆగి ఉండేది. ఈ యుద్ధం పరోక్షంగా రష్యా, అమెరికా మధ్య జరుగుతున్నట్లు ఉంది. కనుక రష్యా కూడ మానవతా దృక్పథం తో యుద్ధాన్ని విరమించాలి. కొద్ది రోజులు దాడులు, ప్రతి దాడులు ఆగిపోతే మేలు. రష్యా మౌనంగా ఉంది కదా అని ఉక్రెన్, ఉక్రెన్ మౌనంగా ఉందని రష్యా దాడులు చేయరాదు. అప్పుడే యుద్ధం ఆగిపోతుంది. దేశాలలో కూడ మార్పు వస్తుంది. లేకపోతే రష్యా, ఉక్రెన్ యుద్ధం ఎప్పటికి ఆగదు. ఏదయినా అద్భుతం జరిగితే తప్పా ఇది ఆగిపోయేటట్లు కనుచూపు మేరలో కనపడటం లేదు. ఈ ఆధునిక యుగంలో చరిత్రలో చాలా దీర్ఘకాలం కొనసాగినా కొనసాగవచ్చు.మానవ ప్రయత్నాలు విఫలం అయినవి. ఇక ఈ యుద్ధాన్ని ఆ దైవమే ఆపాలి.రష్యా, ఉక్రెన్ దేశాలను ఆ భగవంతుడే కాపాడాలి. యుద్ధం ఆగుతుందని మనమందరం కోరుకుందాం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# మన రాజకీయనాయకుల తీరు మారాలి

● శత్రువులు మిత్రులు అవుతున్నవేళ ఇది ● ఇప్పుడు ప్రతి గృహాన్ని సందర్శించి ఓటు అడుగుతున్నారు ● రేపు ఎన్నికలలో గెలిచాక ప్రతి ఇంటికి వెళ్ళి కృతజ్ఞతలు చెప్తారా?● గెలచినా గెలవకున్నా మన సమస్యలకోసం పోరాడతారా? ● అధికార పార్టీలోకి జంపింగ్ అవ్వబోమని హామీ ఇస్తారా?

డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్
9849328496



ఎన్నికలు దగ్గర పడే కొద్ది ప్రతి పార్టీ ప్రచారం ఉధృాఎతం చేసింది. పాలక, ప్రతి పక్ష పార్టీలు పలు సంక్షేమ కార్యక్రమాలు గురించి చెబుతున్నారు. నాయకులు ఇంటింటికి తమ అనుచర గణం తో తిరుగుతున్నారు. వంగి వంగి నమస్కారాలు, చిరునవ్వుతో పలకరిస్తున్నారు. శత్రువులు మిత్రులు అవుతున్నారు. చెట్టా పట్టాల్ వేసుకు తిరుగుతున్నారు. ఇప్పుడు ప్రతి గృాఎహాన్ని సందర్శించి ఓటు అడుగుతున్నారు బాగానే ఉంది. రేవు ఎన్నికలలో గెలిచిన తరువాత కూడ ప్రతి ఇంటికి వెళ్ళి కృా ఎతజ్ఞతలు చెప్పాలి. ఊహు అదేమి నాయకులకు పట్టదు. గెలిచిన తరువాత నువ్వెవరో, నేనెవరో అంటారు ఇది నగ్న సత్యం. మేము గెలిచిన మా పార్టీ అధికారం లోకి రాలే, అందుకు రాలేదు అనే సాకులు ఏ నాయకుడు చెప్పకూడదు. పార్టీ అధికారం లోకి వచ్చినా, రాకపోయినా గెలిచిన తరువాత ఇంటింటికి వెళ్ళి ప్రజలకు కృాఎతజ్ఞతలు చెప్పాలి. పత్రికా ప్రకటనలలో గెలిపించిన ప్రజలకు కృాఎతజ్ఞతలు అని చెప్పరాదు. అది ప్రజలు హర్షించరు. మనం గెలిచాం. కాని మన పార్టీ అధికారం లో లేదు. అయిన మన ఊరుకోసం, మీ సమస్యలకోసం పోరాడతాం. పార్టీ అనే ముద్ర లేకుండా అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలి. అటువంటి వారే ప్రజా నాయకుడు /నాయకురాలు. ప్రజల కోసం పని చేసే నాయకుడు ఏ పార్టీలో ఉన్నా, స్వతంత్రంగా పోటీ చేసినా గెలువు తథ్యం. అంతే కాని గెలిచిన తరువాత ముఖం చాటే యడం మంచి పద్ధతి కాదు. మరో విషయం ప్రజలు ఎన్నుకున్న అభ్యర్థి ప్రజలకు తెలియకుండా పార్టీ ఫిరా యించకూడదు. నువ్వు ఫలానా పార్టీ లో ఉన్నావ్ కనుక నీవు గెలిచావు. ఇప్పుడు నీ అవసరం కోసం పార్టీ ఫిరాయించావు. కనుక నీ ఎన్నిక చెల్లదు. అనే విధంగా ఎన్నికల చట్టం తేవాలి. లేకపోతే నీవు మళ్ళీ పోటీ చేసి గెలవాలి. నీ చిత్తశుద్ధి నిరూపించుకోవాలి. లేకపోతే ప్రజలను 'తిక్కోళ్లను 'చేసున్నట్లు అవుతుంది. ఈరోజు ఒక పార్టీ లో గెలిచి రేవు అధికారం లో ఉన్న పార్టీ లోకి వెళ్లడం సమంజసం కాదు. ఇక్కడ నాయకుల తీరు మారాలి, ప్రవర్తన మారాలి. డబ్బు ఖర్చు పెట్టనిదే ఏ వరు గెలువరు. అందునా ఇప్పుడు నాయకులు ఓటర్లకు రహస్యంగా డబ్బు పంచే కార్యక్రమాలు చేస్తున్నారు. చాలా చోట్ల డబ్బు పోలీసులకు దొరికిన సందర్భాలు ఉన్నాయి. ఆ డబ్బు అంతా ఓటర్లకు గాలం వేయడానికే.ఇంటిలో ఐదు ఓట్లు ఉంటే ఐదు వేలు, పది వేలు ఇవ్వడం, మరియు ఓటుకు ఇంత అని చెప్పడం సర్వ సాధారణముగా మారిపోయింది. మొత్తం వ్యవస్తే భ్రష్టు పట్టి పోయింది. నాయకులు ఎన్నికల ప్రచారానికి వస్తున్నారు అంటే డబ్బు ఏమైనా ఇస్తారో అని ఆశపడే వ్యక్తులు నేడు ఉన్నారు. అందుకే ఓటు అంత ఖరీదైంది.నేడు డబ్బు పంచని అభ్యర్థి లేడు /పార్టీ లేదు. నిజాయితీగా ఓటు వేసే పౌరులు లేరు. అందరూ డబ్బుకు ఆశపడే వాళ్ళే. డబ్బు తీసుకోకుండా ఓటు వేసే వాళ్ళే నిజమైన ఓటర్లు. కొన్ని పార్టీ ల వాళ్ళు ఒక పేపర్ లో డబ్బులు చుట్టి బలవంతంగా ఇళ్లల్లోకి గిరవాటు వేసిన సందర్భాలు కూడ ఉన్నాయి. ప్రజల కోసం పాటు పడే వ్యక్తి, అందుబాటులో ఉండే వ్యక్తి, తమ సమస్య చెప్పుకోవడానికి వెళ్ళిన వ్యక్తి ని ఆప్యాయంగా మాట్లాడాలి. అతని సమస్యను పరిష్కరించాలి. సమయం లేదు మళ్ళీ కలువు అని విస విస వెళ్ళరాదు. ఇక్కడే నాయకులు తమ తీరు మార్చుకోవాలి. నువ్వు సమస్య తీరుస్తావో లేదో కాని సావ దానంగా వినాలి. అప్పుడు ప్రజలకు నమ్మకం కలుగుతుంది. మనకు డబ్బు ముఖ్యం కాదు. ప్రజల పక్షనా ఉన్న నాయకుడు కావాలి. కనుక ప్రజలు కూడ డబ్బు తీసుకోకుండా విజ్ఞతతో ఓటు వినియోగించు కోవాలి. నాయకులలోనే కాకుండ ప్రజలలో కూడ చైతన్యం రావాలి. ముందు ఏ పార్టీ వారు కాని నాయకులు కాని డబ్బు' ఎర ' వేయరాదు.ఫలానా పార్టీ వాళ్ళు అంత ఇచ్చినారు, మీరు ఎంత ఇస్తారు అని, ఎక్కువ డబ్బులు ఇచ్చిన వాళ్ళకే మా ఓటు అని బహిరంగంగా ప్రజలు చెప్పరాదు. అసలు డబ్బే మాకు వద్దు అని చెప్పాలి.నాటకులు కూడ ప్రజలకు డబ్బు ఆశ చూపరాదు. వాళ్ళు ఇస్తున్నారు మేము తీసుకున్నాం అనే ధోరణి పోవాలి. డబ్బు ఇచ్చే నాయకులను, పార్టీ వాళ్ళను తరిమి కొట్టాలి. అప్పుడే నాయకుల తీరు మారుతుంది.లేకపోతే యధా రాజా తధా ప్రజా అనే విధంగా ఉంటుంది.

# ప్రకంపనలు సృష్టిస్తున్న పార్లమెంట్ ఎన్నికలు

● మెజార్టీ స్థానాలపై పాలక పక్షం కన్ను ● వ్యూహాత్మకంగా వడివడిగా అడుగులు ● తెలంగాణలో హస్తం క్లీన్ స్వీప్ చేయనుందా...! ● ధీమాగా ఉన్న ముఖ్యమంత్రి

వి బి రాజు, సీనియర్ జర్నలిస్టు అనలిస్ట్
9553196135



తెలంగాణలో ఒకటిరెండు స్థానాలు మినహా మొత్తంగా అన్ని ఎంపి స్థానాలు కాంగ్రెస్ ఖాతాలో జమకానున్నాయా....! అంటే తెలంగాణలో చోటుచేసుకుంటున్న రాజకీయ పరిస్థితులను గమనంలోకి తీసుకుంటే అందుకు బలం చేకూరుస్తుంది. కాంగ్రెస్ సాధించే సీట్లకు సంబంధించి ఇప్పటికే సర్వత్ర ఆసక్తి నెలకొంది. అత్యంత ప్రతిష్టాత్మకంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గం , రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా మెజార్టీ సీట్ల కోసం తీవ్ర స్థాయిలో కసరత్తు చేస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది బిఆర్ఎస్ బలహీనపడుతూండటం..అదే సమయంలో కాంగ్రెస్,బిజెపిలు వుంజుకుంటున్న నేపథ్యంలో బిఆర్ఎస్ లోక్ సభ లో తన ఖాతా తెరవనుందా లేదా అనేంతగా ఆ పార్టీ పట్ల నీలినీడలు కమ్ముకుంటున్నాయి. ఇక బిజెపి వుంజుకోవటం మాట వాస్తవమె అయినా ఓట్లను పెంచుకోవటంతో పాటు సీట్లను పెంచుకుంటుందా లేదా అనే చర్చ సాగుతుంది. ఓట్లు పొందినంతగా సీట్లను పొందలేక పోతే అది కాంగ్రెస్ పార్టీకి లాభంగా మారనుంది. బిజెపి సీట్లను గెలుచుకునే స్థాయిలో ఓట్లను పొందలేకపోతే అది బిఆర్ఎస్ బిజెపిలకే నష్టం. ఓ రకంగా తమ శత్రువైన కాంగ్రెస్ కు మెలుచేసినవారవుతారు. ఇదే జరిగితే కాంగ్రెస్ తెలంగాణలో క్లీన్ స్వీప్ చేసే అవకాశాలు లేక పోలేదు.

తెలంగాణ లో అసెంబ్లీ ఎన్నికల తర్వాత చోటుచేసుకుంటున్న పరిణామాలు...గ్రౌండ్ స్థాయిలో నెలకొంటున్న రాజకీయ పరిస్థితులు చూస్తుంటే హస్తం క్లీన్ స్వీప్ చేయనుందనే భావన బలపడుతుంది. ఈ భావన రోజురోజుకు ప్రజల మనసులలోకి వేగంగా దూసుకుపోతుంది.

తెలంగాణ లో 17 లోక్ సభ స్థానాలు వుండగా అందులో హైదరాబాద్ స్థానం లో యుద్ధం నామమాత్రమె. ఇక్కడ ఎంఐఎం దే విజయం. మిగతా 16 స్థానాలలో మాత్రమె పోరాటం. గెలువు కోసం కాంగ్రెస్, బిజెపి,బిఆర్ఎస్ లు పోరాడాల్సివుంది. అయితే రోజు రోజుకు తెలంగాణ సమాజంలో బిఆర్ఎస్ పరపతి దిగజారుతూ అధఃపాతాళానికి వెళుతుంది. డిసెంబర్ 3 న అసెంబ్లీ ఎన్నికలలో ఓటమి పాలైన బిఆర్ఎస్ పరిస్థితి రోజు రోజుకు దిగజారుతూ పార్టీ మనుగడే ఆగమ్యగోచరం అనుకునే దిశలో పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ లోక్ సభ లో అడుగుపెట్టగలదా...కనీసం ఒక్క సీటైనా గెలవగలదా అన్న సందేహం ఆ పార్టీ నాయకులలోనే కనిపిస్తుందంటే ....పదేళ్ళు అధికారం అనుభవించిన గులాబీ పార్టీ కి ఇబ్బందికర పరిస్థితే. ఎన్నికల వేళ ఎంఎల్ఏ లు ఎంఎల్సీలు ఒక్కరొక్కరుగా కాంగ్రెస్ గూటికి చేరుతుండటం....ఎంపి అభ్యర్థులుగా ఆ పార్టీ నుండి బరిలో నిలిచిన వారు సైతం బాబోయ్ మాతో కాదు అంటూ అవతలి పార్టీలోకి వెళ్ళటం ఇవన్ని సంఘటనలు బిఆర్ఎస్ కు శాపంగా పరిణమించాయి. ఆ పార్టీ తరవున బరిలో నిలిచిన వారు సైతం అపనమ్మకంగా కనిపిస్తున్నారు. తమ గెలువు అంత ఈజీ కాదు అని ముందే కాడి వదిలేస్తున్నట్లుగా స్విచుయెషన్ డామినేట్ చేస్తుంది.

జాతీయ పార్టీల మధ్యే పోటీ..తెలంగాణ లో ఈ సారి పార్లమెంట్ ఎన్నికలలో జాతీయ పార్టీలు బిజెపి కాంగ్రెస్ ల మధ్యనే పోటీ కనిపిస్తుంది. ఎటొచ్చి బిఆర్ఎస్ ఓట్లు ఆ రెండు పార్టీలలో ఎవరివైపు మరలుతాయనే దానిపైనే ఆయా పార్టీల భవితవ్యం తేలనుంది. ఈ విషయంలో బిజెపి కంటే ఎక్కువ అండ్వంటేజి కాంగ్రెస్ కే వుంటుందనటంలో నిజం లేకపోలేదు. ఇప్పటి వరకు తెలంగాణ లో నెలకొని వున్న రాజకీయ పరిస్థితులను చూస్తే ఆ విషయం బోధపడుతుంది. తెలంగాణలో బిజెపి కొన్ని ప్రాంతాలకే పరిమితం. గ్రామీణ ప్రాంతాలలోను పార్టీకి అంతగా పట్టులేదు. కాని కాంగ్రెస్ పరిస్థితి వేరు కాంగ్రెస్ కు తెలంగాణ వ్యాప్తంగా బలమైన క్యాడర్ వుంది. ఓటు బ్యాంక్ వుంది.అదీ గాక అధికారంలో వుంది. బిఆర్ఎస్ ఓట్లను బిజెపి తనవైవుకు మెజారిటీ శాతం ర్యాలీ కాగలిగితే తప్ప గెలిచే పరిస్థితి కష్టమె.

2019 పరిస్థితులకు పూర్తి బిన్నం

తెలంగాణలో 2018లో అసెంబ్లీ ఎన్నికలలో ఒకే సీటు గెలిచిన బిజెపి మరో ఐదు నెలలకు జరిగిన గత 2019 జరిగిన లోక్ సభ ఎన్నికలలో నాలుగు పార్లమెంట్ సీట్లు గెలిచి సత్తా చాటింది. అయితే అవుడున్న రాజకీయ పరిస్థితులు బిజెపి కి లాభం చేకుర్చాయనే చెప్పాలి. అప్పటి పరిస్థితులలో కాంగ్రెస్ పార్టీ బలహీనంగా వుండటం...జాతీయ రాజకీయాలను దృాఎష్టిలో వుంచుకుని ప్రజలు బిజెపి వైవుకు ర్యాలీ అయ్యారు. కాంగ్రెస్ ఓటు బ్యాంక్ కొన్ని నియోజక వర్గాలలో పూర్తిగా బిజెపి వైవుకు టర్న్ కావటం కారణంగా అనూహ్య రీతిలో నాలుగు పార్లమెంట్ సీట్లు సాధించుకోగలిగింది. కాని ఇప్పుడు పరిస్థితి వేరు రాష్ట్రం లో కాంగ్రెస్ అధికారంలో వుంది.బిఆర్ఎస్ బలహీనపడింది. ఇప్పటికే బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ లో చేరుతున్నారు. ఈ నేపథ్యంలో బిజెపి వైవుకు టిఆర్ఎస్ ఓటు బ్యాంక్ కొంత ర్యాలీ అయ్యే అవకాశం ఉంది అయితే అది బిజెపిని గెలిపించేంతగా వుంటుందా వుండదా అనేదే మిస్టరీ. బిజెపిని గెలిపించేంత స్థాయిలో వుండక పోతే అది కాంగ్రెస్ గెలువు కు రెడ్ కార్పెట్ పరిచినట్లే. ఆ స్థానాలే ముఖ్యం.. బిఆర్ఎస్ ఓటు బ్యాంక్ బిజెపి వైవుకు ర్యాలీ అయినా ఆ ప్రభావంతో గెలవగలిగిన స్థానాలు ఐదారుకు మించి వుండవు. అందులో గత సిట్టింగ్ స్థానాలైన సికింద్రాబాద్, నిజామాబాద్,కరీంనగర్ లతో పాటు మహబూబ్ నగర్,చేవెళ్ళ,భువనగిరి, జహీరాబాద్ లు చెప్పుకోవచ్చు. ఈ స్థానాలు మినహా మిగతా చోట్ల బిజెపి ప్రభావం అంతంత మాత్రమె. ఈ స్థానాలలో బిజెపి బిఆర్ఎస్ ఓటు బ్యాంక్ ని బారీ ఎత్తున చీల్చితే తప్ప సీట్లు దక్కే అవకాశం లేదు.

# మేధావులు 'దివాంధులు' కావొద్దు ..!

డాక్టర్ సంగని మల్లేశ్వర్,
9866255355



తెలంగాణ మేధావులు దివాందులుగా మారి ఇటు పరిపాలనలో, అటు సమాజంలో ఏమి జరుగుతున్నదో తెలుసుకునేందుకు ప్రయత్నం చేయడం లేదు,వారిలో అధికులు సెకండ్ హ్యాండ్ ఇన్ఫర్మేషన్ మీదనే అదారపడుతున్నారు.కొందరైతే మొక్కుబడిగా తెలుసుకొని అప్పటికే తనకు ఉన్న విషయ పరిజ్ఞానంతో పోల్చుకొని ఒక అభిప్రాయానికి వస్తున్నారు.వార్త సేకరణ ఒకటికి మించిన పత్రికలతో పోల్చిచూడడం వల్ల ఫలితం రాబట్టగలమన్న ద్యాస కూడా ఉండదు.ఇంకా పైగా విధి నిర్వహణలో నిమగ్నం అయ్యి ఉన్నానని, తప్పించుకొనే ప్రయత్నం చేస్తారు.జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లే విషయాల్లోనై లోతుగా అధ్యయనం చేయడం మేధావులుగా తప్పనిసరి భాద్యత. విచిత్రమేమిటంటే ఇదంతా తమ బాధ్యత అని మేధావులు అనుకోవడం లేదు.సమాజానికి ఏ విధంగా చేరవేయాలనే ఆలోచన,ప్రణాళిక జిజ్ఞాస వారికీ లేదు.నిజంగానే ఉంటే లోపాలను సరిదిద్దుకునే ప్రయత్నం చేసేవారు.మేధావులు యథేచ్ఛగా తమ అజ్ఞానాన్ని,బాధ్యతా రాహిత్యాన్ని ప్రదర్శించడాన్ని కూడా అటువంటి జీవితానందంలో ఒకభాగంగా తీసుకోవడం తప్ప వీరు మరొకటి చేస్తున్నట్లు నిత్యా జీవితంలో కన్పించదు. ఆ విధంగా నికరమైన, నికార్సయిన పరాన్న భుక్కులుగా జీవితాలను వృాఎథా చేసుకుంటున్నవారితో తెలంగాణ నెమ్మదిగా ఒక మేధో ఎడారిగా మారుతున్నది. ఆత్మపరిశీలన చేసుకొని మారండని వారికీ విజ్ఞప్తి చేయడం ఒక్కటే ఈ దశలో మిగిలిన విషయం. పరిశోధనలు అన్ని గొప్పవి అనలేముగాని తగినంత మంది ప్రయత్నాలు చేయడం వల్లనే అసలు ఫలితం రాబట్టి, ప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకుంటారు. మేధావులు ప్రశ్నించడం నేరమనే భావంతో ప్రజాస్వామిక చైతన్యాన్ని సృాఎష్టించే కనీస పాత్ర నుంచి వైదొలగడం చారిత్రక తప్పిదం అనే భావన నెలకొంది.అయితే వీరి క్షేత్రస్థాయి అధ్యయనం గురించి మాట్లాడకపోవడం మంచిదేమో.సమకాలీన రాజకీయాల్లో మేధావులు చేస్తున్న చర్చ అర్థవంతంగా ఉండడం లేదు.సమాజంలో పేరుకుపోయిన మంచి, చెడు రుగ్మతలను అధ్యయనం చేయాల్సిన బాధ్యత ప్రజాస్వామ్యవాదులపై ఉంది. మంచిని ప్రోత్సహించి, చెడును ఎత్తిచూపే నిర్మాణాత్మక సూచనలు మేధావులు చేయడం లేదు. పాలక ప్రభుత్వాలు వారికి అనుగుణంగా వ్యవహరించిన, ప్రజలు మాత్రం డేగ కళ్ళతో అవగాహన చేసుకుంటున్నారనడంలో ఎలాంటి సందేహము అవసరం లేదు. విద్యావేత్తలు, మేధావులు కూడా అభివృాఎద్ధిలో తమ భాగస్వామ్యాన్ని ఎంతవరకు నిర్వర్తిస్తున్నారు? పాలకుల తప్పిదాలకు అనుభవరాహిత్యంతో పాటు, వారిలో పేరుకుపోయిన అహంకారం,అధ్యయనాలు లేకపోవడం ప్రధాన కారణముగా భావిస్తున్నారు.దానికి తగ్గట్టుగా సినిసిజం, నెగెటివిజామే ఇప్పుడు విచారం కలిగిస్తున్నపరిస్థితి. మేధావులు అనేవారు అందివచ్చిన సమాచారాన్ని సేకరించడం తప్ప, స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలనలు చేయడంలేదు. ఇప్పుడైతే సామాజిక మాధ్యమాల ద్వారా సమాచారం కుప్పలు, కుప్పలుగా అందుబాటులోకి వస్తున్నాయి. అవి ప్రభుత్వాలు ఇచ్చిన గణాంకాలు కావచ్చు, మీడియా నుంచి కావచ్చు, పలువురి నోటి ద్వారా వచ్చినవి కావొచ్చు, ప్రతిపక్షాల విమర్శల రూపంలో కావొచ్చు, అయితే ఏది సత్యమో, ఏది అసత్యమో అనేది ఇంగితజ్ఞానం చెప్పేమాట. ఈ విషయం సామాన్యుల కంటే మేధావులైన పరిశోధకులకు బాగా తెలుసు. మేధావుల పట్ల మాత్రం సమాజానికి కొంత నమ్మకం మిగిలి ఉంది. కేసీఆర్ పాలనను దశాబ్దం భరించి, కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కారకులైన మీడియా, మేధావులు పట్టుమని కనీసం పది నెలలు సమయం ఇవ్వకుండానే విస్మయకర వాదనలు వినిపిస్తున్నారు. నిన్నటిదాకా ఒకరి నీడ మరొకరిపై పడని వారు కూడా బలమైన మూడోవ శక్తిని ఎదిరించడానికి చేతులు కలిపిన వైనంలో ఉమ్మడి ప్రయోజనాలు ఉండవచ్చుకాని, ప్రజాస్వామ్యాన్ని కాపాడే మేధావులు మాట్లాడితే ఎలా? అని ప్రశ్నిస్తున్నారు, ప్రజాస్వామ్యంలో అంతిమ నిర్ణేతలు ప్రజలే. కేసీఆర్ పాలనలో కొరవడిన ఆత్మగౌరవం కోసం ప్రకంపనలు సృా ఎష్టించి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని సాగనంపిన ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు రేవంత్ ఐదు నెలల పాలనను చూసి నారాజ్ కావాల్సిన అవసరం లేదు. ప్రయత్నిస్తే ఇసుక నుంచి నూనె తీయవచ్చును, ఎండమావులలో నీరు త్రాగవచ్చును, కుందేటి కొమ్ము సాధించవచ్చు..కానీ మూర్ఖుల మనసును రంజింపచేయలేము. ఈ మాట సరిగ్గా ఇప్పటి తెలంగాణ బీజేపీ నాయకులకు సరిపోవడం వైచిత్రి కాకుంటే మరేంటి? దేశమే ప్రత్యామ్నాయం వైపు చూస్తుంటే, అధికారదాహంతో మూర్ఖపు వాదనలు వినిపించే ప్రయత్నం చేస్తుంది. మేధావులు బీజేపీ నాయకులను ప్రశ్నించకుండా పలాయనవాదం దేనికి సంకేతం? తెలంగాణ సమాజం ముందు దోషులుగా నిలబడిన బీఆర్ఎస్ సరిగ్గా ఐదు నెలలు పూర్తిగాని ప్రభుత్వంపై వెకిలి మాటలు మాట్లాడటంలో పరమార్థం ఏమిటి? కానీ నిజాయితీ నిండిన సంకల్పాన్ని మించిన ఆయుధం లేదన్న అబ్దుల్ కలాం మాటను నిలబెట్టినట్టు ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను చిత్తశుద్ధితో ప్రారంభించి ఆదరాభిమానాలు పొందింది. అదే స్పూర్తితో పంచ్ న్యాయ్ దేశమంతటా అమలు చేస్తామని ప్రకటించింది.బాబాసాహెబ్ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ద్వారా వచ్చిన సమానత్వం మోడీ ప్రభుత్వం కారణముగా ఆర్థిక, రాజకీయ, సామాజిక సమానత్వం దోబూచులాడుతోంది. వికసిత భారత్ పేరుతో ఆడుతున్న డ్రామాను, ప్రభుత్వ తప్పిదాలను ఎత్తి చూపే హక్కుల నేతలకు, ప్రజాస్వామ్యవాదులకు నిర్బంధాలు తప్పడం లేదు. కనీస ప్రజాస్వామ్యం కనుమరుగై అన్యాయాన్ని ప్రశ్నించే గొంతులు లేకుండా అణిచివేసే కుట్ర జరుగుతుంది. భారతదేశ ప్రజల జీవన విధానం భయంకరంగా మారబోతుందనే నగ్నసత్యాన్ని మనం అర్థం చేసుకోని, ప్రత్యామ్నాయంగా 'ఇండియా' కూటమికి పట్టం కట్టాల్సిన ఆవశ్యకత ఉంది.

# చిరునవ్వే శక్తివంతమైన ఔషధం!

ఎక్కులూరి నాగార్జున్ రెడ్డి
9032042014



(నేడు ప్రపంచ నవ్వుల దినోత్సవం )

'రాత్రింబవళ్ళు వేధించే ఒత్తిళ్ళ మధ్య రోజూ కాసేపైనా నవ్వలేకపోతే నేను ఎప్పుడో మరణించి ఉండేవాణ్ణి ' అన్నారు అబ్రహాం లింకన్. ఇది సత్యం. మానసిక ఒత్తిడి తగ్గించి, ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నవ్వు దోహదపడుతుంది. నవ్వడం వల్ల శారీరక, మానసిక రుగ్మతలు మటుమాయమవుతాయని నిపుణులు పేర్కొంటున్నారు. ఒక్క చిరునవ్వుతో అనేక రకాల ఆరోగ్య సమస్యల నుంచి దూరంగా ఉండొచ్చని తెలియజేస్తున్నారు. ప్రపంచ నవ్వుల దినోత్సవం ప్రతి సంవత్సరం మే నెల మొదటి ఆదివారం నిర్వహించబడుతుంది. నవ్వు ద్వారా సోదరత్వం, స్నేహం విషయంలో ప్రపంచ చైతన్యాన్ని పెంపొందించడానికి ఈ దినోత్సవం ఉద్దేశించబడింది.ప్రాంతంతో సంబంధం లేకుండా ప్రతి మనిషికీ . అర్థం అయ్యే భాష నవ్వు. నవ్వడం అనేది మనం నేర్చుకోవడం అవసరం లేని భాష. ఇది వుట్టుకతోనే స్వభావ సిద్ధంగా వస్తుంది. అసలు మనకు తెలీకుండానే నవ్వుతాం. వచ్చిన నవ్వును బలవంతంగా మనం ఆపగలమే కానీ, బలవంతంగా నవ్వలేం. ఒక మనిషి ఎంత సంతోషంగా ఉన్నాడో తెలుసుకోవాలంటే అతడు రోజుకు ఎన్నిసార్లు మనస్ఫూర్తిగా నవ్వుతున్నాడో లెక్కిస్తే సరి. ఒంటరిగా ఉండే సమయం కంటే నలుగురిలో ఉన్నప్పుడు 30 రెట్లు ఎక్కువ నవ్వుతాం.హాస్యం నవరసాల్లో ఒకటి. కానీ అది మన జీవితాల్లో తగ్గిపోతోంది. కోపం, ఆవేశం, .అసంతృాఎప్తి ఎప్పుడూ మన వెంటే ఉంటాయి. దశాబ్దాలు గడిచినా వీటి నుంచి మనిషి బయటపడలేకపోతున్నాడు. మితిమీరిన ఒత్తిడి, పోటీతత్వం, ఇలా అనేక సమస్యలు దీనికి ప్రధాన కారణం. ఇవి మనిషిని నవ్వుకు దూరం చేయడమే కాదు అసలు నవ్వడమే మర్చిపోయేలా చేస్తున్నాయి. హాస్య ప్రవృాఎత్తి, నవ్వులు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. చిరుమందహాసం ముఖవర్చస్సుని పెంచుతుంది. ప్రతీరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో నవ్వేలా ప్రయత్నం చేద్దాం. తోటివారికి చిరునవ్వుతోనో స్వాగతం పలుకుదాం. వీలైనంత వరకు సర్వదా చిరునవ్వులు చిందిస్తూనే ఉందాం. అది చౌకయిన, శక్తివంతమైన ఔషధం.ఇదివరకు నవ్వు నాలుగు విధాలా చేటు అనేవారు. కాని ఇప్పుడు నవ్వు నలభై విధాలా గ్రేట్ అంటున్నారు ఆరోగ్య నిపుణులు. రోగాలలో 70 శాతం ఒక విధమైన ఒత్తిడికి సంబంధం ఉంటుంది. అధిక రక్తపోటు, గుండెజబ్బులు, డిప్రెషన్, ఇన్సోమియా, మైగ్రేన్, ఆతృాఎత, అలర్జీ, పెప్టిక్ అల్సర్ లాంటివి ఆ కోవకు చెందినవే. నవ్వుల వైద్యంతోనే ఇవి తగ్గుముఖం పడతాయి. ఒంటరిగా ఉండేవారితో పోల్చుకుంటే తరచూ నవ్వేవారికి గుండెజబ్బు వచ్చే ప్రమాదం తక్కువ. ఆందోళనను తగ్గించే సేఫ్టీ వాల్వ్ లాంటి నవ్వు వల్ల ఒత్తిడికి కారణమైన హార్మోన్ల స్రావకాలు తగ్గి ఉపశమనం కలుగుతుంది. ఓ పది నిమిషాలు నవ్వితే 10-20 మి.మీ రక్తపోటు తగ్గుతుంది.నవ్వుతో రోగనిరోధక వ్యవస్థకు అవసరమైన లింపొజైట్స్ ఉత్పత్తి పెరుగుతుంది. ముక్కు, శ్వాసకోశాల్లోని పొరల్లో మెరుగుదల ఉంటుంది. శరీరంలో సహజరోగ నిరోధక హార్మోన్ల ఉత్పత్తి పెరిగి ఆర్థరైటిస్, స్పాండలైటిస్, మైగ్రేన్ లాంటి వ్యాధులకు ఉపశమనం లభిస్తుంది. ఊపిరితిత్తుల సామర్థ్యం, రక్తంలో ఆక్సిజన్ పరిమాణం పెరుగుతాయి. దీని వల్ల ఆస్తమా రోగులకూ మేలు జరుగుతుంది. కానీ దీర్ఘకాలిక వ్యాధులు కేవలం నవ్వు అనే ఔషధంతోనే తగ్గుతాయని చెప్పలేం. తీవ్ర ఒత్తిడి వల్ల అడ్రిలిన్ ఎక్కువగా విడుదలౌతుంది. నవ్వితే అది అదువులో ఉంటుంది. జీవితంలో ఆశ, విశ్వాసం రెండూ హాస్యం వల్ల వస్తుంది. సజీవమైన నవ్వులతో తొణికిసలాడే వారే అత్యంత ఆకర్షణీయమైన వ్యక్తులు.

శరీరంలో ఆక్సిజన్ శాతాన్ని పెంపొందిస్తుంది. హృాఎద్రోగాల (గుండె) నివారణకు నవ్వు ఒక దివ్య ఔషధంలా పనిచేస్తుంది. దెబ్బతిన్న కణాలను బాగుచేసే శక్తి కూడా నవ్వుకు ఉంది. నవ్వితే కోపం, భయం, అసూయ, ఆందోళన, ద్వేషం, ఒత్తిడి అన్ని మాయమవుతాయి. పొట్ట అంతా కడువుబ్బ నవ్వితే చాలు 20 నిమిషాల వ్యాయామంతో సమానం. సుమారు మూడున్నర క్యాలరీలు ఖర్చు అవుతుంది. నవ్వు ఎరోబిక్ వ్యాయామంలా పనిచేస్తుంది. సమస్యలో పడిపోయి మనం నవ్వును వదులుకోకూడదు. నవ్వుకు పెట్టుబడి అక్కరలేదు. శ్రమించాల్సిన పనిలేదు. చిన్న చిరునవ్వు నవ్వితే మనసు శరీరము తేలికపడతాయి. మనుషుల మధ్య అడ్డగోడలు తొలగిపోతాయి. ఇది ఆనందానికి సూచిక. నవ్వు ప్రపంచ భాష. నవ్వు ద్వారా విశ్వశాంతిని పెంపొందించవచ్చునని నవ్వుల దినోత్సవం తెలియజేస్తుంది.

# డీమార్ట్ లాభం రూ.563 కోట్లు..




ఢిల్లీ: దేశవ్యాప్తంగా డీమార్ట్ పేరిట సూపర్ మార్కెట్లు నిర్వహించే అతిపెద్ద రిటైల్ చైన్ అవెన్యూ సూపర్‌మార్ట్స్ త్రైమాసిక ఫలితాలను శనివారం ప్రకటించింది. మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికంలో రూ.563 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.460 కోట్లతో పోలిస్తే లాభం 22.39 శాతం పెరిగింది. ఆదాయం రూ.10,594 కోట్ల నుంచి రూ.12,727 కోట్లకు చేరిందని కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. దుస్తులు, సాధారణ వస్తువుల కొనుగోళ్లు పెరగడంతో లాభం నమోదైనట్లు కంపెనీ సీఈఓ, ఎండీ నోరోన్హా తెలిపారు.
మార్చితో ముగిసిన పూర్తి ఆర్థిక సంవత్సరానికి కంపెనీ నికర లాభం రూ.2,378 కోట్లుగా నమోదైంది. గతేడాది ఇదే సమయానికి ఆ లాభం రూ.2,536 కోట్లుగా ఉంది. అవెన్యూ సూపర్‌మార్ట్స్ కార్యకలాపాల ద్వారా వచ్చే మొత్తం ఆదాయం రూ.42,840 కోట్ల నుంచి రూ.50,789 కోట్లకు చేరినట్లు తెలిపింది. ఈ ఏడాదిలో కొత్తగా 41 స్టోర్లు తెరిచినట్లు తెలిపింది. దీంతో దేశవ్యాప్తంగా మొత్తం స్టోర్ల సంఖ్య 365కి చేరినట్లు పేర్కొంది. ఏపీ, తెలంగాణతో పాటు మహారాష్ట్ర, గుజరాత్, దమన్, కర్ణాటక, తమిళనాడు, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఢిల్లీ ఎన్‌సీఆర్, ఛత్తీస్‌గఢ్, పంజాబ్ రాష్ట్రాల్లో డీమార్ట్ స్టోర్లు ఉన్నాయి. తాజాగా గురుగ్రామ్‌లో తన కార్యకలాపాలను ప్రారంభించింది. మొత్తం 23 నగరాల్లో తన స్టోర్లు ఉన్నాయి.

# ఫిలిప్పీన్స్ మీద అదానీ కన్ను



దేశంలోని అతి పెద్ద బిజినెస్ గ్రూపుల్లో ఒకటైన అదానీ గ్రూప్‌నకు విదేశాల్లోనూ బలమైన ఉనికి ఉంది. అదానీ గ్రూప్ ఏటీఎంగా పిలిచే "అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనమిక్ జోన్" లిమిటెడ్, విదేశాల్లో దూకుడుగా విస్తరిస్తోంది. నౌకాశ్రయాల నిర్వహణను చూసుకునే ఈ కంపెనీ కన్ను ఇప్పుడు ఫిలిప్పీన్స్‌పై పడింది. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ ( చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కరణ్ అదానీ ఈ నెల ప్రారంభంలో ఫిలిప్పీన్స్ వెళ్లారు. ఆ పర్యటన సందర్భంగా, ఫిలిప్పీన్స్ ప్రెసిడెంట్ ఫెర్డినాండ్ ఆర్ మార్కోస్ జూనియర్‌తో సమావేశమయ్యారు. ఈ నెల 02న జరిగిన సమావేశం అనంతరం ఫిలిప్పీన్స్ అధ్యక్ష కార్యాలయం నుంచి ఒక అధికారిక ప్రకటన వెలువడింది. ఫిలిప్పీన్స్‌లో పెట్టుబడులు పెట్టేందుకు అదానీ పోర్ట్స్ ఆసక్తి కనబరిచినట్లు ఆ ప్రకటనలో వెల్లడించింది.
ఫిలిప్పీన్స్ అధ్యక్ష కార్యాలయం చేసిన ప్రకటన ప్రకారం.. ఫిలిప్పీన్స్‌లోని బటాన్‌లో ఉన్న ఓడరేవును కొనుగోలు చేయడానికి అదానీ పోర్ట్స్ ఆసక్తిగా ఉంది. అక్కడ కొత్తగా డీప్ సీ పోర్ట్ డెవలప్ చేయాలని ఈ కంపెనీ యోచిస్తోంది. బటాన్‌లో 25 మీటర్ల లోతైన ఓడరేవును నిర్మించాలని ప్లాన్ చేసింది. దీనివల్ల, ఆ ఓడరేవులో పనామాక్స్ పరిమాణంలోని నౌకలకు బెర్త్ సౌకర్యం కల్పించొచ్చు, గ్లోబల్ ట్రేడ్ పెరుగుతుంది.
**భారత్‌లో డజనుకు పైగా ఓడరేవులు :** అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనమిక్ జోన్, భారతదేశంలో అతి పెద్ద పోర్ట్ డెవలపర్ ఆపరేటింగ్ కంపెనీ. మన దేశంలో, తూర్పు నుంచి పడమర వరకు ఈ కంపెనీ చేతిలో డజనుకు పైగా పోర్టులు ఉన్నాయి. భారతదేశ పశ్చిమ తీరంలో ఏడు ఓడరేవులు, టెర్మినల్స్ అదానీ పోర్ట్స్ ఆధీనంలో ఉన్నాయి. గుజరాత్‌లోని ముంద్రా, ట్యూనా, దహేజ్, హజీరాబీ గోవాలోని మోర్ముగోబీ మహారాష్ట్రలోని డిఘిబీ కేరళలోని విజింజం ఓడరేవులు ఈ లిస్ట్‌లో ఉన్నాయి. ఇక.. దేశంలోని తూర్పు తీరంలో 8 ఓడరేవులు ఉన్నాయి. పశ్చిమ బెంగాల్‌లోని హల్దియాబీ ఒడిశాలోని ధామ్రా, గోపాల్‌పూర్‌బీ ఆంధ్రప్రదేశ్‌లోని గంగవరం, కృష్ణపట్నంబీ తమిళనాడులోని కాటుపల్లి, ఎన్నూర్‌బీ పుదుచ్చేరిలోని కారైకల్ ఈ లిస్ట్‌లో ఉన్నాయి.
2024 మార్చి త్రైమాసికం ఆర్థిక ఫలితాలను అదానీ పోర్ట్స్ ఇటీవలే విడుదల చేసింది. జనవరి-మార్చి కాలంలో ఈ కంపెనీ రూ. 2,014.77 కోట్ల నికర లాభాన్ని గడించింది. అంతకు ముందు ఏడాది ఇదే కాలం కంటే ఇది 76.87 శాతం ఎక్కువ. ఈ ఆర్థిక ఏడాది చివరాంకంలో అదానీ పోర్ట్స్ ఆదాయం రూ. 7,199.94 కోట్లకు పెరిగింది.

# ఉల్లి ఎగుమతిపై నిషేధాన్ని ఎత్తివేత



లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఉల్లి ఎగుమతులపై విధించిన నిషేధాన్ని శనివారం ప్రభుత్వం ఎత్తివేసింది. కానీ, ఉల్లిపాయ కనీస ఎగుమతి ధర మెట్రిక్ టన్నుకు రూ.45,860గా ఉంటుంది. శుక్రవారం రాత్రి ఉల్లి ఎగుమతులపై ప్రభుత్వం 40 శాతం సుంకం విధించింది. ఈ రుసుము గత సంవత్సరం ఆగస్టు మరియు డిసెంబర్ మధ్య కూడా వర్తిస్తుంది. అసలు ఉల్లి ఎగుమతిపై నిషేధం ఎందుకు ఎత్తివేయబడింది? దాని ప్రభావం ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.
డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డిజిఎఫ్‌టి) ఒక నోటిఫికేషన్‌లో, 'ఉల్లి ఎగుమతిపై ఉన్న నిషేధాన్ని వెంటనే ఎత్తివేస్తున్నట్లు తెలిపారు. తదుపరి ఆర్డర్‌ల వరకు ఉల్లిపాయలను మెట్రిక్ టన్నుకు రూ.45,860 చొప్పున %వీజూ% వద్ద ఎగుమతి చేయవచ్చు. గతేడాది డిసెంబర్‌లో ఉల్లి ఎగుమతులపై ప్రభుత్వం నిషేధం విధించగా ఆ తర్వాత పొడిగించింది. అయితే నిషేధం మధ్య కూడా ప్రభుత్వం కొన్ని సన్నిహిత దేశాలకు ఉల్లిపాయలను ఎగుమతి చేస్తోంది. బంగ్లాదేశ్, యుఎఇ, భూటాన్, బహ్రెయిన్, మారిషస్ మరియు శ్రీలంక అనే ఆరు పొరుగు దేశాలకు 99,150 టన్నుల ఉల్లిపాయలను ఎగుమతి చేయడానికి ప్రభుత్వం గత నెలలో అనుమతించింది.

**ఉల్లి ఉత్పత్తి ఎంత ఉంటుంది?**

కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ మార్చిలో ఉల్లి ఉత్పత్తి గణాంకాలను విడుదల చేసింది. 2023-24లో ఉల్లి ఉత్పత్తి దాదాపు 254.73 లక్షల టన్నులు ఉంటుందని అంచనా. గతేడాది 302.08 లక్షల టన్నుల ఉల్లి ఉత్పత్తి జరిగింది. కానీ మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్‌లలో ఈసారి ఉల్లి ఉత్పత్తి తక్కువగా ఉంటుందని దీని ప్రభావం మొత్తం ఉత్పత్తిపై కనిపిస్తుందని వ్యవసాయ మంత్రిత్వ శాఖ అంచనా వేసింది.
ఉల్లి ఎగుమతులపై నిషేధం విధించడాన్ని నిరసిస్తూ రైతులు నిరంతరం ఆందోళనలు చేస్తున్నారు. పుష్కలంగా నిల్వలు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఉల్లిని ఎగుమతి చేసేందుకు అనుమతించడం లేదని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ కూడా ఉల్లి ఎగుమతిపై నిషేధం తప్పు అని పేర్కొంది. కేంద్ర ప్రభుత్వం రైతులను 'చాలా విస్మరించిందని' ఆరోపించింది. అదే సమయంలో మార్చి టోకు ద్రవ్యోల్బణం గణాంకాల ప్రకారం, ఉల్లి ధర 50 శాతానికి పైగా పెరిగింది. ధర నియంత్రణ కోసమే ప్రభుత్వం ఉల్లిని ఎగుమతి చేసేందుకు అనుమతించడం లేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# బంగారం, వెండి మళ్లీ తగ్గిందోచ్

దేశంలో పుత్తడి ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. ఈ క్రమంలోనే నేడు(మే 4న) పసిడి ధర దాదాపు 500 రూపాయలకు పైగా తగ్గింది. శుక్రవారం సాయంత్రం ఒకవైపు స్టాక్ మార్కెట్‌లో భారీ పతనం ఉండగా, మరోవైపు బంగారం ధర కూడా పడిపోయింది. ఈ క్రమంలో ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.540 తగ్గింది. ఈ పతనంతో 10 గ్రాముల ధర రూ.71,870కి చేరింది. ఇక 22 క్యారెట్ల బంగారం అదే స్థాయిలో తగ్గింది. దీంతో 10 గ్రాములకు రూ.65,890కి చేరింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.71,720కి చేరగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ.65,740గా ఉంది.
ఇక వెండి ధరల విషయానికి వస్తే ఈరోజు ప్రస్తుతం ఢిల్లీలో కిలో వెండి ధర రూ.83,400గా చేరుకుంది. ఇది నిన్నటి రేటుతో పోల్చితే 200 రూపాయలు తగ్గింది. ఇక హైదరాబాద్‌లో కేజీ వెండి ధర రూ.86,900కు చేరింది. ముంబైలో రూ.83,400, బెంగళూరులో రూ.82,600, చెన్నైలో

# మెరిడియన్ స్కూల్‌తో గూడీబ్యాగ్ భాగస్వామ్యం



హైదరాబాద్ - వ్యర్థ పదార్థాల నిర్వహణ మరియు వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి అంకితం చేయబడిన భారతదేశంలోని అగ్రగామి స్టార్టప్, గూడీబ్యాగ్, బంజారాహిల్స్‌లోని మెరిడియన్ స్కూల్‌తో తమ భాగస్వామ్యాన్ని వెల్లడించటానికి , గూడీబ్యాగ్ అవార్డుల మొదటి ఎడిషన్‌ను ఆవిష్కరించడానికి హైదరాబాద్‌లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించింది. మెరిడియన్ స్కూల్‌తో ఈ భాగస్వామ్యం పర్యావరణం తో పాటుగా పాఠశాల కమ్యూనిటీ కి సైతం ప్రయోజనం చేకూర్చే పర్యావరణ అనుకూల నమూనాను రూపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. బంజారాహిల్స్‌లోని మెరిడియన్ స్కూల్ ప్రిన్సిపల్ నిషి రాణా మరియు గూడీబాగ్ వ్యవస్థాపకుడు %ు% సీఈఓ అభిషిక్ అగర్వాల్ మధ్య అవగాహనా ఒప్పందం పై సంతకాలు జరిగాయి.
గూడీబ్యాగ్ మరియు మెరిడియన్ స్కూల్ మధ్య ఈ భాగస్వామ్యం ప్లాస్టిక్ వ్యర్థాలు , కార్బన్ పాదముద్రలను తగ్గించడంలో ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది. ప్లాస్టిక్ కాలుష్యం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటుగా వారి చురుకైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ద్వారా, ఈ కార్యక్రమం యువ తరంలో బాధ్యత , పర్యావరణ స్పృహను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది.
మెరిడియన్ స్కూల్, బంజారా హిల్స్, ఒక విలక్షణమైన కార్యక్రమం ను ప్రారంభించటం ద్వారా ఆవిష్కరణకు నాయకత్వం వహిస్తుంది, ఇందులో విద్యార్థులు గూడీబ్యాగ్ రివార్డ్ పాయింట్ల ద్వారా పొందిన పాఠశాల యూనిఫామ్‌లను ధరిస్తారు. ఈ మార్గదర్శక ప్రయత్నం ప్రపంచవ్యాప్తంగా విద్యా సంస్థలకు ఆదర్శంగా నిలుస్తుంది. విద్యార్థులు వారు అందించే మెటీరియల్ బరువుకు అనుగుణంగా రివార్డ్ పాయింట్‌లను సంపాదిస్తారు, వీటిని అనేక ఇతర బహుమతులు మరియు ప్రయోజనాల కోసం మార్పిడి చేసుకోవచ్చు.
గూడీబ్యాగ్ , మెరిడియన్ స్కూల్ మధ్య భాగస్వామ్యం పర్యావరణం , పాఠశాల కమ్యూనిటీ రెండింటిపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా, మెరిడియన్ స్కూల్, బంజారా హిల్స్, ప్రపంచవ్యాప్తంగా మెరుగైన ప్రపంచానికి దోహదపడే మరియు ఇతర విద్యాసంస్థలను అనుసరించ గలిగేలా ప్రేరేపించే మొదటి పాఠశాల అవుతుంది.
ఈ భాగస్వామ్యంతో పాటు, పర్యావరణ పరిరక్షణకు విశేష కృషి చేసిన వ్యక్తులను సత్కరిస్తూ గూడీబ్యాగ్ అవార్డుల వేడుక మొదటి ఎడిషన్‌ను హైదరాబాద్‌లో గూడీబాగ్ నిర్వహించింది. బెస్ట్ ప్లాస్టిక్ కలెక్టర్, వైల్డ్‌లైఫ్ రెస్క్యూ హీరోస్ మరియు లేక్ గార్డియన్ అవార్డు వంటి అవార్డుల విభాగాల్లో వ్యక్తులను సత్కరించింది. ఈ కార్యక్రమానికి ఇండియన్ స్టార్టప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు జేపీ చౌదరి, ఐఏఎస్ (రిటైర్డ్) బీ తెలంగాణ ప్రభుత్వ ఐటీ అండ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్‌బీ రెడ్ క్రాస్ సొసైటీ చైర్ పర్సన్, హైదరాబాద్ అజయ్ మిశ్రా బీ టి హబ్ సీఈఓ మహంకాళి శ్రీనివాస్ రావు మరియు సెరెండిపిటీ వ్యవస్థాపకుడు మరియు కర్మవీర్ చక్ర అవార్డు గ్రహీత . రుమానా సిన్హా సెహగల్ వంటి గౌరవనీయ అతిథులు హాజరయ్యారు. ఎకోసిస్టమ్ ఎనేబలర్ మరియు సస్టైనబిలిటీ పార్టనర్‌గా గూడీబ్యాగ్ కోసం కీలక పాత్రను సెరెండిపిటీ పోషించింది.

# 18 శాతం పెరిగిన కొటక్ బ్యాంక్ నికర లాభం




కోటక్ మహీంద్రా బ్యాంక్ గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికం ఫలితాలను శనివారం ప్రకటించింది. ఈ క్యూ 4 లో కొటక్ బ్యాంక్ 18% వృద్ధితో రూ. 4,133 కోట్ల నికర లాభాలను ఆర్జించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ మొత్తం ఆదాయం కూడా గణనీయంగా పెరిగింది.
ప్రైవేట్ రంగ బ్యాంక్ కోటక్ మహీంద్రా బ్యాంక్ 2024 మార్చి 31తో ముగిసిన త్రైమాసికంలో స్టాండలోన్ నికర లాభం రూ.4,133 కోట్లు అని ప్రకటించింది. ఇది గత సంవత్సరం క్యూ 4 తో పోలిస్తే 18 శాతం వృద్ధి అని వెల్లడించింది. 2022-23 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికం లో కోటక్ బ్యాంక్ రూ.3,496 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది.
2023-24 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికం లో కొటక్ మహీంద్ర మొత్తం ఆదాయం రూ.15,285 కోట్లకు పెరిగింది. 2022-23 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో ఇది రూ.12,007 కోట్లుగా ఉంది. మొత్తం ఆర్థిక సంవత్సర ఫలితాలను పరిశీలిస్తే, కొటక్ మహీంద్ర బ్యాంక్ 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.10,939 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. ఇది 2023-24 ఆర్థిక సంవత్సరంలో 26 శాతం పెరిగి రూ.13,782 కోట్లకు చేరుకుంది. బ్యాంక్ మొత్తం ఆదాయం 2022-23లో రూ.41,334 కోట్లు కాగా, అది 2023-24 లో రూ.56,072 కోట్లకు పెరిగింది.
నికర వడ్డీ ఆదాయం విషయానికి వస్తే, 2023-24 ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం (ఎన్‌ఐఐ) రూ.25,993 కోట్లకు పెరిగింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో అది రూ.21,552 కోట్లుగా ఉంది. 2024 మార్చితో ముగిసే త్రైమాసికంలో ఈ ఎన్‌ఐఐ రూ.6,909 కోట్లకు చేరింది. గత ఆర్థిక సంవత్సరం క్యూ 4 లో అది రూ.6,103 కోట్లుగా ఉంది. అంటే దాదాపు 13 శాతం వృద్ధి.

# 2024 త్రైమాసికంలో 36.83% పెరిగిన ఐడిబిఐ నికర లాభం

మొత్తం నిర్వహణ ఆదాయం 22.08% పెరిగి రూ.6994.70 కోట్లకు చేరుకుందిఐడిబిఐ బ్యాంక్ నికర లాభం మార్చి 2024తో ముగిసిన త్రైమాసికంలో 36.83% పెరిగి రూ. 1664.92 కోట్లకు చేరుకుంది. మార్చి 2023తో ముగిసిన అంతకు ముందు త్రైమాసికంలో రూ. 1216.81 కోట్లుగా ఉంది. మొత్తం నిర్వహణ ఆదాయం మార్చి 20 త్రైమాసికంలో రూ.20తో పోలిస్తే రూ.6994.70 కోట్లతో పోలిస్తే 22.08% పెరిగి రూ.6994.70 కోట్లకు చేరుకుంది. మార్చి 2023తో ముగిసిన మునుపటి త్రైమాసికంలో 5729.46 కోట్లు.
పూర్తి సంవత్సరానికి, నికర లాభం 56.18% పెరిగి రూ. 5788.11 కోట్లకు చేరుకుంది, మార్చి 2023తో ముగిసిన అంతకు ముందు సంవత్సరంలో రూ. 3706.06 కోట్లుగా ఉంది. మార్చి 2020 నాటికి మొత్తం నిర్వహణ ఆదాయం 28.43% పెరిగి రూ.26445.66 కోట్లకు చేరుకుంది. మార్చి 2023తో ముగిసిన అంతకుముందు సంవత్సరంలో రూ. 20591.53 కోట్లకు వ్యతిరేకంగా.వివరాలు త్రైమాసికం ముగిసిన సంవత్సరం మార్చి. 2024 మార్చి. 2023 % . మార్చి. 2024 మార్చి. 2023 % . మొత్తం నిర్వహణ ఆదాయం 6994.705729.46 22 26445.6620591.53 28 ఓపిఎం % 63.3344.73 – 63.0347.89 – పిబిడిటి 2092.941521.48 5.25 .941521.48 38 8367.465305.30 58 ఎన్‌పి 1664.921216.81 37 5788.113706.06 56

# క్యాబిన్ బ్యాగేజ్ పరిమితిని తగ్గించిన ఎయిర్ ఇండియా..




ఎయిర్ ఇండియా దేశీయ విమానాల్లో అతి తక్కువ ఎకానమీ ఛార్జీల విభాగంలో ఉచిత క్యాబిన్ బ్యాగేజీ పరిమితిని 20 కిలోల నుండి 15 కిలోలకు తగ్గించింది. మే 2వ తేదీ నుంచి ఈ విధానం అమల్లోకి వచ్చింది. మెన్యూ బేస్డ్ ప్రైసింగ్ మోడల్ లో భాగంగా ఎయిర్ ఇండియా ఈ నిర్ణయం తీసుకుంది. అందరికీ ఒకే తరహా సేవలు ఇకపై సాధ్యం కాదని టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిర్ ఇండియా స్పష్టం చేసింది.
ప్రస్తుతం ఎయిర్ ఇండియా లో మూడు ధరల విభాగాలు ఉన్నాయి. అవి కంఫర్ట్ , కంఫర్ట్ ప్లస్ , ఫ్లెక్స్ . వివిధ ధరల్లో అందుబాటులో ఉన్న ఈ విభాగాల్లో లభించే ప్రయోజనాలు కూడా వేర్వేరుగానే ఉంటాయి. మే 2 నుండి అమల్లోకి వచ్చేలా, 'కంఫర్ట్' మరియు 'కంఫర్ట్ ప్లస్' కేటగిరీలకు ఉచిత క్యాబిన్ బ్యాగేజీ అలవెన్స్ ను 15 కిలోలకు తగ్గించారు. గతంలో కంఫర్ట్ కేటగిరీ కి ఉచిత క్యాబిన్ బ్యాగేజ్ పరిమితి 20 కేజీలు, కంఫర్ట్ ప్లస్ కేటగిరీ కి ఉచిత క్యాబిన్ బ్యాగేజ్ పరిమితి 25 కేజీలుగా ఉండేది.
డొమెస్టిక్ రూట్లలో బిజినెస్ క్లాస్ లగేజీ అలవెన్స్ 25 కిలోల నుండి 35 కిలోల వరకు ఉంటుంది. అంతర్జాతీయ విమానాలలో ఉచిత బ్యాగేజీ అలవెన్స్ మార్కెట్‌ను బట్టి మారుతూ ఉంటుందని ఎయిర్ ఇండియా ప్రతినిధి చెప్పారు. ఇతర దేశీయ విమానయాన సంస్థలలో కూడా, ప్రయాణీకులు అదనపు ఛార్జీ లేకుండా 15 కిలోల క్యాబిన్ బ్యాగేజీని తీసుకెళ్లడానికి అనుమతి ఉంటుంది. కస్టమర్ ఫీడ్‌బ్యాక్ తో పాటు ఎయిర్ ఇండియా స్వంత సమగ్ర అధ్యయనం ఆధారంగా ఈ ఛార్జీల కేటగిరీలను పరిచయం చేశామని ఎయిర్ ఇండియా వెల్లడించింది. ఎయిర్ ఇండియాను టాటా గ్రూప్ 2022లో ప్రభుత్వం నుండి కొనుగోలు చేసింది.

# టయోటా నుంచి మూడు కొత్త కార్లు

దేశీయ కార్ల లవర్స్‌కు శుభవార్త. ప్రముఖ కార్ల తయారీ సంస్థ టయోటా కొత్త కార్లను మార్కెట్‌లో విడుదల చేయనుంది. టయోటా కిర్లోస్కర్ మోటార్ టికెఎం రాబోయే 18 నెలల్లో 3 కొత్త ఎస్‌యువి లను ప్రవేశపెట్టనుంది. వీటిలో ఒకటి సరికొత్త ఎలక్ట్రిక్ ఎస్‌యువి, ఇది మారుతి సుజుకి ఈవిఎక్స్ ఆధారంగా రూపొందించబడింది. ఇది కాకుండా రెండు హైబ్రిడ్ ఎస్‌యువి లను కూడా విడుదల చేయాలని భావిస్తున్నారు. టయోటామొదటి ఎలక్ట్రిక్ ఎస్‌యువి 2025 సెకండ ఫేస్‌లో ప్రారంభించే అవకాశం ఉంది. ఇది గతేడాది ప్రవేశపెట్టిన అర్బన్ ఎస్‌యువి కాన్సెప్ట్ నుంచి తీసుకొస్తున్నారు.టయోటా ఫార్చ్యూనర్ రాబోయే మైల్డ్ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వెహికల్వే రియంట్ 48-వోల్ట్ మైల్డ్ హైబ్రిడ్ సిస్టమ్‌ను కలిగి ఉంటుందని సమాచారం. ఈ టెక్నాలజీ అదనపు పవర్, టార్క్ అందించడం ద్వారా ఇప్పటికే ఉన్న జిడి సిరీస్ డీజిల్ ఇంజిన్‌ల పనితీరును ప్రత్యేకంగా మెరుగుపరుస్తుంది. అదనంగా 48-వోల్ట్ సిస్టమ్ ఉద్గారాలను తగ్గించడానికి, ఇంధన సామర్థ్యాన్ని పెంచడానికి సహాయపడుతుంది. అయిత, టయోటా ఫార్చ్యూనర్ మైల్డ్ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వెహికల్ లాంచ్‌కు సంబంధించి ఎటువంటి అధికారిక సమాచారం వెల్లడికాలేదు. టయోటా తన మొదటి ఎలక్ట్రిక్ ఎస్‌యువి 2025 సెకండ్ ఫేస్‌లో ప్రారంభించే అవకాశం ఉంది. దీని డిజైన గత సంవత్సరం ప్రవేశపెట్టిన అర్బన్ ఎస్‌యువి కాన్సెప్ట్ నుండి తీసుకొన్నారు. ఈ కొత్త ఎలక్ట్రిక్ వెహికల్ 27 పిఎల్ ఇంటర్నల్ ప్లాట్‌ఫారమ్, డెరివేటివ్‌లతో సహా మారుతి సుజుకి ఈ విక్సక్ష తో షేర్ చేసుకున్నట్లుగా ఉంటుంది. ఇది కాకుండా ఇందులో

# మహీంద్రా ఎక్స్ యూవీ700 బ్లేజ్ ఎడిషన్ లాంచ్



మహీంద్రా తమ పాపులర్ ఎస్ యూవీ ఎక్స్ యూవీ 700 లో కొత్త స్పెషల్ ఎడిషన్ ను లాంచ్ చేసింది. బ్లేజ్ ఎడిషన్ గా పిలిచే దీని ఎక్స్ షోరూమ్ ధర రూ.24.24 లక్షల నుంచి ప్రారంభమౌతోంది. బ్లేజ్ ఎడిషన్ ఫ్రంట్-వీల్ డ్రైవ్ పవర్ ట్రెయిన్ మరియు 7-సీటర్ కాన్ఫిగరేషన్లతో మాత్రమే లభిస్తుంది. పెట్రోల్ ఏటీ, డీజిల్ ఏటీ, ఎంటీ ఆప్షన్స్ ఉన్నాయి. 2024 మహీంద్రా ఎక్స్యూవీ700 బ్లేజ్ ఎడిషన్ ( కాస్మెటిక్ మార్పులతో మాత్రమే వస్తుంది. ఇందులో ఎటువంటి మెకానికల్ మార్పులు చేయలేదు.
మహీంద్రా ఎక్స్ యూవీ700 బ్లేజ్ ఎడిషన్ కొత్త మ్యాట్ బ్లేజ్ రెడ్ కలర్ లో నపోలీ బ్లాక్ హైలెట్స్ తో రూపుదిద్దుకుంది. కాబట్టి, పైకప్పు, వెలుపలి రియర్ వ్యూ అద్దాలు, గ్రిల్, అల్లాయ్ వీల్స్ బ్లాక్ కలర్ లో ఉంటాయి. ఇంటీరియర్ లో కూడా కొన్ని కాస్మెటిక్ మార్పులు ఉన్నాయి. క్యాబిన్ ఇప్పుడు నలుపు రంగులో ఉంటుంది. ఇది కొంచెం స్పోర్టీ అప్పీల్ ఇస్తుంది. అంతే కాదు, ఏసీ వెంట్ లపై రెడ్ కలర్ యాక్సెంట్స్, అప్ హోల్ స్టరీపై సెంటర్ కన్సోల్ ను మహీంద్రా అందిస్తోంది.
ఎక్స్యూవీ 700 బ్లేజ్ ఎడిషన్ లో మెకానికల్ గా ఎటువంటి మార్పులు లేవు. ఇది రెండు ఇంజన్ ఆప్షన్లతో వస్తుంది. అవి 2.0-లీటర్ టర్బోఛార్జ్ డ్ పెట్రోల్ ఇంజన్, 2.2-లీటర్ డీజల్ ఇంజన్. ఇందులోని పెట్రోల్ ఇంజన్ గరిష్టంగా 200 బీహెచ్ పీ పవర్, 380 ఎన్ఎమ్ గరిష్ట టార్క్ ను ఉత్పత్తి చేస్తుంది. డీజల్ ఇంజన్ 184 బీహెచ్ పీ పవర్, 450ఎన్ఎమ్ గరిష్ట టార్క్ ను ప్రొడ్యూస్ చేస్తుంది. గేర్ బాక్స్ ఆప్షన్స్ విషయానికి వస్తే.. 6-స్పీడ్ మ్యాన్యువల్ యూనిట్, 6-స్పీడ్ టార్క్ కన్వర్టర్ ఆటోమేటిక్ యూనిట్ ఉన్నాయి. ప్రస్తుతం మహీంద్ర ఎక్స్యూవీ 700 స్టాండర్డ్ మోడల్ ధర రూ.13.99 లక్షల నుంచి రూ.26.99 లక్షల మధ్యలో ఉంది. రెండు ధరలు ఎక్స్-షోరూమ్.
మహీంద్రా అండ్ మహీంద్రా 2024 ఏప్రిల్లో భారత మార్కెట్లో మొత్తం 41,008 ఎస్యూవీలను విక్రయించినట్లు ప్రకటించింది, ఇది ఏడాది క్రితం ఇదే నెలతో పోలిస్తే 18 శాతం ఎక్కువ. అంతర్జాతీయ ట్రెండ్ కు అనుగుణంగా భారత ప్యాసింజర్ వాహన మార్కెట్ లో ఎస్ యూవీల కోసం విపరీతమైన డిమాండ్ నెలకొన్న విషయం తెలిసిందే. యుటిలిటీ వెహికిల్ సెగ్మెంట్లో 41,542 యూనిట్ల ప్యాసింజర్ వాహనాలను విక్రయించినట్లు మహీంద్ర తెలిపింది. రాబోయే నెలల్లో కూడా ఈ అమ్మకాల జోరును కొనసాగించాలని ఈ సంస్థ భావిస్తోంది. అందుకోసం మహీంద్రా ఇటీవల కొత్తగా లాంచ్ చేసిన ఎక్స్యూవీ 3ఎక్స్ఓ కాంపాక్ట్ ఎస్యూవీపై భారీ అంచనాలతో ఉంది. ఇది భారతదేశపు స్వదేశీ బ్రాండ్ నుండి వస్తున్న అతిచిన్న ఎస్యూవీగా ఉంది.

# వివో వీ30ఈ వర్సెస్ వివో వీ30




ఇండియా స్మార్ట్‌ఫోన్ మార్కెట్లో వరుస లాంచ్లతో బిజీబిజీగా ఉంటోంది దిగ్గజ టెక్ సంస్థ వివో. 2 నెలల ముందే వివో వీ30ని లాంచ్ చేసిన ఈ సంస్థ.. తాజాగా వీవో వీ30ఈని కస్టమర్ల ముందుకు తీసుకొచ్చింది. మరి ఈ రెండింట్లో ఏది కొనొచ్చు? ఏది వాల్యూ ఫర్ మనీ బై అవుతుంది? ఈ రెండింటినీ పోల్చి.. ఏది కొంటే బెటర్? అన్నది ఇక్కడ తెలుసుకుందాము.
డిస్ ప్లే: వివో వీ30, వివో వీ30ఈ.. రెండూ 6.78 ఇంచ్ ఎఫ్హెచ్డీ ం కర్వ్డ్ అమో లె డ్ డిస్ప్లే కలిగి ఉంటాయి. 120 హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్ వీటి సొంతం. అయితే వివో వీ30ఈలో 2400 1080 పీ రిజల్యూషన్ ఉంటే.. వివో వీ30 లో 2800 %ఇ% 1260 పీ ఫుల్ హెచ్డీ ం రిజల్యూషన్ ఉంటుంది. అందువల్ల వివో వీ30 మెరుగైన వ్యూయింగ్ ఎక్స్పీరియన్స్ని అందిస్తుంది.
కెమెరా: డ్యూయెల్ కెమెరా సెటప్తో కొత్తగా ప్రకటించిన వివో వీ30ఈ.. జెమ్ కట్ కెమెరా మాడ్యూల్తో వస్తుంది. వీటిలో ప్రధాన కెమెరా సామర్థ్యం 50 మెగా పిక్సెల్ కాగా, దీంతోపాటు 8 మెగా పిక్సెల్ అల్ట్రా వైడ్ యాంగిల్ లెన్స్ కూడా ఉంది. ముందువైపు 50 మెగాపిక్సెల్ కెమెరాను అందించారు. మరోవైపు, వివో వీ30 డ్యూయెల్ కెమెరా వ్యవస్థను కలిగి ఉంది. ఇందులో 50 మెగాపిక్సెల్ ఆటో-ఫోకస్, ఓఐఎస్ ప్రైమరీ కెమెరా, 50 మెగాపిక్సెల్ అల్ట్రా-వైడ్ లెన్స్ వంటివి ఉన్నాయి. ఈ స్మార్ట్ఫోన్లో 50 మెగా పిక్సల్ ఫ్రంట్ ఫేసింగ్ కెమెరా కూడా ఉంది
ప్రాసెసర్: పనితీరు పరంగా ఈ రెండు స్మార్ట్ఫోన్లకు భారీ వ్యత్యాసం ఉంది. వివో వీ30ఈ స్మార్ట్ఫోన్లో స్నాప్డ్రాగన్ 6 జెన్ 1 ఎస్ఓసీ ప్రాసెసర్తో పాటు 8 జీబీ ర్యామ్, 256 జీబీ వరకు స్టోరేజ్ ఉన్నాయి. వివో వీ30 స్మార్ట్ఫోన్లో స్నాప్డ్రాగన్ 7 జెన్ 3 చిప్సెట్, 12 జీబీ ర్యామ్, 256 జీబీ స్టోరేజ్ ఉన్నాయి. వివో వీ30 మరింత శక్తివంతమైన ప్రాసెసర్ని కలిగి ఉంది. పైగా ఎక్కువ ర్యామ్ స్టోరేజ్ సామర్థ్యాన్ని అందిస్తుంది. ఆండ్రాయిడ్ 14 ఆధారిత ఫన్ టచ్ ఓఎస్ 14 ఆపరేటింగ్ సిస్టంపై ఈ రెండు స్మార్ట్ఫోన్లు పనిచేయనున్నాయి.
బ్యాటరీ:వివో వీ30ఈ స్మార్ట్ఫోన్లో 5500 ఎంఏహెచ్ బ్యాటరీ, 44వాట్ ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్ట్ ఉంది. వివో వీ30 స్మార్ట్ఫోన్లో 5000 ఎంఏహెచ్ బ్యాటరీ, 80వాట్ ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్ట్ ఉంది. అందువల్ల, వివో వీ30ఈ బ్యాటరీ లైఫ్.. వివో వీ30 కంటే కొంచెం ఎక్కువ. కానీ వివో వీ30కి వేగవంతమైన ఛార్జింగ్ సపోర్ట్ ఉంది. ధర: చివరగా, వివో వీ30ఈ ప్రారంభ ధర రూ.27999. వివో వీ30 ప్రారంభ ధర రూ.33999.



# దేశ ప్రజల కోసం బీజేపీ

● కాంగ్రెస్ కుటుంబ పార్టీ
● ప్రజల కోసమే గవర్నర్ పదవిని వదిలేశా
● సంగారెడ్డిలో మాజీ గవర్నర్ తమిళ సై

తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: కేవలం కుటుంబ సభ్యుల బాగు కోసం పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని.. దేశంలో ఉన్న 140 కోట్ల ప్రజలను కుటుంబ సభ్యులుగా చూసుకునేది బీజేపీ మాత్రమే అని మాజీ గవర్నర్ తమిళ సై సౌందర్ రాజన్ ( ) అన్నారు. శనివారం సంగారెడ్డిలో బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేధావుల సదస్సుకు తమిళ సై హాజరై ప్రసంగించారు. రాహుల్ గాంధీ కుటుంబం దేశానికి చేసింది ఏమీ లేదన్నారు. అస్సలు ఆయనకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. 70 సంవత్సరాలు కాంగ్రెస్ అధికారంలో ఉన్నా అభివృద్ధి శూన్యమని విమర్శించారు. అభివృద్ధి కేవలం మోదీతోనే సాధ్యమని.. అందుకే దేశ ప్రజలు మోదీని కోరుకుంటున్నారని చెప్పారు. ఎన్నికల్లో పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యే అని... బీఆర్ఎస్‌తో అస్సలు కాదన్నారు. ఏ పార్టీకి ఓటు వేసిన గెలిచేది మాత్రం మోదీనే అని తమిళ సై ధీమా వ్యక్తం చేశారు. చాలా మంది మీరు గవర్నర్ పదవికి ఎందుకు వదిలేశారు అడిగిన వారికి ఒక్కటే చెవుతున్న... ప్రజలతో ఉండటానికి ప్రజల కోసం పని చేయడానికి, ప్రత్యక్షంగా ప్రజలతో ఉండాలని అంతేకాక తెలంగాణ ప్రజలు అందరి నన్ను సోదరిగా స్వీకరించారు. ఆ ప్రేమ కోసం గవర్నర్ పదవిని కూడా వదిలేశా అని తమిళ సై సౌందర్ రాజన్ వివరించారు.

# భాజపా ముందస్తు కుట్రే

● సందేశ్‌ఖాలీ ఘటనలపై టీఎంసీ అధినేత్రి
● పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఆరోపణలు



కోల్కతా: పశ్చిమ బెంగాల్లో వెలుగుచూసిన సందేశ్ఖాలీ వ్యవహారం లో కొత్త కోణాన్ని అధికార టీఎంసీ తెరపైకి తీసుకొచ్చింది. ఇదంతా లోక్సభ ఎన్నికల ముందు పశ్చిమ బెంగాల్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు భాజపా పన్నిన కుట్రేనని ఆరోపిస్తూ.. సామాజిక మాధ్యమాల్లో ఓ వీడియోను పోస్ట్ చేసింది. అందులో తననుతాను భాజపా సందేశ్ఖాలీ మండలాధ్యక్షుడిగా పరిచయం చేసుకున్న ఓ వ్యక్తి.. ఈ ఘటనల వెనక ప్రతిపక్ష నేత సువేందు అధికారి హస్తం ఉందని ఆరోపించాడని తెలిపింది. టీఎంసీ అధినేత్రి, సీఎం మమతా బెనర్జీ సైతం ఈ ఘటనలు కమలం పార్టీ ముందస్తు ప్రణాళికలేనని ఆరోపించారు. సువేందునే స్వయంగా సందేశ్ఖాలీ ప్రాంతంలోని ఓ ఇంట్లో ఆయుధాలు పెట్టారు. వాటిని కేంద్ర సంస్థలు స్వాధీనం చేసుకున్నట్లు చూపించారు అని ఆ వ్యక్తి వీడియోలో ఆరోపించాడు. బెంగాల్, సందేశ్ఖాలీ పరువు తీసేందుకే కొంతమందికి డబ్బులు చెల్లించి మరీ సామూహిక అత్యాచారాల తప్పుడు కథనాన్ని సృష్టించారని సువేందుపై తృణమూల్ కాంగ్రెస్ మండిపడింది. మోదీ-షా, కేంద్ర సంస్థలు, వారి మిత్రపక్షాల పన్నాగం బట్టబయలైందని పేర్కొంది. సంబంధిత ఘటనలను భాజపా ముందస్తుగానే పకడ్బందీగా ప్లాన్ చేసింది. ఇప్పుడు నిజం బయటకు వచ్చింది. నేను చాలాకాలంగా ఇదే చెబుతున్నాను. దేశ చరిత్రలో కేంద్రంలోని పాలకపక్షం.. మొత్తం రాష్ట్రాన్ని, దాని ప్రజలను కించపరిచేందుకు ప్రయత్నించిన దాఖలాలు లేవు. ప్రధాని నరేంద్రమోదీ సందేశ్ఖాలీపై అనేక సందేశాలు ఇచ్చారు. కానీ, గవర్నర్ లైంగిక వేధింపుల ఆరోపణల విషయంలో మాత్రం మౌనంగా ఉన్నారు అని మమత విమర్శించారు. ఈ ఆరోపణలపై భాజపా నేత, పార్టీ అధికార ప్రతినిధి శంకుదేబ్ పాండా స్పందిస్తూ.. సందేశ్ఖాలీ ఘటనలను ఎదుర్కొనేందుకు వేరే దారి లేక తప్పుడు వీడియోను అప్లోడ్ చేసిందన్నారు.

# నేడు తెలంగాణకు రాహుల్ గాంధీ

● ఉదయం 11 గంటలకు నిర్మల్‌లో బహిరంగ సభ
● సాయంత్రం 4 గంటలకు ఆలంపూర్ ఎర్రవల్లి చౌరస్తాలో రాహుల్ సభ
● జోరు పెంచిన కాంగ్రెస్.. 7న ప్రియాంక రాక



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలకు మరో వారం రోజుల సమయమే ఉంది. దీంతో కాంగ్రెస్ పార్టీ ప్రచార జోరును మరింత పెంచింది. కాంగ్రెస్ అధిష్టాన పెద్దలతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు తెలంగాణకు రానున్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో రెండు సార్లు రాష్ట్రంలో రాహుల్ ఎన్నికల ప్రచారం నిర్వహించేలా కాంగ్రెస్ షెడ్యూల్‌ను రూపొందించింది. ఆదివారం రాహుల్ రాష్ట్రానికి రానున్నారు. ఉదయం 11 గంటలకు నిర్మల్ బహిరంగ సభలో ఆయన పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు ఆలంపూర్ ఎర్రవల్లి చౌరస్తాలో రాహుల్ సభ ఉండనుంది. అలాగే ఎన్నికలకు నాలుగు రోజుల ముందు మరోసారి రాహుల్ తెలంగాణకు రానున్నారు. ఈనెల 9న రాహుల్ మరోసారి తెలంగాణలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. 9వ తేదీన సరూర్ నగర్ స్టేడియంలో కాంగ్రెస్ బహిరంగ సభలో రాహుల్ గాంధీ పాల్గొని ప్రసంగిస్తారు. మరోవైపు ప్రియాంక గాంధీ కూడా తెలంగాణలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. అయితే ప్రియాంక ప్రచార షెడ్యూల్‌లో పలు మార్పులు చోటు చేసుకున్నాయి. 6న సాయంత్రం ప్రియాంక గాంధీ హైదరాబాద్‌కు రానున్నారు. 7న ఉదయం 11 గంటలకు కామారెడ్డి సభలో పాల్గొంటారు. సాయంత్రం కూకట్‌పల్లిలో కార్నర్ మీటింగ్‌లో ప్రసంగిస్తారు. అలాగే 8న భువనగిరి లేదా వరంగల్‌లో నిర్వహించే సభలో ప్రియాంక పాల్గొని ప్రసంగిస్తారు. అదే రోజు సాయంత్రం 6 గంటలకు సికింద్రాబాద్‌లో రోడ్ షోలో ప్రియాంక గాంధీ పాల్గొననున్నారు. ఇరువురు అగ్రనేతలు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండటంతో రాష్ట్ర తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఆయా ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు.

# అమిత్ షాపై కేసు నమోదు

● చిన్నారులతో ప్రచారం చేయించారనే ఫిర్యాదు ● నిబంధనలు ఉల్లంఘించారనే ఫిర్యాదుతో ఈసీ ఆదేశాలు ● హైదరాబాద్ మొఘల్ పురా పోలీస్ స్టేషన్‌లో కేసు



తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు సమీపిస్తోన్న వేళ పొలిటికల్ హీట్ నెలకొంటోంది. ఓవైపు రాజకీయ పార్టీల నేతల విమర్శలు, ప్రతి విమర్శలు.. మరోవైపు ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్నారంటూ ప్రధాన నేతలపై ఈసీకి ఫిర్యాదులతో పాలిటిక్స్ ఆసక్తికరంగా మారుతున్నాయి. ఇటీవలే మాజీ సీఎం కేసీఆర్ పై సైతం ఎన్నికల కోడ్ ఉల్లంఘించారంటూ ఆయన ఎన్నికల ప్రచారంపై ఎన్నికల సంఘం 48 గంటల నిషేధం విధించింది. తాజాగా, నిబంధనలు ఉల్లంఘించారని ఏకంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా పైనే ఈసీ ఆదేశాలతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 1న పాతబస్తీలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించారని ఈసీకి ఫిర్యాదు అందింది. బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలత తరఫున క్యాంపెయిన్ నిర్వహించిన సందర్భంలో ఆయన చిన్న పిల్లలతో ప్రచారం చేయించారనే పీసీసీ వైస్ ప్రెసిడెంట్ జి.నిరంజన్ ఎన్నికల ప్రధాన అధికారికి మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఈ నెల 1వ తేదీన (బుధవారం) బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలత పాతబస్తీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ క్యాంపెయిన్ లో ఆమె తరఫున కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రచారం నిర్వహించారు. అయితే, మాధవీలత మాట్లాడే సమయంలో కొంతమంది చిన్నారులను అమిత్ షా తన వద్దకు రమ్మంటూ సైగ చేశారు. దీంతో వారు అమిత్ షా వద్దకు వెళ్లారు. ఆ సమయంలో ఓ చిన్నారి చేతిలోని బ్యానర్ పై కమలం పువ్వు గుర్తు ఉందని.. ఇద్దరు చిన్నారుల చేతుల్లో 'అప్ కీ బార్ 400 సీట్స్' అంటూ రాసి ఉందని పీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఎన్నికల అధికారికి తన ఫిర్యాదులో వివరించారు. ఎన్నికల నిబంధనలను బీజేపీ పట్టించుకోలేదని.. చిన్నారులతో ప్రచారం చేయించారని కంప్లైంట్ ఇచ్చారు. దీనిపై స్పందించిన ఎన్నికల సంఘం జరిగిన ఘటనపై విచారణ జరిపించాలని హైదరాబాద్ సీపీని ఆదేశించింది. దీంతో సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి.. సౌత్ జోన్ డీసీపీ స్నేహ మెహారాకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు విచారణ చేసిన మొఘల్ పురా పోలీసులు విచారించి క్రైం నెంబర్ 77/2024 సెక్షన్ 188 ఐపీసీ కింద అమిత్ షాపై కేసు నమోదు చేశారు. ఏ1గా యమన్ సింగ్, ఏ2గా హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాధవీలత, ఏ3గా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా. ఏ4గా రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి, ఏ5గా రాజాసింగ్ పై పోలీసులు కేసు నమోదు చేశారు. రాజాసింగ్ ఆగ్రహం అయితే, పోలీసులు తమపై కేసు నమోదు చేయడంపై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. మద్యం పంపిణీ చేస్తోన్న కాంగ్రెస్ నేతలపై ఇప్పటివరకూ ఎన్ని కేసులు నమోదు చేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నేత ఫిర్యాదు మేరకు తమపై కేసు నమోదు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సునీత మహేందర్ రెడ్డికే సర్వే మద్దతు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఎట్టకేలకు మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డికే కేంద్ర మజీ మంత్రి సర్వే సత్యనారాయణ మద్దతు ప్రకటించారు. మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించిన సర్వే సత్యనారాయణ యూపీఏ హయంలో మంత్రిగా పనిచేశారు. అయితే ఎంపీ ఎన్నికల్లో సర్వే సత్యనారాయణ మల్కాజ్ గిరి పార్లమెంట్ లేదా వరంగల్ పార్లమెంటు సీటును ఆశించారు. రాజకీయ వ్యూహాల్లో భాగంగా వరంగల్ సీటును కడియం కావ్య క ప్రకటించారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా వికారాబాద్ జిల్లా పరిషత్ ఛైర్మన్ పట్నం సునీత మహేందర్ రెడ్డిని ప్రకటించారు. దీంతో నిరాశకు గురైన కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ మల్కాజ్ గిరి పార్లమెంట్ సెగ్మెంట్ నుండి ఎంపీగా నామినేషన్ దాఖలు చేశారు. దీంతో కాంగ్రెస్ జాతీయ నాయకులు దీపా దాస్ మున్షీ తో రాయబారం పంపి చర్చలు జరిపారు. సర్వే సత్యనారాయణ ఇంటికి దీపాదాస్ మున్షీ ఆయనను సముదాయించారు. దీంతో ఆయన తన నామినేషన్ ను విరమించుకున్నారు. తాజాగా మహేంద్ర హిల్స్ లోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ కేంద్రమంత్రి, మల్కాజిగిరి మాజీ ఏం.పి సర్వే సత్యనారాయణ నివాసంలో కంటోన్మెంట్ అసెంబ్లీ, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశమైన మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ పట్నం మహేందర్ రెడ్డి, పట్నం సునీత దంపతులు సమావేశమై చర్చలు జరిపారు. అనంతరం పట్నం సునీత మహేందర్ డ్డి కి తాను మద్దతిస్తున్నట్లు కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారీ మెజారిటీ తో కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి అభ్యర్థి నీ గెలిపించుకొని సోనియా గాంధీ కి బహుమతిగా ఇవ్వాలని సర్వే సత్యనారాయణ అన్నారు.

# దుస్తుల్లో 25 కిలోల బంగారం స్మగ్లింగ్

● కస్టమ్స్ అధికారులకు చిక్కిన అఫ్గాన్ దౌత్యవేత్త..! ● ముంబయిలో చోటుచేసుకున్న ఘటన



ముంబయి: భారత్లోని అఫ్గానిస్థాన్ కాన్సుల్ జనరల్ జకియా వార్దక్ స్మగ్లింగ్ కేసులో ఇరుక్కున్నారు. ఇటీవల దుబాయ్ నుంచి వచ్చిన ఆమె రూ.18.6 కోట్ల విలువైన 25 కిలోల బంగారాన్ని భారత్కు అక్రమంగా తరలించేందుకు ప్రయత్నించారు. నిఘా వర్గాల సమాచారంతో ఆమెను అడ్డుకున్న డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు.. ముమ్మర తనిఖీలు చేయగా ఈ స్మగ్లింగ్ వ్యవహారం బయటపడింది. ముంబయిలో ఏప్రిల్ 25న చోటుచేసుకున్న ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం..భారతదేశంలోని అఫ్ఘనిస్తాన్ రాయబార కార్యాలయంలో పనిచేస్తున్న ఓ మహిళ.. దుబాయ్ నుంచి బంగారం తీసుకువచ్చి అడ్డంగా ముంబై కస్టమ్స్ అధికారులకు దొరికిపోయింది. దీంతో ఆమె పదవి పోయింది. కేసు మాత్రమే పెట్టిన అధికారులు.. ఆమెకు ఉన్న అధికారం ప్రకారం అరెస్ట్ నుంచి మాత్రం మినహాయింపు లభించింది. గుట్టుచప్పుడు కాకుండా విమానంలో దుబాయ్ నుంచి ముంబై ఎయిర్పోర్టులో దిగిన ఆఫ్ఘనిస్తాన్ రాయబారి.. చివరికి అధికారుల కంట పడటంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అయితే తనపై వచ్చిన ఆరోపణలను మాత్రం ఆమె కొట్టిపారేయడం గమనార్హం. ఇలాంటి పరిస్థితుల్లో తనకు అండగా ఉండాల్సిన భారత అధికారులు.. ఇలా చేయడం ఏంటని రివర్స్ ప్రశ్నలు వేస్తోంది. ఆఫ్ఘనిస్తాన్కు చెందిన జకియా వార్దక్.. భారత్లోని విదేశీ రాయబార కార్యాలయంలో ఎంబస్సీ అధికారిణిగా పనిచేస్తోంది. అయితే తాజాగా ఆమె గోల్డ్ స్మగ్లింగ్ చేస్తూ ముంబై ఎయిర్పోర్టులో అడ్డంగా దొరికిపోయింది. దుబాయ్ నుంచి ముంబైకి వచ్చిన జకియా వార్దక్ను కస్టమ్స్ అధికారులు తనిఖీ చేయగా.. ఎలాంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న 25 కిలోల బంగారం పట్టుబడింది. ఆమె 5 ట్రాలీ బ్యాగ్లు, ఒక హ్యాండ్ బ్యాగ్ తీసుకురాగా వాటిని చెక్ చేయగా ఎలాంటి వస్తువులు దొరకలేదు. అయితే ఆమెను సీక్రెట్ గదిలోకి తీసుకెళ్లి బట్టల్లో చూడగా అధికారులు షాక్ అయ్యారు.

ఆమె వేసుకున్న జాకెట్లో ఒక్కొక్కటీ కిలో బరువు ఉన్న మొత్తం 25 బంగారు కడ్డీలు దొరికాయి. జాకెట్, లెగ్గింగ్స్, మోకాలి క్యాప్, నడుముకు పెట్టుకునే బెల్ట్లో జకియా వార్దక్.. ఆ 25 కిలోల బంగారు కడ్డీలను దాచినట్లు గుర్తించారు. ఈ సంఘటన ఏప్రిల్ 25 వ తేదీన జరగ్గా.. శనివారం రోజున ఆమెను కాన్సుల్ జనరల్ పదవి నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు వెలువరించారు. అయితే ఆఫ్ఘనిస్తాన్ నుంచి కాన్సుల్ జనరల్ పదవి సాధించిన మొట్టమొదటి మహిళ జకియా వార్దక్ కావడం గమనార్హం. పట్టుబడిన ఆ 25 కిలోల బంగారం విలువ మన దేశ కరెన్సీలో సుమారు రూ.18.6 కోట్లు ఉంటుందని కస్టమ్స్ అధికారులు వెల్లడించారు. ఇప్పటివరకు జకియా వార్దక్ భారత్లో ఉన్న ఆఫ్ఘనిస్తాన్ రాయబార కార్యాలయంలో కాన్సుల్ జనరల్గా పనిచేసేది. అయితే ఈ బంగారం స్మగ్లింగ్ ఘటనతో ఆమెపై కేసు పెట్టారు. కానీ జకియా వార్దక్కు ఉన్న అధికారం కారణంగా ఆమెను అరెస్ట్ చేయలేదు. బంగారం పట్టుబడిన సమయంలో జకియా వార్దక్తోపాటు ఆమె కుమారుడు కూడా ఉన్నాడు. అయితే అతని వద్ద ఎలాంటి నిషేధిత వస్తువులు దొరకలేదు. ఇక తనపై వచ్చిన బంగారం అక్రమ రవాణా ఆరోపణలను జకియా వార్దక్ కొట్టిపారేయడం గమనార్హం. ఇలాంటి సమయంలో భారత్ తనకు మద్దతుగా ఉండాలని.. కానీ ఇలా చేయడం తనకు ఆశ్చర్యం కలిగిస్తోందని జకియా వార్దక్ తెలిపారు. ప్రస్తుతం ఆఫ్ఘనిస్తాన్ తాలిబన్ల పాలనలో ఉంది. అయితే జకియా వార్దక్ మాత్రం అంతకుముందు ఉన్న అష్రఫ్ ఘనీ ప్రభుత్వ హయాంలో ముంబైలోని ఆఫ్ఘనిస్తాన్ రాయబార కార్యాలయంలో కాన్సుల్ జనరల్గా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆఫ్ఘనిస్తాన్లో తాలిబన్లు అధికారాన్ని చేజిక్కించుకున్న తర్వాత భారత్లో ఆ దేశ రాయబార కార్యాలయాన్ని మూసివేశారు. అయినప్పటికీ జకియా వార్దక్ అదే పదవిలో కొనసాగారు. ఇక ఆఫ్ఘనిస్తాన్లో తాలిబన్ పరిపాలనను భారత్ ఇంకా గుర్తించనప్పటికీ దౌత్యపరమైన సంబంధాలు మాత్రం కాబూల్ నుంచి జరుగుతునే ఉన్నాయి.

## మాదిగల, బీసీల ఆత్మగౌరవాన్ని
# పరీక్షిస్తున్న రేవంత్ సర్కార్

● రాహుల్ చెబుతున్న సామాజిక న్యాయం రాష్ట్రంలో అమలవడం లేదు, ఓ వర్గానికే పెద్దపీట ● రిజర్వేషన్ల రద్దుపై కాంగ్రెస్ది అసత్య ప్రచారం
● బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: పార్లమెంట్ ఎన్నికల సీట్ల కేటాయింపులో మాదిగలతో పాటు బీసీలకు కాంగ్రెస్ అన్యాయం చేస్తూ సామాజిక న్యాయాన్ని విస్మరిస్తోందని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ మండిపడ్డారు. ఎస్సీలకు కేటాయించాల్సిన మూడు సీట్లలో మాదిగలకు ఎక్కడా అవకాశం ఇవ్వలేదని, అలాగే 55 శాతానికి పైగా ఉన్న బీసీలకు కేవలం మూడుసీట్లనే కాంగ్రెస్ కేటాయించడం బీసీల ఆత్మగౌరవాన్ని పరీక్షించడమేనన్నారు. హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద ఎంఆర్పీఎస్ నిర్వహించిన ధర్నాలో దాసు సురేష్ పాల్గొని మందకృష్ణ మాదిగకు సంఘీభావం తెలిపారు. రిజర్వేషన్లను బీజేపీ ఎత్తేస్తుందని అసత్య ప్రచారాన్ని కాంగ్రెస్ చేస్తోందని, అసలు రిజర్వేషన్లును ఎత్తేసే ఉద్దేశ్యమే ఉంటే ప్రధాని నరేంద్ర మోదీ మహిళా రిజర్వేషన్లు, ఈబీసీ రిజర్వేషన్లు ఎందుకు తెస్తారని ప్రశ్నించారు. నిజానికి కాంగ్రెస్ అధిష్టానం చెబుతున్న సామాజిక న్యాయానికి, రాష్ట్రంలో అమలవుతున్న సామాజిక న్యాయానికి పొంతన లేకుండా ఉందని దాసు సురేష్ ఆవేదన వ్యక్తం చేసారు.

5 శాతం కూడా లేని రెడ్లకు 7 పార్లమెంటు సీట్లు కేటాయించడాన్ని తప్పుపట్టారు. అవుడు అసెంబ్లీ ఎన్నికల్లోనూ, ఇవుడు పార్లమెంట్ ఎన్నికల్లోనూ బీసీలకు సామాజిక న్యాయం ఉల్లంఘన జరిగిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో బీసీలు లేరన్న చందంగా పక్క పార్టీ నుండి ఎంపీ అభ్యర్థులను అరువు తెచ్చుకుని సొంత పార్టీ నేతలకు కూడా అన్యాయం చేసిందని మండిపడ్డారు. ఆఖరుకు కార్పొరేషన్ ఛైర్మన్ల నియామకంలోనూ బీసీలకు అన్యాయమే జరిగిందన్నారు. కేసీఆర్ పై వ్యతిరేకతతో కాంగ్రెస్ ను గెలిపించిన మాదిగలు, బీసీలపై రేవంత్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందన్నారు. రేవంత్ ప్రభుత్వం తీరు ఇలాగే ఉంటే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కు పరాభవం తప్పదని దాసు సురేష్ హెచ్చరించారు.

# మూడోసారి ప్రధాని మోడీయే

● సాహసానికి మారుపేరు పెరిక ● రోషం ఉన్న కులం ● నరేంద్ర మోదీది కూడా చిన్నకులం ● కాని అవకాశం వచ్చింది పాలనలో సత్తా చూపిస్తుంది ● కర్పూర్ ఠాకూర్ ఏలుబడిలో బీహార్ అభివృద్ధి ● తెలివి, పరిపాలన దక్షత, మానవత్వం ఏ కులం సొత్తు కాదు ● జనాభా ఎంత ఉన్నా అందరివాడిగా ఉంటేనే ఎమ్మెల్యే అవుతారు ● పాయల్ శంకర్ అలానే ఎమ్మెల్యే అయ్యారు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సాహసానికి మారుపేరు పెరిక కులం అని, సంఖ్య తక్కువే అయినా ధైర్యం ఎక్కువ. నాయకత్వ లక్షణాలు ఎక్కువగా ఉన్న కులం ఇదేనని మల్కాజ్గిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. శనివారం మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో పెరిక ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజక వర్గానికి నాయకత్వం వహించి మమ్మల్ని గెలిపించాలని కోరుకుంటున్నాను. రాజకీయాలలో కుల, ధన బలాలే ఎక్కువ ప్రభావం చూపిస్తాయనుకుంటారు. కానీ మనం ఆదర్శంగా తీసుకోవలసింది నరేంద్రమోదీనే. ఆయన కులం, ధనంతో నిమిత్తం లేకుండా రాజకీయాలలో దూసుకుపోతున్నారు. ఎప్పుడినుండో పాతుకుపోయి ఉన్న బీజేపీ పార్టీలో చేరి, మొదటి సారి ఎమ్మెల్యే అయిన వెంటనే గుజరాత్కు ముఖ్యమంత్రిగా పదవినలంకరించారు. అలా ఒకసారి కాదు వరుసగా మూడుసార్లు ముఖ్యమంత్రి అయి రికార్డు నెలకొల్పారు. గుజరాత్ను మోదీ అభివృద్ధి చేసిన తీరును చూసిన, పార్టీ అధిష్ఠానం 2014 ఎన్నికలలో ఆయనను ప్రధాని అభ్యర్థిగా ప్రకటించిందన్నారు. గుజరాత్ రోల్ మోడల్లోనే దేశాన్ని అభివృద్ధి చేయాలని కోరింది. అంతవరకూ సంకీర్ణ ప్రభుత్వాలతో నడుస్తున్న కేంద్రప్రభుత్వాన్ని గాడిన పెట్టారు నరేంద్రమోదీ. తనమీద పెట్టిన విశ్వాసాన్ని నిలబెట్టుకుని మొదటిసారి ఎంపీగా ఎన్నిక కాగానే ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రజలకు అలవి కాని హామీలివ్వకుండా, అభివృద్ధిని రుచిచూపిస్తూ 2019లో మరోసారి భారీ మెజారిటీతో బీజేపీని గెలిపించారు. బాధ్యతగా దేశ ప్రజలకు సేవ చేశారు. 40 సంవత్సరాల చరిత్రలో మొదటిసారిగా భారీ మెజారిటీ సాధించింది బీజేపీ పార్టీ.

నేను చేసిన పనులు మీకు నచ్చితేనే ఓట్లు వేయండి అని వినమ్రంగా ప్రజలను అడుగుతున్నారు మోదీ. ఆయనకు ఏమాత్రం పదవీ వ్యామోహం లేదు. కరోనా కాలంలో ప్రపంచమంతా ఆర్థిక మాంద్యంలో కూరుకుపోతే దేశాభివృద్ధికి మూలాలు గ్రామాలలోనే ఉన్నాయని భావించి, గ్రామాలను అభివృద్ధి చేశారు. పదేళ్ల క్రితం 11 వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారతదేశాన్ని ఐదవ ఆర్థిక వ్యవస్థగా ముందుకు తీసుకువచ్చారు. మరొకసారి అవకాశం ఇస్తే ప్రపంచంలోనే మూడవ ఆర్థిక వ్యవస్థగా మార్చి చూపిస్తారనడంలో ఏమాత్రం సందేహం లేదు. ఆయన నిరుపేద కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి కాబట్టి పేదల కష్టాలు తెలిసిన వ్యక్తి. వెనుకబడిన ఓబీసీ కులం నుండి వచ్చిన నరేంద్రమోదీ ప్రధానిగా అయ్యాక పేదల కోసం ఎంతో చేశారు. వారి ఏలుబడిలో దేశం ఎలా అభివృద్ధి చెందుతోందో మీరు చూస్తున్నారు. పెద్ద కులాలలో పుట్టినవారు, ధనవంతుల కుటుంబంలో పుట్టినవారికి పేదల కష్టాలు తెలియదు. పాలకులకు కావలసిన లక్షణం పేదల కష్టాలను అర్థం చేసుకోవాలి. మాది కూడా రాజకీయకుటుంబం కాదన్నారు. కానీ నాకు వచ్చిన అవకాశంతో నేను ఎమ్మెల్యేగా అయ్యాను. నేను అందరిబిడ్డగా అందరి ప్రేమను, విశ్వాసాన్ని పొంది రాజకీయ నాయకునిగా ఎదిగాను. బలహీనమైన బిడ్డ పట్ల తల్లిదండ్రుల ప్రవర్తన ఎలా ఉంటుందో, పేదల పట్ల, అణగారిన కులాల పట్ల నాయకుల ప్రవర్తన అలా ఉండాలి. మన కులాలను, మన జాతులను మనం గౌరవించుకోవాలి, ప్రేమించుకోవాలి. నేను మీకు ఇక్కడ కమ్యూనిటీకి హామీ ఇస్తున్నాను. ఎంపీగా గెలుపొందాక ఈ నియోజక వర్గానికి, మన సమాజానికి కావలసిన సదుపాయాలను అందజేస్తామని మాట ఇస్తున్నాను. శుభం కన్వెన్షన్ నాగోల్ లో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మద్దా లింగయ్య, ఎమ్మెల్యే పాయల్ శంకర్, కందుల సంధ్యారాణి, గటిక విజయ్ కుమార్, దాసరి మల్లేశం, విజయ్ భాస్కర్, పరమేశ్, కల్నల్ శ్రీనివాస్, శ్రీరామ్ దయానంద్, దాసరి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలంతా బిజెపి వైపే




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: పార్లమెంట్ కి ఎన్నికల్లో అధిక శాతం మహిళలు భారతీయ జనతా పార్టీ వైపే ఓట్లు వేస్తారని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు నళిని అన్నారు శనివారం చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో నిర్వహించిన మహిళ సమర్థ శక్తి సమ్మేళనం కార్యక్రమం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జాతీయ మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు నళిని మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం పనిచేసే పార్టీ భారతీయ జనతా పార్టీ అని ఈ సందర్భంగా తెలిపారు. మహిళ అభ్యున్నతికి సంక్షేమం కోసం ఎన్డీఏ ప్రభుత్వం భారత ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో బేటి పడావో బేటి బచావో, ఆడపిల్ల పుడితే ఇన్సూరెన్స్, నిరుపేదలకు రేషన్ బియ్యం లాంటి పథకాలతో పాటు ఎన్నో సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం హిందీ ప్రభుత్వం లక్షలాది కోట్ల రూపాయల నిధులు మంజూరు అభివృద్ధి చేసిందన్నారు. జాతీయస్థాయిలో సైతం మహిళల కోసం ఎన్నో కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. స్త్రీ లేనిది, సమాజంలో మరేమీ లేదని, ఎన్నో రంగాల్లో ముందుకు వెళుతున్న స్త్రీ మూర్తి రాజకీయంగా రాణించాలని అన్నారు. తెలంగాణలో సైతం ప్రత్యేకించి చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో మహిళా శక్తి ముందుకు వచ్చి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని కోరారు.

## కిరణ్ కుమార్ రెడ్డికి ఓటేస్తే తనకు వేసినట్లేనని నాకు ఓటు వేసినట్లే

● కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే కష్టసుఖాల్లో తోడుగా ఉంటామన్న కోమటిరెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భువనగిరి లోక్ సభ నియోజకవర్గం నుంచి తమ్ముడు చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని... కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాటగా చెబుతున్నాను... మునుగోడును అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం మునుగోడు నియోజకవర్గంలో కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కిరణ్ కుమార్ రెడ్డికి ఓటేస్తే తనకు వేసినట్లే అన్నారు. తాను తమ్ముడిని (చామల కిరణ్ కుమార్ రెడ్డి) వెంటబెట్టుకొని మీ కష్టసుఖాల్లో అన్నదమ్ముల్లా మీకు అండగా ఉంటామని తెలిపారు. మునుగోడును అభివృద్ధి చేసే బాధ్యతను తీసుకుంటామన్నారు. మునుగోడులో రోడ్లు, ఇళ్లు, ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, జూనియర్ కాలేజీ, బస్టాండ్... ఇలా ప్రతి ఒక్కటి చేసే బాధ్యత తనదేనని మీకు మాట ఇస్తున్నానని ప్రమాణం చేస్తున్నానన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని గుర్తుంచుకోవాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడే తాను మునుగోడు కోసం కొట్లాడానన్నారు.

# రేవంత్ రెడ్డివి ఊసరవెల్లి మాటలు

● ఊసరవెల్లి రంగులు మార్చినట్లు రేవంత్ రెడ్డి తారీఖులు మారుస్తున్నారు ● డిసెంబర్ 9 లోపు రుణమాఫీ అని, మొదట చెప్పి ● ఇప్పుడు దేవుళ్ల మీద ఒట్లు వేస్తున్నాడని ఎద్దేవా ● 33 జిల్లాలను కొనసాగించకుంటే ఉద్యమిస్తామని కేటీఆర్ హెచ్చరిక ● రేవంత్ దిక్కుమాలిన రాజకీయాలు బంద్ చేయాలి : కేటీఆర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఊసరవెల్లి రంగులు మార్చినట్లు రేవంత్ రెడ్డి తారీఖులు మారుస్తున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పనితీరు పిచ్చోడి చేతిలో రాయిలా ఉందన్నారు. ఈ నాలుగున్నర నెలల కాలంలో చిల్లర మాటలు.. ఉద్దెర పనులు తప్ప చేసిందేమీ లేదన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... రుణమాఫీ డిసెంబర్ 9వ తేదీలోపు అన్నారని ఇప్పుడేమో దేవుళ్ల మీద ఒట్లు వేస్తూ రోజుకో తేదీ అంటున్నాడని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి నిన్న సిరిసిల్లకు వచ్చినప్పుడు నాలుగు మంచి మాటలు చెబుతాడని భావించానని కానీ నాలుగున్నర నెలలుగా మాట్లాడిన చిల్లర మాటలు, ఉద్దెర పనులు తప్ప చేసిందేమీ లేదు... మాట్లాడిందేమీ లేదన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పది జిల్లాలుగా ఉన్న తెలంగాణను 33 జిల్లాలుగా చేశారని, కొన్ని జిల్లాలకు మహానుభావుల పేర్లు పెట్టామని గుర్తు చేశారు. కానీ రేవంత్ రెడ్డి కొన్ని కొత్త జిల్లాలను తీసేస్తామని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార వికేంద్రీకరణ తర్వాత ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందాయన్నారు. కొత్త జిల్లాలను కొనసాగించకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ ప్రాంతంలో 3వేల కోట్ల ఆర్డర్ల చీరలు ఇచ్చి చేనేతల బతుకులను కేసీఆర్ నిలబెట్టారని, కానీ ఇప్పుడు వారు ఆర్డర్లు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే నివాళులర్పించకుండా రేవంత్ రెడ్డి అవమానపరిచారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి తాను చేసిన తప్పులకు లెంపలు వేసుకోవాలన్నారు. పిచ్చివాగుడు కట్టిపెట్టి నేతన్నలకు ఆర్డర్లివ్వాలని డిమాండ్ చేశారు.

# మెతుకు సీమలో గెలుపు ఎవరిదో?



## మోడీ, హిందుత్వంపైనే బిజెపి ఫోకస్

మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో జరుగుతున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ప్రధానంగా భారత ప్రధాని మోడీ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు హిందుత్వంపై ఫోకస్ పెట్టింది. ఇటీవల అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్టాపన తోపాటు ఎన్డీఏ హాయంలో రాష్ట్రానికి ఇచ్చిన నిధులపై ప్రధానంగా ఫోకస్ పెట్టారు. మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్ ఎన్నికల ప్రచారానికి జాతీయ నేతలు కేంద్ర మంత్రులు సైతం హాజరయ్యారు. భారతీయ జనతా పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా ఎం రఘునందన్ రావు ను బిజెపి అధిష్టానం ఖరారు చేసింది. ఎం. రఘునందన్ రావు దుబ్బాక ఎమ్మెల్యేగా బై ఎలక్షన్ లో పోటీ చేసి విజయం సాధించి ప్రత్యర్థి టిఆర్ఎస్ ను కునుకు లేకుండా చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలైనప్పటికీ రఘునందన్ రావు జర్నలిస్టుగా న్యాయవాదిగా ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు కావడంతో ఎందరో పోటీలో ఉన్నప్పటికీ మెదక్ అభ్యర్థిగా ఖరారు చేసింది అధిష్టానం. రఘునందన్ రావు సైతం తన ప్రచారంలో ఇటు కాంగ్రెస్ ను అటు భారత రాష్ట్ర సమితిని ఎండగడుతూ ముందుకు సాగుతున్నారు. మోడీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు హిందుత్వ నినాదం, యువతను ఆకర్షించే విధంగా ఆయన చేసే ఉపన్యాసాలు అందరిని ఆకట్టుకుంటున్నాయి దీంతో మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్ భారతీయ జనతా పార్టీ దూసుకెల్లడంతో ఈ నియోజకవర్గంలో త్రిముఖ పోరు నెలకొంది.

## ఇందిరాగాంధీ సెంటిమెంట్‌తో కాంగ్రెస్



పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్ లో త్రిముఖ పోరు నెలకొంది. ఒకప్పుడు మెదక్ పార్లమెంట్ నుండి దివంగత భారత ప్రధాని ఇందిరాగాంధీ ప్రాతినిధ్యం వహించిన ప్రాంతం కావడంతో కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనైనా గెలుపొందాలని యోచిస్తుంది. ఇందులో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్ లోని సిద్దిపేటలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ మెదక్ పార్లమెంట్ సభ్యులుగా గెలుపొంది దేశ ప్రధానిగా మెదక్ న అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థిగా నీళ్ల మధు ముదిరాజ్ ను ఖరారు చేసింది కాంగ్రెస్ పార్టీ అధిష్టానం. బిజెపి, కాంగ్రెస్ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులను ఖరారు చేయడం ముదిరాజ్ బీసీ బలమైన సామాజిక వర్గానికి చెందిన నీలం మధు ముదిరాజ్ కారణంగా మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపొందే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి. గత 25 సంవత్సరాలుగా మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్ భారతీయ జనతా పార్టీ ఆ తదుపరి టిఆర్ఎస్ పార్టీలకు చెందిన అభ్యర్థులే గెలుపొందుతూ వస్తున్నారు. తాజాగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఆ తర్వాత జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల హామీలతోనే ముందుకు సాగుతోంది.

## పట్టు నిలువుకునేందుకు బిఆర్ఎస్ ప్రయత్నం

మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో దూకుడు మీద ఉండడానికి ప్రయత్నిస్తోంది భారత రాష్ట్ర సమితి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రమే ఏకైక ఎజెండాగా ఆవిర్భవించిన టిఆర్ఎస్ అధినేత సొంత జిల్లాతో పాటు నియోజకవర్గం కావడంతో ఆ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్ లోని ఒక్క మెదక్ అసెంబ్లీ సెగ్మెంట్ మినహాయిస్తే సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్, నర్సాపూర్, సంగారెడ్డి, పటాన్ చెరువు నియోజకవర్గాలు బిఆర్ఎస్ ఖాతాలోనే ఉన్నాయి.
దీంతో ఆ పార్టీ గెలువు పూర్తి విశ్వాసంతో ఉంది. భారత రాష్ట్ర సమితి మెదక్ పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థిగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి వెంకటరామిరెడ్డిని ఖరారు చేసింది. దీంతో ఆయన గెలువు కోసం సీఎం పార్టీ అధినేత కేసిఆర్ ట్రబుల్ షూటర్ గా పేరుందిన సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు తమ భుజస్కందాలపై వేసుకొని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.



అయితే వెంకటరామిరెడ్డి సిద్దిపేట కలెక్టర్గా పనిచేసిన హయంలో ఎన్నో ఆరోపణలు ప్రతిపక్షాల నుండి ఎదుర్కోవడం ఒక విషయమైతే ఆయన రాజకీయ సమావేశానికి హాజరైన 106 మంది ఉద్యోగులు సస్పెన్షన్ కు గురయ్యారు. అయినప్పటికీ సెంటిమెంటు రగలిస్తూ కెసిఆర్ ఎట్టి పరిస్థితుల్లోనైనా ఈ నియోజకవర్గాన్ని గెలిపించుకోవాలన్న పట్టుదలతో ఉన్నారు.

# జహీరాబాద్ వీరుడెవరో?



జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందే దిశగా దూసుకెళ్తోంది. సురేష్ కుమార్ షెట్కార్ ను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించింది. గతంలో రెండుసార్లు పార్లమెంట్ సభ్యునిగా పనిచేసిన సురేష్ కుమార్ శెట్కార్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేశారని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యునిగా తనను గెలిపించాలని ప్రచారంలో దూసుకెళ్తున్నారు.
అంతేగాక ఉమ్మడి మెదక్ జిల్లాలో అభివృద్ధి చేసిన ఘనత జహీరాబాద్ ప్రాంతంలోని సింగూర్, మంజీరా ఇలాంటి ప్రాజెక్టులు నిర్మించింది కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనేనని తనను గెలిపిస్తే భవిష్యత్తులో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ముందుకు వెళ్తున్నారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో జరిగిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ఆరు గ్యారెంటీ ల హామీలతో ముందుకు వెళ్తున్న పరిస్థితుల్లో పార్లమెంట్ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పార్టీ అధినేతలు కోరుతున్నారు.
6 గ్యారంటీల హామీలతోనే తెలంగాణ రాష్ట్ర ప్రజల బతుకు మారుతుందని ఈ ఎన్నికల్లో దేశంలో సైతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చేసి ప్రజలకు అండగా ఉంటుందని ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కర్ ప్రచారంలో దూసుకెళ్తున్నారు.

జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నుండి భారత రాష్ట్ర సమితి అభ్యర్థిని గెలిపించాలని ఆ పార్టీ ఉద్యమ నినాదాన్ని ఎంచుకుంది. టిఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీగా ఉన్న బీబీ పాటిల్ భారతీయ జనతా పార్టీలో చేరడంతో ఉద్యమ నాయకునిగా ఉన్న గాలి అనిల్ కుమార్ ను బిఆర్ఎస్ పార్లమెంట్ సెగ్మెంట్ అభ్యర్థిగా ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రం కోసమే టిఆర్ఎస్ ఆవిర్భవించిందని పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలిపించకపోతే ఇబ్బందులు తలెత్తాయన ఆ పార్టీ ప్రచారం చేస్తుంది. గత ఎన్నికల్లో పార్టీ బ్యానర్ పైనే అభ్యర్థి గెలిచాడని ఈ ఎన్నికల్లో సైతం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పార్టీగా విఆర్ఎస్ అభ్యర్థిగా తనకు ఓటు వేయాలని గాలి అనిల్ కుమార్ ప్రచారం చేస్తున్నారు. అంతేగాక జహీరాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ లో కామారెడ్డిలో బిజెపి ఎమ్మెల్యే గెలుపొందగా, ఎల్లారెడ్డిలో కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలుపొందగా మిగిలిన ఐదు స్థానాలు బిఆర్ఎస్ వైపే ఉన్నాయని తన గెలువు తథ్యమని బిఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ధీమాలో ఉన్నారు.





జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లో గెలువులో ప్రధాన రాజకీయ పార్టీలు ఎవరికి వారు ప్రయత్నిస్తూనే ఉన్నారు. జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నుండి రెండు సార్లు టిఆర్ఎస్ నుండి ఎంపీగా గెలుపొందిన బివి పాటిల్ భారతీయ జనతా పార్టీలో చేరారు.
దీంతో ఈ నియోజకవర్గంలో పోటీ రసవత్తరంగా మారింది. జహీరాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ లో జహీరాబాద్, ఆందోల్, నారాయణఖేడ్, జుక్కల్, ఎల్లారెడ్డి, కామారెడ్డి నియోజకవర్గాలు వస్తాయి. మెజారిటీ స్థానాలు ఈ పార్లమెంట్ సెగ్మెంట్ లో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ రాష్ట్రంలో అధికారం కోల్పోవడంతో సమీకరణాలు మారుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలతో పాటు హిందూత్వ నినాదం ఈ నియోజకవర్గంలో అత్యధిక ఓట్లు బీసీలు ఉండడంతో ప్రధానంగా బిజెపి బీసీ ఓటర్ల పై ఫోకస్ పెట్టింది.
ఈ నియోజకవర్గంలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని మోడీ హాజరై భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బివి పాటిల్ ను గెలిపించాలని కోరారు. దీంతో భారతీయ జనతా పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం వెల్లివిరిసింది. అంతేగాక బిజెపి గెలుపొందుతుందని ఆశలో ఉన్నారు.

# చేవెళ్లలో షేర్ ఖాన్ ఎవరో

## మోడీ, హిందుత్వ నినాదంతో బిజెపి



దేశం కోసం ధర్మం కోసం పని చేస్తున్న భారతీయ జనతా పార్టీ పనిచేస్తుందంటూ భారతీయ జనతా పార్టీ ముందుకు వెళుతుంది. 2014 సార్వత్రిక ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం నుండి టిఆర్ఎస్ ఎంపీగా ఎన్నికయ్యారు. ఆ తదుపరి టీఆర్ఎస్ కు రాజీనామా చేసి బిజెపిలో చేరారు.
కొండా విశ్వేశ్వర్ రెడ్డికి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా అవకాశం కల్పించడంతో పోటీ చేస్తున్నారు. తాను గతంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యునిగా నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి చేశానని ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రచారంలో దూసుకెళ్తున్నారు. దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చేది ఎన్డీఏ ప్రభుత్వమేనని ప్రధాని మోడీ కావడం ఖాయమని ప్రచారంలో ముందుకెళ్తున్నారు.
తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం లక్షలాది కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని బిజెపి అగ్ర నాయకులు ప్రచారంలో చెబుతున్నారు. బిజెపి గెలువుతోనే దేశం రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందుతుంది అన్న ప్రచారంలో దూసుకెళ్తోంది కమలం పార్టీ.

## ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్



చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో త్రిముఖ పోటీ నెలకొంది. ఇద్దరు సెట్టింగ్ ఎంపీలు జాతీయ పార్టీల తరవున పోటీ పడుతుండగా భారత రాష్ట్ర సమితి వ్యూహాత్మకంగా బీసీ అభ్యర్థిని బరిలోకి దింపడంతో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పోటీ రసవత్తరంగా మారింది. చేవెళ్ల పార్లమెంట్ సభ్యునిగా ఉన్న రంజిత్ రెడ్డి కాంగ్రెస్ లో చేరి అభ్యర్థిగా మారడంతో ఈ నియోజకవర్గ పోటీ నువ్వా నేనా అన్నట్లు మారింది. చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా రంజిత్ రెడ్డి ని పార్టీ అధిష్టానం బరిలోకి దింపింది. ఇటీవల కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ఉత్సాహంతో ముందుకు వెళ్తుంది. ఆరు గ్యారెంటీల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో సైతం గెలిపిస్తే దేశంలో అధికారంలోకి వచ్చి రాష్ట్ర అభివృద్ధికి పూర్తి సహకారం అందించడం జరుగుతుందని, ప్రచారంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇస్తున్నారు. ఆరు గ్యారెంటీ హామీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కే గ్యాస్ సిలిండర్, ఉచితంగా 200 యూనిట్ల కరెంటు, ఐదు లక్షల రాజు ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంచడం, ఇందిరమ్మ ఇళ్లకు ఐదు లక్షల రూపాయల గ్యారెంటీ లు అమలు చేసిందని ప్రచారంలో దూసుకు వెళ్తున్నారు. మరోవైపు సిట్టింగ్ ఎంపీగా ఉన్న రంజిత్ రెడ్డి తనకు ఓట్లు వేసి వేస్తారు, తన గెలువు తథ్యమనే ధీమాలో ఉన్నారు.

## ఉద్యమ ఎజెండా బీసీ కార్డుతో బిఆర్ఎస్



చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి ఉద్యమ ప్రస్థానాన్ని గుర్తుచేస్తూ బీసీ కార్డుతో ప్రచారంలో దూసుకెళ్తోంది. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ లోకి వెళ్లడం, ఆ తదుపరి బీఆర్ఎస్ తరవున గెలుపొందిన రంజిత్ రెడ్డి కాంగ్రెస్ లోకి వెళ్లడం తో ఉద్యమ పార్టీ అయిన బి ఆర్ ఎస్ కొత్త అంశాన్ని ఎంచుకొని బీసీ అభ్యర్థిని బరిలోకి దింపింది. ఇందులో భాగంగా బిఆర్ఎస్ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్సీ బీసీల కోసమే రాజకీయ పార్టీ అని మన పార్టీని స్థాపించిన కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను అభ్యర్థిగా ఖరారు చేసింది. దీంతో కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ బీసీ ఓట్లను తన వైపు తిప్పుకునే విధంగా ప్రచారంలో దూసుకెళ్తున్నారు. పనిలో పనిగా బిఆర్ఐ అధినేత మాజీ సీఎం కేసీఆర్ చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల ప్రచార సభలో కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి, బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి లను పార్టీలు మారే నేతలంటూ విమర్శించారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలోకి రానప్పటికీ పార్లమెంట్ ఎన్నికల్లో నైనా ఎంపీలను గెలిపించుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటామని స్పష్టం చేశారు. ఇద్దరూ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులు కావడం చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ లో అత్యధిక శాతం ఓటర్లు గల బీసీ ఎస్సీ, ఎస్టీలు తమవైపే ఓట్లు వేస్తారు అన్న నమ్మకంతో బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ప్రచారంలో ముందుకు వెళ్తున్నారు.

విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో 9391618181



# ఆ తప్పిదంతోనే గెలిచే మ్యాచ్‌లో ఓడాం!

బ్యాటింగ్ వైఫల్యంతోనే సునాయసంగా గెలవాల్సిన మ్యాచ్‌లో ఓటమిపాలయ్యామని ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా అన్నాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో భాగంగా కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్)తో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ 24 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్ అనంతరం తమ పరాజయం స్పందించిన హార్దిక్ పాండ్యా.. భాగస్వామ్యాలు నమోదు చేయకపోవడం తమ విజయవకాశాలు దెబ్బతీసిందన్నాడు. 'బ్యాటింగ్ వైఫల్యంతోనే ఓటమిపాలయ్యాం. భాగస్వామ్యాలు నమోదు చేయకపోవడంతో పాటు వరుసగా వికెట్లు కోల్పోయాం. టీ20 క్రికెట్‌లో పార్ట్‌నర్‌షిప్స్ రాకుంటే గెలవడం కష్టం.
చాలా ప్రశ్నలు ఉన్నాయి. కానీ వాటికి తర్వాత సమాధానం చెబుతా. ఇప్పుడు ఇక్కడ మాట్లాడలేను. ఈ మ్యాచ్‌లో మా బౌలర్లు అద్భుత ప్రదర్శన కనబర్చారు. ఫస్ట్ ఇన్నింగ్స్ తర్వాత వికెట్ మరింత మెరుగైంది. డ్యూ వచ్చింది. మా తప్పిదాలపై విశ్లేషించుకుంటాం. మరింత మెరుగ్గా తిరిగి వస్తాం. ప్రతికూల ఫలితాలు ఎదురైనా పోరాడుతూనే ఉండాలని నాకు నేను చెప్పుకుంటా. పోరాటాన్ని విడిచిపెట్టి పారిపోవద్దు. కఠినమైన రోజులు గడపవచ్చు. కానీ మంచి రోజులు కూడా వస్తాయి. ఈ ఓటములు సవాల్‌గా ఉంటాయి. కానీ ఈ సవాళ్లే మిమ్మల్ని మెరుగుపరుస్తాయి.'అని హార్దిక్ పాండ్యా చెప్పుకొచ్చాడు.
ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన కేకేఆర్ 19.5 ఓవర్లలో 169 పరుగులకు ఆలౌటైంది. వెంకటేశ్ అయ్యర్(52 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లతో 70) హాఫ్ సెంచరీతో రాణించగా.. మనీష్ పాండే(31 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 42) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ముంబై బౌలర్లలో నువాన్ తుషారా, జస్‌ప్రీత్ బుమ్రా మూడేసి వికెట్లు తీయగా.. హార్దిక్ పాండ్యా రెండు వికెట్లు పడగొట్టాడు. పియూష్ చావ్లాకు ఓ వికెట్ దక్కింది.



## అరుదైన రికార్డుకు అతి చేరువలో

# కింగ్ కోహ్లీ

ఐపీఎల్ 2024 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు లైఫ్ అండ్ డెత్ గేమ్‌ను ఆడబోతోంది. _న హోమ్ పిచ్‌పై గుజరాత్ టైటాన్స్‌ను ఎదుర్కొనబోతోంది. ఈ సాయంత్రం 7:30 గంటలకు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగనుంది.
ఈ మ్యాచ్‌లో గెలిస్తేనే అటు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు గానీ, గుజరాత్ టైటాన్స్ గానీ ప్లేఆఫ్స్ రేసులో నిలవగలుగుతాయి. ఏ జట్టు ఓడిపోయినా ఇబ్బందులను ఎదుర్కొన తప్పదు. ప్రత్యేకించి- ఆర్సీబీకి అత్యంత కీలకమైన గేమ్ ఇది. ఇందులో ఓడిపోతే మాత్రం ముంబై ఇండియన్స్ తరహాలో ఇంటిదారి పట్టక తప్పదు.
ఇప్పటివరకు 10 మ్యాచ్‌లను ఆడాయి ఈ రెండు జట్లు. ఆర్సీబీ గెలిచింది మూడింట్లోనే. ఏడు మ్యాచ్‌లల్లో ఓడింది. ప్రస్తుతం ఆరు పాయింట్లతో పాయింట్ల పట్టికలో పదో స్థానంలో ఉంది టీమ్. ఇందులో గెలిస్తే ఎనిమిది పాయింట్లతో ప్లేఆఫ్స్ ఆశలను కొంత వరకు సజీవంగా ఉంచుకోగలుగుతుంది. ఆ తరువాత పంజాబ్ కింగ్స్, ఢిల్లీ కేపిటల్స్, చెన్నై సూపర్ కింగ్స్‌లల్లో గెలిస్తే నాకౌట్స్‌కు చేరుకోవడానికి అవకాశం ఉంటుంది.
ఈ మ్యాచ్‌లో భారీ స్కోర్‌తో గెలవాలీ అంటే ఫాఫ్ డుప్లెసిస్, విరాట్ కోహ్లీ, గ్లెన్ మ్యాక్స్‌వెల్, రజత్ పటిదార్, కామెరాన్ గ్రీన్, విల్ జాక్స్, దినేష్ కార్తీక్ బ్యాటింగ్‌లో చెలరేగాల్సి ఉంటుంది. భారీ స్కోర్ చేయగలిగితే గానీ గుజరాత్ టైటాన్స్ గండాన్ని గట్టెక్కడం దాదావుగా అసాధ్యమౌతుంది.
గుజరాత్ టైటాన్స్‌పై విరాట్ కోహ్లీకి మంచి ట్రాక్ రికార్డే ఉంది. ఇప్పటివరకు గుజరాత్‌పై నాలుగు ఇన్నింగ్స్ ఆడిన కోహ్లీ 302 పరుగులు చేశాడు. ఇందులో ఓ సెంచరీ, మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 151 బ్యాటింగ్ యావరేజ్. 142 స్ట్రైక్ రేట్‌ను అందుకున్నాడు కోహ్లీ. అదే దూకుడుతో ఆడాడంటే ఆర్సీబీ గండం గట్టెక్కినట్టే.
అదే సమయంలో బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో 3,000 ఐపీఎల్ పరుగులకు చాలా దగ్గరగా ఉన్నాడు కోహ్లీ. ఇంకో 76 పరుగుల చేయగలిగితే ఈ రికార్డును అందుకోగలుగుతాడు. ఒకే స్టేడియంలో ఇన్నేసి పరుగులు చేసిన ప్లేయర్ మరొకరు లేరు.

## ధోనీకి తండ్రి స్థానాన్ని ఇచ్చిన

# ఐపీఎల్ స్టార్



మతీషా పతిరాన.. బౌలింగ్ సంచలనం. శ్రీలంకకు చెందిన ఈ యంగ్ పేస్ బౌలర్.. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున సత్తా చాటుతున్నాడు. లెజెండరీ బౌలర్ లసిత్ మలింగను గుర్తు చేసేలా బంతులను సంధించే ఈ యువ బౌలర్.. సీఎస్‌కే బౌలింగ్ డిపార్ట్‌మెంట్‌లో కీలకంగా ఎదుగుతున్నాడు. చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్, వికెట్ కీపర్ బ్యాటర్ మహేంద్ర సింగ్ ధోనీని ఆకాశానికెత్తేశాడు. ధోనీ వల్ల చాలా నేర్చుకున్నానని పేర్కొన్నాడు. ఆయనతో డ్రెస్సింగ్ రూమ్ పంచుకోవడం తన అదృష్టంగా అభివర్ణించాడు. తన కెరీర్‌ను తీర్చిదిద్దుతున్నాడని, తండ్రి పాత్రను పోషిస్తోన్నాడని కితాబిచ్చాడు.
క్రికెట్‌లో తన ఎదుగుదలకు ధోనీ ఎంతగానో సహకరిస్తోన్నాడని, అపారమైన క్రికెట్ ఆడిన అనుభవం ఉన్నందున విలువైన సూచనలు, సలహాలు ఇస్తూ ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తోన్నాడని అన్నాడు. తన పట్ల ఎంతో ఆప్యాయతను చూపుతున్నాడని, ఓ తండ్రిలా మార్గదర్శకం చేస్తోన్నాడని చెప్పాడు.
ఇంట్లో తండ్రి తనతో ఎలా వ్యవహరిస్తారో.. జట్టులో ధోనీ తన పట్ల అంతే కేర్ తీసుకుంటాడని మతీషా పతిరానా పేర్కొన్నాడు. ఆన్ ఫీల్డ్, ఆఫ్ ఫీల్డ్‌లో ధోనీ ఇచ్చే చిన్న చిన్న సలహాలు సైతం తనకు ఎంతో ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తాయని, వాటి వల్ల తాను క్రికెట్‌లో పరిణతి సాధించానని వివరించాడు.
వచ్చే సీజన్‌లో కూడా ధోనీ ఐపీఎల్ మ్యాచ్‌లను ఆడాలని తాను బలంగా కోరుకుంటోన్నానని మతీషా చెప్పాడు. తనలాంటి యంగ్ క్రికెటర్ల కోసమైనా ధోనీ ఐపీఎల్ 2025 ఖచ్చితంగా ఆడాలని రిక్వెస్ట్ చేశాడు. ప్రతి యంగ్ క్రికెటర్‌కూ ధోనీ ఓ పాఠం లాంటివాడని, ఆయన నుంచి స్ఫూర్తిని పొందుతున్నామని వ్యాఖ్యానించాడు.

# అందుకే రింకూకు టీ20 ప్రపంచ కప్ జట్టులో చోటు దక్కలేదు



రాబోయే టీ20 ప్రపంచకప్ కోసం మంగళవారం (ఏప్రిల్ 30) బీసీసీఐ ప్రకటించిన 15 మంది సభ్యులతో కూడిన తుది జట్టులో యువ బ్యాటర్ రింకూ సింగ్కు చోటు దక్కని విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పటికే చాలా మంది మాజీ క్రికెటర్లు రింకూకు టీమిండియాలో చోటు కల్పించి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. పొట్టి ఫార్మాట్కు అతని బ్యాటింగ్ శైలి సరిగ్గా సరిపోతుందని, ఇప్పటికే భారత్కు ప్రాతినిధ్యం వహించి ఈ విషయాన్ని రుజువు చేశాడనేది వారి వాదన. తాజాగా భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ కూడా టీ20 ప్రపంచకప్కు జట్టు ఎంపికపై మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా రింకూ విషయమై కూడా ఆయన మాట్లాడారు.
మీడియాతో దాదా మాట్లాడుతూ.. జట్టులో స్పిన్నర్ కావాలనుకోవడంతోనే రింకూ సింగ్కు చోటు దక్కలేదు. అతనికి ఇంకా చాలా కెరీర్ ఉంది. టీమిండియా తరఫున ఇంకా చాలా క్రికెట్ ఆడాల్సి ఉంది. ఈ నిర్ణయంపై అతడు నిరుత్సాహపడకూడదని భావిస్తున్నా. ఇక జట్టు ఎంపిక చేయడంలో సెలక్టర్లు, కెప్టెన్ రోహిత్ శర్మ అద్భుతంగా పని చేశారు. నేను చూసిన అత్యుత్తమ జట్లలో ఇది ఒకటి అని గంగూలీ చెప్పుకొచ్చాడు.
ఇక జూన్ 2వ తేదీ నుంచి ఈ ఐసీసీ టోర్నీకి తెరలేవనుంది. జూన్ 29న జరిగే ఫైనల్ మ్యాచ్తో టోర్నీ ముగుస్తుంది. అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నీలో మొత్తం 20 జట్లు, ఐదు గ్రూపులుగా విడిపోయి తలపడనున్నాయి. గ్రూప్-ఏలో టీమిండియాతో పాటు కెనడా, పాకిస్థాన్, యూఎస్ఏ, ఐర్లాండ్ ఉన్నాయి. జూన్ 5వ తారీఖున ఐర్లాండ్తో భారత్ తొలి మ్యాచ్ ఆడనుంది. ఇక టోర్నీలోనే హైఓల్టేజీ మ్యాచ్ అయిన భారత్, పాకిస్థాన్ పోరుకు న్యూయార్క్ వేదిక కానుంది. జూన్ 9వ తేదీన ఈ మ్యాచ్ జరగనుంది.
టీ20 వరల్డ్కప్ 2024 కోసం భారత జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్ (కీపర్), సంజు శాంసన్ (కీపర్), శివమ్ దూబే, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్, అర్ష దీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, మొహమ్మద్ సిరాజ్.
రిజర్వ్ ఆటగాళ్లు: శుభమాన్ గిల్,
రింకూ సింగ్, ఖలీల్ అహ్మద్, అవేష్ ఖాన్.
టీ 20 ప్రపంచకప్లో భారత్ షెడ్యూల్ ఇదే
భారత్ వర్సెస్ ఐర్లాండ్ – జూన్ 5 (న్యూయార్క్)
భారత్ వర్సెస్ పాకిస్థాన్ – జూన్ 9 ( న్యూయార్క్)
భారత్ వర్సెస్ యూఎస్ఏ – జూన్ 12 (న్యూయార్క్)
భారత్ వర్సెస్ కెనడా – జూన్ 15 (ఫ్లోరిడా)

## అందరి కంటే ముందే

# అస్సాం ట్రైన్ ఎక్కేశారు..!!



ఐపీఎల్ 2024 సీజన్లో వరుస పరాజయాలతో ముంబై ఇండియన్స్ కుదేల్ అవుతోంది. తన స్థాయికి తగ్గ ఆటతీరును ప్రదర్శించట్లేదీ మోస్ట్ సక్సెస్‌ఫుల్ టీమ్. గెలిచి తీరాల్సిన మ్యాచ్‌లన్నింట్లోనూ చతికిలపడుతూ వస్తోంది. ఫలితంగా ప్లేఆఫ్స్ చేరే అవకాశాలను చేతులారా మట్టిపాలు చేసుకుంది.
ఇప్పటివరకు ఆడిన 11 మ్యాచ్‌లల్లో ఓడినవే ఎక్కువ. మూడింట్లో గెలిచింది. ఎనిమిది మ్యాచ్‌లల్లో ఘోర పరాజయాన్ని చవి చూసింది. ప్రస్తుతం ఆ జట్టు ఖాతాలో ఉన్నవి ఆరు పాయింట్లే. పాయింట్ల పట్టికలో తొమ్మిదో స్థానంలో నిలిచింది. ఆ జట్టుకు ఉన్న ప్లేఆఫ్స్ అవకాశాలు దాదావు జీరో.
తన చివరి నాలుగు మ్యాచ్‌లల్లోనూ ఓడింది ముంబై ఇండియన్స్. రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ కేపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్.. తాజాగా కోల్‌కత నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లల్లో పరాజయం పాలైంది. కిందటి నెల 18వ తేదీన చివరిసారిగా మ్యాచ్ గెలిచింది హార్దిక్ సేన. ఆ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌ను ఓడించింది. అంతే- అప్పటి నుంచి గెలుపు రుచి చూడట్లేదు.
ప్రస్తుతం ముంబై ఇండియన్స్ చేతిలో ఇంకో మూడు మ్యాచ్‌లు మాత్రమే మిగిలాయి. తొలుత సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో ఆడాల్సి ఉంది. అనంతరం కోల్‌కత నైట్‌రైడర్స్, లక్నో సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్‌లు ఉన్నాయి. ఈ మూడుకు మూడు గెలిచినా 12 పాయింట్ల వద్దే నిలిచిపోతుందా జట్టు ప్రస్థానం. ఈ మూడింటినీ భారీ రన్‌రేట్‌తో గెలిచినప్పటికీ- ఇతర జట్ల గెలుపోటములు, నెట్ రన్‌రేట్ మీద ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్స్ అవకాశాలు ఆధారపడి ఉంటాయి. ఇప్పుడున్న ఫామ్‌ను బట్టి చూస్తే- ముంబై ఇండియన్స్‌తో చివరి మూడు మ్యాచ్‌లల్లో తలపడే జట్లు బలమైనవే. టాప్ గేర్‌లో ఉన్నవే. పైగా లక్నో సూపర్ జెయింట్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్.. ఇప్పటికే 12 పాయింట్లను తమ ఖాతాలో వేసుకున్నాయి.

# ప్లేఆఫ్స్‌కు చేరువైన వేళ.. చెన్నై సూపర్ కింగ్స్‌కు బిగ్ షాక్



ఐపీఎల్ 2024.. ప్లేఆఫ్స్ దశకు సమీపించింది. ఢిల్లీ కేపిటల్స్, ముంబై ఇండియన్స్ 11.. మిగిలిన అన్ని జట్లు కూడా పదేసి చొప్పున మ్యాచ్‌లు ఆడేశాయి. నేడు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్ తమ 11వ మ్యాచ్ ఆడనున్నాయి. ఈ మ్యాచ్ గెలుపోటములు ఈ రెండింటి ప్లేఆఫ్స్ అవకాశాలను కూడా ప్రభావితం చేస్తాయి.
ఇప్పటికే ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్స్ రేసు నుంచి దాదావుగా వైదొలగినట్టయింది. నేటి మ్యాచ్‌లో ఓడిపోయే జట్టు కూడా ఈ జాబితాలో చేరడం ఖాయంగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ మూడు జట్లూ పాయింట్ల పట్టికలో 8, 9, 10 స్థానాల్లో నిలిచాయి. ప్లేఆఫ్స్ చేరే అవకాశాలను దాదావుగా పోగొట్టుకున్నట్టే.
ప్లే ఆఫ్స్ రేసులో టాప్‌లో ఉన్న చెన్నై సూపర్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్‌కు బిగ్ షాక్ తగిలింది. ఈ రెండు జట్లు కూడా తాజాగా గాయాల బారిన పడ్డాయి. ఈ రెండింట్లోనూ ఫాస్ట్ బౌలర్లు గాయపడ్డారు. ఇది- ఆయా జట్ల ప్లేఆఫ్స్ అవకాశాలను ప్రభావితం చేయగలుగుతుందనడంలో సందేహాలు అక్కర్లేదు.
చెన్నై సూపర్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్ ఫాస్ట్ బౌలర్లు దీపక్ చాహర్, మయాంక్ యాదవ్ గాయాల బారిన పడ్డారు. ఈ సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లను దూరం అయ్యారు. దీపక్ చాహర్ హామ్‌స్ట్రింగ్ ఇంజ్యూరీ బారిన పడ్డాడు. చెన్నై చెపాక్ స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్ సందర్భంగా దీపక్ చాహర్ గాయపడ్డాడు. రెండు బంతులు మాత్రమే వేసి గ్రౌండ్ వీడాడు.
అతని గాయంపై అప్‌డేట్ ఇచ్చాడు సీఎస్‌కే సీఈఓ కాశీ విశ్వనాథ్. మిగిలిన మ్యాచ్‌లకు అతను అందుబాటులో ఉండటం అనుమానమేనని తేల్చి చెప్పారు. తన తదుపరి మ్యాచ్ కోసం జట్టుతో కలిసి ధర్మశాలకు వెళ్లలేదు చాహర్. ప్రస్తుతం చెన్నైలోనే ఉన్నాడు. తుషార్ దేశ్‌పాండే సైతం ఫ్లూతో బాధపడుతున్నాడు. పంజాబ్ కింగ్స్‌తో ధర్మశాలతో జరిగే ఈ మ్యాచ్‌లో మతీషా పతిరానాను తుదిజట్టులోకి తీసుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. ఆదివారం మధ్యాహ్నం 3:30 గంటలకు షెడ్యూల్ అయిన మ్యాచ్ ఇది. ఇందులో గెలిస్తే 12 పాయింట్లతో టోర్నమెంట్‌లో ముందడుగు వేయగలుగుతంది సీఎస్‌కే.
లక్నో సూపర్ జెయింట్స్‌లో మయాంక్ యాదవ్ పరిస్థితీ దాదావుగా ఇంతే. కిందటి నెల 30వ తేదీన ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్ తరువాత అతను మళ్లీ కనిపించలేదు. సైడ్ స్ట్రెయిన్‌తో అతను బాధపడుతున్నాడు. ఈ సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ ఆడే మిగిలిన మ్యాచ్‌ల కోసం అందుబాటులో ఉండకపోవచ్చు.

# ముంబై ఇండియన్స్‌లో తల తిక్క ప్రయోగాలు - ఈ దుస్థితికి వాళ్లే కారణం : సెహ్వాగ్



ఐపీఎల్ 2024 సీజన్లో వరుస పరాజయాలతో ముంబై ఇండియన్స్ కుదేల్ అవుతోంది. తన స్థాయికి తగ్గ ఆటతీరును ప్రదర్శించట్లేదీ మోస్ట్ సక్సెస్‌ఫుల్ టీమ్. గెలిచి తీరాల్సిన మ్యాచ్‌లన్నింట్లోనూ చతికిలపడుతూ వస్తోంది. ఫలితంగా ప్లేఆఫ్స్ చేరే అవకాశాలను చేతులారా మట్టిపాలు చేసుకుంది.
ఇప్పటివరకు ఆడిన 11 మ్యాచ్‌లల్లో ఓడినవే ఎక్కువ. మూడింట్లో గెలిచింది. ఎనిమిది మ్యాచ్‌లల్లో ఘోర పరాజయాన్ని చవి చూసింది. ప్రస్తుతం ఆ జట్టు ఖాతాలో ఉన్నవి ఆరు పాయింట్లే. పాయింట్ల పట్టికలో తొమ్మిదో స్థానంలో నిలిచింది. ఆ జట్టుకు ఉన్న ప్లేఆఫ్స్ అవకాశాలు దాదావు జీరో.
తాజాగా కోల్‌కత నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ పరాభవమే ఎదురైంది హార్దిక్ పాండ్యా సారథ్యంలోని ముంబై ఇండియన్స్ టీమ్‌కు. శుక్రవారం రాత్ర వాంఖెడే స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో 24 పరుగుల తేడాతో ఓటమిని చవి చూసింది. తొలుత బ్యాటింగ్ చేసిన కేకేఆర్ 19.5 ఓవర్లల్లో 169 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ స్కోర్‌ను ఛేజ్ చేయడంలో అట్టర్ ఫ్లాప్ అయింది ముంబై ఇండియన్స్. 18.5 ఓవర్లల్లో 145 పరుగులకు చాప చుట్టేసింది. టాప్ ఆర్డర్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ ఒక్కడే టాప్ స్కోరర్. 35 బంతుల్లో 56 పరుగులు చేశాడు. టిమ్ డేవిడ్ కొంత వరకు నిప్పులు చెరుగుతున్న కేకేఆర్ బౌలర్లను ప్రతిఘటించగలిగాడు. మిగిలిన బ్యాటర్లందరూ దారుణంగా విఫలం అయ్యారు. ఈ ఓటమిపై టీమిండియా మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ ఘాటుగా స్పందించాడు. బ్యాటింగ్ ఆర్డర్‌లో ఆండ్రీ రస్సెల్‌ను ఆలస్యంగా పంపించి కోల్‌కత నైట్‌రైడర్స్ తప్పు చేసింది. అతను రెండు బంతులు మాత్రమే ఆడాడు. ముంబై ఇండియన్స్ కూడా అదే తప్పు చేసింది. బ్యాటింగ్ ఆర్డర్‌లో హార్దిక్ పాండ్యా, టిమ్ డేవిడ్ ఆలస్యంగా వచ్చారు. దాని వల్ల ఒరిగిందేంటీ? అని ప్రశ్నించాడు. ఐపీఎల్ 2023లో గుజరాత్ టైటాన్స్ తరఫున 4వ స్థానంలో బ్యాటింగ్ చేసిన హార్దిక్ పాండ్యా సక్సెస్ అయ్యాడని సెహ్వాగ్ గుర్తు చేశాడు. ఈ టీమ్ బ్యాటింగ్ ఆర్డర్‌లో అతణ్ని డిమోట్ చేయడంలో అర్థం లేదని వ్యాఖ్యానించాడు. ఇప్పుడెందుకు లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు వచ్చాడని ప్రశ్నించాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లోనూ ముంబై ఇండియన్స్ ఇలాంటి ప్రయోగాలు చేస్తుందని తాను అనుకోవట్లేదని పేర్కొన్నాడు. బ్యాటింగ్ ఆర్డర్‌లో ఇలాంటి తల తిక్క ప్రయోగాలు చేయడం పట్ల ముంబై ఇండియన్స్ మేనేజ్‌మెంట్ దృష్టి సారించాల్సిన అవసరం ఉందని సెహ్వాగ్ అభిప్రాయపడ్డాడు. దీనిపై కొన్ని నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని కోరాడు. జట్టు ప్లేయర్లపై మేనేజ్‌మెంట్ కఠిన చర్యలు తీసుకోవాలని, అసలు ఏం జరుగుతుందో వారిని నిలదీయాలని అన్నాడు. జట్టు వైఫల్యానికి కెప్టెన్, బ్యాటింగ్ కోచ్, బౌలింగ్ కోచ్, సపోర్టింగ్ స్టాఫ్.. ఇలా అందరూ బాధ్యులేనని సెహ్వాగ్ తేల్చి చెప్పాడు.

# రోహిత్ శర్మ చెత్త రికార్డు!



ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్, స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ చెత్త రికార్డ్ నమోదు చేశాడు. ఐపీఎల్ చరిత్రలోనే ఒకే బౌలర్ చేతిలో అత్యధిక సార్లు ఔటైన బ్యాటర్‌గా అప్రతిష్టను మూటగట్టుకున్నాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో భాగంగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో ముంబై వేదికగా జరిగిన మ్యాచ్‌లో రోహిత్ ఈ చెత్త ఫీట్ నమోదు చేశాడు. ఈ మ్యాచ్‌లో ఇంపాక్ట్ ప్లేయర్‌గా బ్యాటింగ్ చేసిన రోహిత్ శర్మ(11) సునీల్ నరైన్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. సునీల్ నరైన్ బౌలింగ్‌లో రోహిత్ ఔటవ్వడం ఇది 8వ సారి. మరే బ్యాటర్ కూడా ఇన్నిసార్లు ఒకే బౌలర్ చేతిలో ఔటవ్వలేదు. ఈ జాబితాలో రోహిత్ టాప్‌లో ఉండగా.. జహీర్ ఖాన్ బౌలింగ్ ధోనీ , సందీప్ శర్మ చేతిలో విరాట్ కోహ్లీ, మోహిత్ శర్మ చేతిలో అంబటి రాయుడు, అమిత్ మిశ్రా చేతిలో రోహిత్ శర్మ, అశ్విన్ బౌలింగ్‌లో ఊతప్ప, బుమ్రా బౌలింగ్‌లో రిషభ్ పంత్, భువనేశ్వర్ కుమార్ చేతిలో అజింక్యా రహానే ఏడుసార్లు చొప్పున ఔటయ్యారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన కేకేఆర్ 19.5 ఓవర్లలో 169 పరుగులకు ఆలౌటైంది. వెంకటేశ్ అయ్యర్(52 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లతో 70) హాఫ్ సెంచరీతో రాణించగా.. మనీష్ పాండే(31 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 42) కీలక ఇన్నింగ్స్ ఆడాడు.

సూర్య
హైదరాబాద్
ఆదివారం
5 మే 2024



cinema@suryaa.com

# సూర్య సినిమా



## విజయ్ దేవరకొండ, దిల్ రాజు కాంబోలో మరో మూవీ

స్టార్ హీరో విజయ్ దేవరకొండ మరోసారి ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ లో నటిస్తున్నారు. సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ నిర్మాతలుగా విజయ్ తన కొత్త సినిమాను ప్రకటించారు. రాజా వారు రాణి గారు సినిమాతో ప్రతిభావంతమైన దర్శకుడిగా పేరు తెచ్చుకున్న రవి కిరణ్ కోలా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్వీసీ సంస్థలో వస్తున్న 59వ సినిమా ఇది. ఈ సినిమాను లాంఛనంగా అనౌన్స్ చేశారు. రూరల్ యాక్షన్ డ్రామా నేపథ్యంతో విజయ్ దేవరకొండ కొత్త సినిమా తెరకెక్కనుంది. మే 9న ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియజేయనున్నారు.

## డైరెక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా దర్శకరత్న దాసరి నారాయణరావు జయంతి వేడుకలు

దర్శకరత్న దాసరి నారాయణరావు జయంతి వేడుకలను తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ ఘనంగా నిర్వహించింది. హైదరాబాద్ ఫిలింఛాంబర్ లో జరిగిన ఈ కార్యక్రమంలో దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్, దర్శకులు అనిల్ రావిపూడి, వశిష్ట, గోపీచంద్ మలినేని, విజయ్ కనకమేడల, శంకర్, రేలంగి నరసింహారావు, దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, ప్రొడ్యూసర్ కౌన్సిల్ ప్రెసిడెంట్ దామోదర ప్రసాద్, నిర్మాత సి కల్యాణ్, ఫెడరేషన్ అధ్యక్షుడు అనిల్ కుమార్ వల్లభనేని, ఫిలింనగర్ కార్పొరేటర్ కాజా సూర్యనారా యణ, తెలంగాణ ఫిలిం ఛాంబర్ సెక్రటరీ అనుపమ రెడ్డి, నిర్మాత ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొ న్నారు. ఫిలింఛాంబర్ ప్రాంగణం లోని దాసరి నారాయణరావు విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ డే సెలబ్రేషన్స్‌ను ఈ నెల 19న సాయంత్రం 6 గంటలకు హైదరా బాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వ హించనున్నట్లు ప్రకటించారు. ఆ ఈవెంట్ డేట్ పోస్టర్‌ను తమ్మారెడ్డి భరద్వాజ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్ మాట్లాడుతూ




దాసరి గారు దర్శకుల సంఘానికే కాదు అన్ని సినీ కార్మిక సంఘాలకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు ముందుకొచ్చేవారు. సినిమా పరిశ్రమకు పెద్ద దిక్కుగా ఉండేవారు. దాసరి గారి 151 సినిమా సందర్భంగా 151 మంది దర్శకులకు సన్మానం జరిపారు. ఆ రోజు కార్యక్రమంలో పాల్గొన్న కళాతపస్వి కె విశ్వనాథ్ గారు దాసరి గారి పుట్టినరోజుని డైరెక్టర్స్ డేగా జరపాలని సూచించారు. ఇద్దరు పెద్ద దర్శకుల మధ్య ఉన్న అనుబంధానికి గుర్తు ఈ సంఘటన. డైరెక్టర్స్ డే ఈవెంట్ ను ఈ నెల 19వ తేదీన జరబోతున్నాం. ఈ ఈవెంట్ సక్సెస్ కోసం మన యంగ్ డైరెక్టర్స్ అందరూ శ్రమిస్తున్నారు. వాళ్లందరికీ నా థ్యాంక్స్ చెబుతున్నా. అన్నారు. నిర్మాత దామోదర ప్రసాద్ మాట్లాడుతూ – దాసరి గారిని 40 ఏళ్ల క్రితం మొదటిసారి కలిశాను. ఆయన భౌతికంగా మన మధ్య లేకున్నా ఇవాళ ఎంతోమంది ఆయన జయంతి కార్యక్రమానికి వస్తున్నారు. అలా ఒక దర్శకుడిని స్మరించుకోవడం గతంలో ఎప్పుడూ జరగలేదు. తన దగ్గరకు వచ్చిన ప్రతి ఒక్కరినీ ఆదరించేవారు దాసరి, వారి కష్టం తెలుసుకుని సాయం చేసేవారు. అలాంటి గొప్ప లక్షణం ఉండబట్టే ఇప్పటికీ దాసరి గారిని గుర్తుపెట్టుకుంటున్నాం. ఇండస్ట్రీలో ఎవరికి సమస్య వచ్చినా పెద్ద దిక్కుగా ఉండేవారు. అలా మరో దర్శకుడు ఎవరూ చేయలేకపోయారు. దాసరి గారికే సాధ్యమైంది అన్నారు.

## ముంబైలో ‘డబుల్ ఇస్మార్ట్’ కీలక, లెన్తీ షెడ్యూల్

డైనమిక్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్, ఉస్తాద్ రామ్ పోతినేని వారి బ్లాక్ బస్టర్ ఇస్మార్ట్ శంకర్‌కి సీక్వెల్ అయిన మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ ‘డబుల్ ఇస్మార్ట్’ షూట్‌ను తిరిగి ప్రారంభించారు. 2024లో అత్యంత క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్టలలో ఒకటైన ఈ సినిమా షూటింగ్ ఈరోజు ముంబైలో ప్రారంభమైంది. ఈ లెన్తీ, కీలకమైన షెడ్యూల్‌లో మేకర్స్ ప్రధాన తారాగణంపై ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ముంబైలో జరిగే ఈ తాజా షెడ్యూల్‌తో సినిమా షూటింగ్‌లో మేజర్ పార్ట్ పూ–ర్తవుతుంది. పూరి జగన్నాథ్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. ఈసారి సీక్వెల్‌తో టీమ్ రెట్టింపు యాక్షన్, రెట్టింపు మాస్, ఎంటర్ టైన్మెంట్ ఉండబోతుంది. ఈ చిత్రం కోసం రామ్ పోతినేని స్టైలిష్ మేక్ఓవర్ అయ్యారు. సంజయ్ దత్ పవర్ ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. ఇస్మార్ట్ శంకర్‌తో పాటు పలు సినిమాల్లో పూరీ జగన్నాథ్‌కి సెన్సేషనల్ మ్యూజిక్ అందించిన మెలోడీ బ్రహ్మ మణి శర్మ డబుల్ ఇస్మార్ట్‌కు మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీని శామ్ కె నాయుడు, జియాని జియానెలీ హ్యాండిల్ చేస్తున్నారు. రామ్, పూరీల డెడ్లీ కాంబినేషన్‌లో డబుల్ ఇస్మార్ట్ చిత్రాన్ని పూరీ కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ నిర్మిస్తున్నారు. టెక్నికల్‌గా హై స్టాండర్డ్స్‌తో హై బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. త్వరలోనే హ్యూజ్ ప్రమోషనల్ క్యాంపెయిన్ ప్రారంభించాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.



## మత్తెక్కించే మృణాల్

పుష్కర కాలం క్రితం ఏ ఖామోషియాన్ అనే హిందీ సీరియల్ ద్వారా బుల్లితెరకు పరిచయం అయిన ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్ 2014లో విట్టిదండు అనే మరాఠి సినిమాతో వెండితెరకు పరిచయం అయ్యింది. అప్పటి నుంచి సినిమా ఇండస్ట్రీలో అడపాదడపా సినిమాలు చేస్తూనే ఉన్నా ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదు. పదేళ్ల తర్వాత ఈ అమ్మడికి సీతారామం సినిమా తో ఒక్కసారిగా పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు దక్కింది. తెలుగు సినిమానే అయినా కూడా అన్ని భాషల ప్రేక్షకులకు మృణాల్‌ను ఆ సినిమా దగ్గర చేసింది అనడంలో ఎలాంటి సందేహం లేదు. హీరోయిన్‌గా మృణాల్ ప్రస్తుతం సౌత్ లో ఫుల్ బిజీ బిజీగా సినిమాలు చేస్తుంది. తెలుగులో సీతారామం, హాయ్ నాన్న సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ విజయాలను సొంతం చేసుకుంది. ఇటీవలే విజయ్ దేవరకొండతో కలిసి ఫ్యామిలీ స్టార్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సినిమా ఫలితంతో సంబంధం లేకుండా మృణాల్‌కి మళ్లీ మంచి పేరు వచ్చింది. కెరీర్ ఆరంభంలో మృణాల్ స్కిన్ షో విషయంలో హద్దులు పెట్టుకుని వ్యవహరించేది. కానీ ఇప్పుడు మాత్రం అలాంటి హద్దులు ఏమీ లేవు అన్నట్లుగా అందాల విందు చేస్తోంది. తాజాగా ఒక షో లో మృణాల్ పాల్గొని చేసిన అందాల విందుకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. నడుము నాభి అందాలను చూపిస్తూ క్లీవేజ్ షో తో మృణాల్ చేసిన షో కుర్రకారుకు ముచ్చెమటలు పట్టించింది అంటూ నెట్టింట కామెంట్స్ వస్తున్నాయి.



## మే 10న ‘ప్రతినిధి 2’



హీరో నారా రోహిత్ అప్ కమింగ్ మూవీ ‘ప్రతినిధి 2’ వచ్చే వారం థియేటర్లలో విడుదల కానుంది. ప్రముఖ జర్నలిస్ట్ మూర్తి దేవగుప్తపు ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. వానరా ఎంటర్టైన్మెంట్స్, రానా ఆర్ట్స్ బ్యానర్లపై కుమార్ రాజా బత్తుల, ఆంజనేయులు శ్రీ తో, సురేంద్రనాథ్ బొల్లినేని నిర్మించిన ఈ చిత్రం మే 10న ప్రేక్షకుల ముందుకు రానుందని మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. సమ్మర్ హాలిడేస్ ఈ సినిమాకు కలసిరాబోతున్నాయి. ప్రతినిధి 2 మూవీ టీజర్, ట్రైలర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. గతంలో ఒక మాస్ పాటను విడుదల చేసారు, ఈ పాటలో రోహిత్ జీవితం గురించి జ్ఞానాన్ని ఇస్తున్నట్లు కనిపించారు. రెండవ పాట– జర్నలిస్ట్ గీతం, కృష్ణకాంత్ ఆలోచింపజేసే సాహిత్యం ఇవ్వగా స్వరాగ్ కీర్తన్, జయంత్ పాడిన పాట ఇన్స్టంట్ హిట్ అయ్యింది. ప్రతినిధి 2 ప్రతినిధి సిరీస్ నుండి రెండవ ఫ్రాంచైజీ. ఈ సినిమాలో నారా రోహిత్ నిజాయితీ గల న్యూస్ రిపోర్టర్ పాత్రలో కనిపించనున్నాడు. సిరీ లెల్లా కథానాయికగా నటిస్తుండగా, దినేష్ తేజ్, సప్తగిరి, జిషు సేన్‌గుప్తా, సచిన్ ఖేడేకర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. నాని చమిడిశెట్టి కెమరా మెన్. యువ సంగీత సంచలనం మహతి స్వర సాగర్ మ్యూజిక్ అందించారు. రవితేజ గిరిజాల ఎడిటర్, కిరణ్ కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్.

## ఒకే వేదికపై రెండు సినిమాలు

“ డైరెక్టర్స్ డే” సందర్భంగా ఇద్దరు కొత్త దర్శకులను పరిచయం చేస్తూ శనివారం నాడు “ఈస్ట్ వెస్ట్ ఎంటర్టైనర్స్” సమర్పణలో రెండు సినిమాల షూటింగ్స్ ప్రారంభం అయ్యాయి. హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ ప్రాంగణంలో “ఖుషి టాకీస్” బ్యానర్ లో సీత ప్రయాణం కృష్ణతో..అనే చిత్రం, “మహీ మీడియా వర్క్స్” బ్యానర్ “త్రిగుణి” చిత్రం లాంఛనంగా ముహూర్తం షాట్ తో మొదలయ్యాయి. ఈ రెండు చిత్రాల ముహూర్తం షాట్స్ కి తెలుగు చలనచిత్ర దర్శకుల సంఘం అధ్యక్షులు వీరశంకర్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా ప్రసిద్ధ దర్శకులు దాసరి మారుతి తొలి క్లాప్ కొట్టారు. ఆ తర్వాత జరిగిన సభలో ఈ రెండు చిత్రాల తొలి పోస్టర్లను లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు మారుతి, చలనచిత్ర దర్శకుల సంఘం అధ్యక్షులు వీర శంకర్, విరాట పర్వం దర్శకుడు వేణు ఉడుగుల, తెలుగు నిర్మాతల మండలి కార్యదర్శి టి ప్రసన్నకుమార్, డార్లింగ్ స్వామి, రుద్రాపట్ల వేణుగోపాల్, రామ్ రావిపల్లి తదితరులు పాల్గొన్నారు. ఆద్యాంతం కడుపుబ్బ నవ్వించే సన్నివేశాలతో నడిచే ఫ్యామిలీ డ్రామా కథాంశంతో రానున్న “సీత ప్రయాణం కృష్ణ”తో అనే సినిమాలో నాయికా నాయకులుగా.. రోజా ఖుషి, దినేష్ నటిస్తున్నారు. వీరితో పాటు అనుపమ, సుమంత్, వైభవ్ తదితరులు నటిస్తున్నా రని ఈ చిత్ర దర్శకుడు దేవేందర్ చెప్పారు.




## అందాల బొమ్మ తెలుగమ్మాయి

తెలుగు హీరోయిన్ శోభిత దూళిపాళ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. అమ్మడు ఎంట్రీనే బాలీవుడ్ లో జరిగింది. లాంటి సినిమాలో హిందీ ప్రేక్షకుల్ని మెప్పించే ప్రయత్నం చేసింది. సరిగ్గా అదే సమయంలో టాలీవుడ్ లోనూ లాంచ్ అయింది. స్పై థ్రిల్లర్ అవకాశం రావడంతో ఇక్కడ ఆమె లైఫ్ ఒక్కసారిగా కొత్త టర్నింగ్ తీసుకుంది. తొలి విజయంతోనే బోలెడంత పాపులారిటీ సంపాదించింది.అమ్మడి పెర్ఫార్మెన్స్...బ్యూటీ ప్రతిది శోభితని ప్రత్యకంగా హైలైట్ చేసింది. అటుపై మలయాళం..తమిళ చిత్రాల్లోనూ ఎంట్రీ ఇచ్చింది. ఆ రకంగా శోభిత పాన్ ఇండియాలో ఓ వైబ్రేషన్ గా కనిపించింది. ఏ భాషని ప్రత్యేకంగా టార్గెట్ చేయకుండా అన్ని భాషలు నావే అంటూ అన్ని పరిశ్రమల్లోనూ తనదైన ముద్ర వేసింది. విజయంతో ఇండియా అంతటా మరోసారి పాపులర్ అయింది. మణిరత్నం డ్రీమ్ ప్రాజెక్ట్ పొన్ని యన్ సెల్వంలో సైతం నటించి సత్తా చాటింది. ఇటీవలే రిలీజ్ అయిన సిని మాతో హాలీవుడ్‌లో సైతం నటిం చింది. ఇంగ్లీష సినిమా చేసింది అనే పేరు తప్ప అమ్మడి పాత్ర కైతే పెద్దగా రెస్పాన్స్ రాలేదు. రోల్ చిన్నది కావడంతో పేరుకి నటించింది అనే తప్ప పెద్దగా హైలైట్ అవ్వలేదు. కానీ ఓ తెలుగు నటి అంతవరకూ వెళ్ల డం అన్నది గొప్ప విషయం. అందుకు శోభితని మెచ్చుకోవాల్సిందే. తాజాగా ఈ బ్యూటీ ప్రేమ గురించి ఆసక్తికర వ్యా ఖ్యలు చేసింది. తన జీవితంలో ప్రేమకు అత్యంత ప్రాధాన్యత ఉందంది. ఎక్కువగా తన పక్క వారిపైనే ఆధారపడతానంది. చిన్న చిన్న ఆనందాలకి పొంగి పోతానని... కొన్ని సందర్భాల్లో ఎంతో చిన్న పిల్లగాను మారిపో తానంది. తాను చేసే సినిమా పాత్రల్లోలా వ్యక్తిగత జీవితంలో స్ట్రాంగ్ కాదని తెలిపింది. ఇక అమ్మడు ఇంతవరకూ ప్రేమలో పడినట్లు కనిపించ లేదు. ఆ మధ్య ఓ టాలీవుడ్ హీరోతో పడిందని ప్రచారం సాగింది గానీ అది స్నేహమా? ప్రేమ అన్నది ఇప్పటికీ క్లారిటీ లేని అంశమే.



## సెన్సార్ పూర్తి చేసుకున్న స్పీడ్220

విజయలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఫణి కొండమూరి సమర్పణలో తెరకెక్కుతున్న యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ స్పీడ్220. ఈ చిత్రానికి హర్ష బెజగం కథ–కథనం–దర్శకత్వం అందించారు. హేమంత్, గణేష్ ఇద్దరు హీరోలుగా నటిస్తున్న ఈ చిత్రంలో ప్రీతి సుందర్, జాహ్నవి శర్మ కథానాయకులుగా నటిస్తున్నారు. ఇటీవల ఈ చిత్రం నుంచి ఓ స్పెషల్ సాంగ్ విడుదల అయింది. టాలీవుడ్ టాప్ సింగర్ గీతామాధురి ఆలపించిన ఈ పాటకు ప్రముఖ డాన్సర్ స్నేహ గుప్తా స్టెప్ట్ వేసింది. బెజవాడలో బాలా కుమారి అనే స్పెషల్ సాంగ్ యూట్యూబ్ లో ఎంత సంచలనమైన విజయం సాధించిందో మనకు తెలుసు. ఈ స్పెషల్ సాంగ్ సోషల్ మీడియాను ఊపియడంతో ఈ చిత్రంపై యావత్ సినిమా ప్రేక్షకులకు మంచి అభిప్రాయం ఏర్పడింది. దీంతో స్పీడ్ 220 చిత్రం ఎప్పుడు విడుదల అవుతుంది, దీనికి సంబంధించిన అప్డేట్ కోసం మూవీ లవర్స్ ఇంటర్నెట్ లో తెగ వెతికేస్తున్నారు. వారందరి కోసం చిత్ర యూనిట్ తాజాగా అప్డేట్ ఇచ్చింది. ఇప్పటికే పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకున్న స్పీడ్ 220 చిత్రం తాజాగా సెన్సార్ సైతం కంప్లీట్ చేసుకోందని మేకర్స్ వెల్లడించారు. సెన్సార్ సభ్యుల చేత మంచి ప్రశంసలు అందుకుందని.. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన విడుదల తేదీని ప్రకటించబోతున్నట్లు చిత్ర యూనిట్ వెల్లడించారు.




## లగ్గం చిత్రీకరణ పూర్తి

“ఇల్లు కట్టి చూడు పెళ్ళి చేసి చూడు” అన్నారు పెద్దలు “ఇల్లు ఈఎమ్ఐ లో కొనుక్కొవచ్చు ముందు పెళ్ళి చేద్దాంరండి” అంటున్నారు దర్శకుడు రమేష్ చెప్పాల. సుభిషి ఎంటర్టైన్మెంట్స్ నిర్మాణంలో జనవరిలో లగ్గం మూవీని మొదలుపెట్టి శరవేగంగా నిన్నటితో లగ్గం టాకీ పార్ట్ పూర్తి అయ్యింది. “మన తెలుగు కల్చర్ తో జరిగే పెళ్ళిలలో ఉండే మజా, మర్యాదలు, ఆట, పాటలు ప్రతి ఒక్కరికీ వాళ్ళ లగ్గమో, బంధువుల లగ్గమో గుర్తొచ్చేలాచేస్తుందని” ప్రొడ్యూసర్ వేణుగోపాల్ రెడ్డి గారు అన్నారు. “లగ్గం చిత్రంలో అంతర్లీనంగా మనసుకు హత్తుకునే భావోద్వేగాలు నిండి ఉన్నాయని, ఇది చక్కటి ప్రేమ కథ చిత్రమని” రాజేంద్ర ప్రసాద్ గారు అన్నారు. ఎల్.బి. శ్రీరామ్,రోహిణి, రఘు బాబు గార్ల నటన సినిమా చూసే ప్రేక్షకులని కట్టి పడేస్తుందని తన స్టైల్ ఆఫ్ మేకింగ్, స్క్రీన్ ప్లే ప్రజంటేషన్ ఇందులో చూడబోతున్నారని దర్శకుడు రమేశ్ చెప్పాల కాన్ఫిడెంట్గా చెప్పారు. పెళ్ళి, షాదీ, లగ్గం, వివాహం ఎలా పిలిచినా జంట ఒకటవ్వడమే ఒక్కో ప్రాంతంలో ఒక్కోక్క ఆచారం... ఈ లగ్గం సినిమా అన్ని వర్గాలను అలరిస్తుంది. తెలుగు సాంప్రదాయం, తెలుగుదనం ఉట్టిపడేలా దర్శకుడు రమేష్ చెప్పాల లగ్గం సినిమాను చిత్రీకరించారు. చరణ్ అర్జున్ ఈ సినిమా కోసం అద్భుతమైన బాణీలను సమకూర్చారు, బేబీ సినిమా కెమెరామెన్ బాల్ రెడ్డి సినిమాటోగ్రఫి లగ్గం సినిమాకు అదనపు ఆకర్షణ కానుంది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO. 185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR: NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.